08 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 72 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## లబ్ధిదారులకు ఆహారభద్రత కార్డులను అందజేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 07:**
ఆహార భద్రత కార్డు పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఆదిలాబాద్‌లోని రెవిన్యూ గార్డెన్‌లో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయల్ శంకర్, కలెక్టర్ రాజర్షిషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్, మావల, అర్బన్ మండలాలకు చెందిన

### ఉపరాష్ట్రపతి ఎన్నికకు
## నోటిఫికేషన్ విడుదల

**నామినేషన్లకు 21 చివరితేదీ..25న ఉపసంహారణ**

**సెప్టెంబర్ 9న రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నిక**




**న్యూఢిల్లీ ,ఆగస్ట్7( వెలుతురు):**
సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికకు భారత ఎన్నికల సంఘం తాజాగా



### ప్రధాని మోడీతో
## కమలహాసన్ భేటీ

**న్యూఢిల్లీ,ఆగస్ట్7( వెలుతురు):**
ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం చేసిన నటుడు కమలహాసన్ ప్రధాని నరేంద్ర మోదీని గురువారం కలిశారు. సంబంధిత ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ..



## తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి కృషి

**- సీఎం రేవంత్‌తో అమిటీ వర్సిటీ ఛాన్సలర్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్7( వెలుతురు):**
తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి తమ

## మాకు మా రైతు ప్రయోజనాలే ముఖ్యం

- వారికి నష్టాన్ని కలిగించే విషయంలో రాజీపడబోం
- ట్రంప్ సుంకాలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక
- స్వామినాథన్ శతజయంతి ఉత్సవాల్లో ప్రసంగం



**న్యూఢిల్లీ,ఆగస్ట్7( వెలుతురు):**
భారత్ తన అవసరాలు, ప్రజయోజనాల విషయంలో ఎలాంటి రాజీపడబోదని, ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఎవరి ఒత్తిళ్లకో లొంగి నడుచుకునేందుకు సిద్ధంగా లేదన్నారు. రష్యా చమురును కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై సుంకాలను రెట్టింపు చేశారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటివరకు ఉన్న 25శాతం సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు-



### బిసి బిల్లును వెంటనే
# ఆమోదించండి

- 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఆర్డినెన్స్
- బిసిలపై చిత్తశుద్ధిని నిరూపించుకోండి
- రాష్ట్రపతిని నేరుగా కలసి విన్నవిస్తాం
- బిజెపి, బిఆర్ఎస్‌ల కితాబు అవసరం లేదు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, ఆగస్ట్7 ( వెలుతురు):**
బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నారు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశామని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాల పక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో రిజర్వేషన్ల అంశం ఉందన్నారు. వాళ్లకు నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీ లకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు. మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉందన్నారు సీఎం రేవంత్. తమ ఆఖరి పోరాటాన్ని పూర్తిచేశాం.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు రేవంత్. కేంద్రం బిల్లుకు ఆమోదించక పోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటాం మన్నారు. లోకల్ బాడీ ఎన్నికలను సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని హైకోర్ట్ చెప్పిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు.

### బిసి బిల్లుపై పార్లమెంట్‌లో
## ఒత్తిడిపెంచండి

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సిఎం వినతి
- మంత్రులతో కలిసి ఖర్గేతో భేటీ అయిన రేవంత్
- బిసి బిల్లును బిజెపి, బిఆర్ఎస్ అడ్డుకుంటున్నాయని ఆరోపణ
- బిఆర్ఎస్ శిఖండిపాత్ర పోషిస్తుందని మండిపాటు



## రాజగోపాల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్?

- సంజాయిషీ కోరనున్న క్రమశిక్షణా కమిటీ

**హైదరాబాద్,ఆగస్ట్7( వెలుతురు):**
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డివ్యాఖ్యలను పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీవ్రంగా పరిగణిస్తోంది.మంత్రి పదవి రాకపోవడంతో ఇటీవల వరుసగా ఆయన అసహనం వెళ్లగక్కుతున్నారు.



### రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి
# బిఆర్ఎస్

- అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తాం
- కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన ప్రజలు
- మళ్లీ కెసిఆర్ సిఎం కావాలని కోరుకుంటున్నారు
- పార్టీమారిన ఎమ్మెల్యేల తీరు అధ్వాన్నం
- తెలంగాణ భవన్‌లో కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్,ఆగస్ట్7( వెలుతురు):**
రెండున్నరేళ్లలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ పాలనలో అందరికీ న్యాయం జరిగింది. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి విచిత్రంగా ఉంది. భూములు విలువలు పడిపోయాయి. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోంది. పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారు. ఐఏఎస్‌లు రాజకీయాలు మాట్లాడటం సరికాదు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ఓట్లు ఉన్నప్పుడు కాదు.. నాట్లు-




## బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతాం

- కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలు సాగనివ్వం
- మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్



**న్యూఢిల్లీ,ఆగస్ట్7( వెలుతురు):**
బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధేయ పద్ధతిలో పోరాడి అనుకున్నది సాధిస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా చావుతప్పి



## సీఎం రేవంత్ రెడ్డి గారు! నీ నాయకత్వంలోని ధర్నాకు కాంగ్రెస్ అగ్ర నేతలే ముఖం చాటేశారు..!!

బీసీ రిజర్వేషన్ల అంశం పై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు...

మోదీని గద్దె దించడం కాదు..రేవంత్ రెడ్డికి దమ్ముంటే ముందు స్థానిక ఎన్నికలు జరిపి 31 జిల్లా పరిషత్లను గెలిచి చూపెట్టాలి..

బిజెపి శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు...

**నిర్మల్ జిల్లా వెలుతురు ఆగస్టు 07:**
సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఢిల్లీలో చేపట్టిన ధర్నాకు కాంగ్రెస్ అగ్రనేతలే ముఖం చాటేసారనీ,దీంతో బీసీల పట్ల కాంగ్రెసుకు చిత్తశుద్ధి లేదని రుజువైందని , సోనియా,

### జలవియంలోనే
## ఉత్తరకాశీ

- జాడలేయికుండా పోయిన 50మంది
- ధారాలిలో హృదయవిదారక దృశ్యాలు



**డెహ్రాడూన్,ఆగస్ట్7( వెలుతురు):**
ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జలవిలయంతో తల్లడిల్లుతోంది. ఈ ప్రాంతంలో వరుసగా గురువారం కూడా భారీ వర్షాలు , ఆకస్మిక వరదలతో 50 మందికి పైగా జాడ

### చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే
# లక్ష్యం

- ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం
- ఉచిత విద్యుత్ పథకం' ద్వారా చేనేత కుటుంబాలకు లబ్ది
- నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ సౌకర్యం..రూ.4,000కు పెంపు
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీవ్ర సంక్షోభంలోకి చేనేత రంగం
- చేనేత కళాకారులతో ముఖాముఖిలో చంద్రబాబు




**మంగళగిరి, ఆగస్ట్7 (వెలుతురు):**
రాష్ట్రంలోని చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నేతన్న భరోసా కింద ఏడాదికి ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రకటించారు. గురువారం గుంటూరు జిల్లా, మంగళగిరిలో నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు... మంత్రి నారా లోకేష్ సహకారంతో గతంలో ఏర్పాటైన వీవర్‌శాలను సందర్శించారు. అక్కడ చేనేత కళాకారులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగించారు. చేనేతల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నెల నుంచే చేనేత మగ్గాలకు 200 యూనిట్లు-, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 'ఉచిత విద్యుత్ పథకం' ద్వారా రాష్ట్రంలో చేనేత మగ్గాలున్న 93 వేల కుటుంబాలకు, పవర్ లూమ్స్ ఉన్న 50 వేల కుటుబాలకు లబ్ది

### కళాకారుల సృజనాత్మకతకు
## ఆలంబన..చేనేత

- చేనేత కళాకారులకు ఊతమిచ్చేలా నిర్ణయాలు
- డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



**అమరావతి,ఆగస్ట్7( వెలుతురు):**
చేనేత... మన దేశ సంస్కృతికి, స్వాతంత్ర్య ఉద్యమ భావనలకు, మన కళాకారుల సృజనాత్మకతకు

(మొదటి పేజీ తరువాయి..)

## లబ్ధిదారులకు ఆహారభద్రత కార్డులను అందజేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

550 మంది లబ్ధిదారులకు ఆహారభద్రత కార్డులను అందజేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ... ప్రభుత్వం సమాజంలోని చిట్టచివరి వరుసలోని పేదలకు సంక్షేమ పథకాలు అందలనే లక్ష్యంతో అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రజలు వాటి కోసం మధ్య దళారులను నమ్మి డబ్బులు ఇవ్వొద్దన్నారు. ప్రతి ఒక్కరూ రేషన్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పథకాలు దుర్వినియోగం అయితే మన ఇంట్లో నుంచి డబ్బులు పోయినట్టు బావించాలన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. అధికారికంగా నామినేషన్ పక్రియను ప్రారంభించింది. నోటిఫికేషన్‌లోని వివరాల ప్రకారం నామినేషన్లు దాఖలు చేయడానికి ఆగస్టు 21 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహారణకు చివరి తేది ఆగస్టు 25గా నిర్ణయించారు. మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పార్లమెంటు- వర్షాకాల సమావేశాల మొదటిరోజే ఆకస్మికంగా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో అనివార్యంగా ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక జరగనుంది. రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ నిర్వహించే పరోక్ష ఎన్నికల ద్వారా ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్ జరుగుతుంది. ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఏ పార్టీ విప్‌కి కట్టుబడి ఉండనవసరం లేదు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు-సభ్యులు ఎన్నుకుంటారు. ఈ కారణంగా ఎన్‌డీఏ తన అభ్యర్థిని సులభంగా ఎన్నుకోగలదు. రెండు సభల ప్రస్తుత బలం 786. అభ్యర్థి గెలవడానికి 394 ఓట్లు- అవసరం. ఎన్‌డీఏకు లోక్‌సభలో 293 మంది ఎంపీలు, రాజ్యసభలో 129 మంది ఎంపీలు ఉన్నారు మొత్తం ఓట్ల బలం 422. ఇది ఉపరాష్ట్రపతి ఎన్నికకు అవసరమైన సంఖ్య కంటే అధికం.

## ప్రధాని మోడీతో కమలహాసన్ భేటీ

సమావేశంలోని ముఖ్యాంశాలు పంచుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీని కలవడం గౌరవంగా భావిస్తున్నా. తమిళనాడు ప్రజల ప్రతినిధిగా, కళాకారుడిగా ప్రధానికి కొన్ని అంశాలపై విజ్ఞప్తి చేశా. ప్రధానంగా.. కీళడి గురించి చర్చించా. తమిళ నాగరికత, తమిళ భాషను ప్రపంచవ్యాప్తం చేయడంలో ప్రధాని మద్దతు కోరానని తెలిపారు. మక్కల్ నీది మయ్యం (ఎంఎన్‌ఎం) పార్టీ అధినేత కమల్.. రాజ్యసభ ఎంపీగా జులైలో ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. సినిమాల విషయానికొస్తే.. 'థగ్‌లైఫ్'తో ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చారు.

## తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి కృషి

వంతుగా సేవలు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి అమిటీ- యూనివర్సిటీ ఛాన్సలర్ అతుల్ చౌహాన్ తెలిపారు. ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డిని అమిటీ- యూనివర్సిటీ- ఛాన్సలర్ అతుల్ చౌహాన్ గురువారం కలిశారు. తెలంగాణలో తమ యూనివర్సిటీ- ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసినందుకు ముఖ్యమంత్రికి ఛాన్సలర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ-తో తాము ఒప్పందం చేసుకుంటామని... స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో భాగస్వాముల వుతామని చౌహాన్ సీఎంకు తెలియజేశారు. మెరుగైన వసతులు, నాణ్యమైన విద్యా బోధనతో ఇప్పటికే అమిటీ-కి మంచి పేరు ఉందని.... తెలంగాణలో మరింతగా రాణించేందుకు కృషి చేస్తామని సీఎంకు చౌహాన్ తెలిపారు. కార్యక్రమంలో అమిటీ- యూనివర్సిటీ- ప్రతినిధి రామచంద్రం పాల్గొన్నారు.

## మాకు మా రైతు ప్రయోజనాలే ముఖ్యం

ప్రకటించారు. ఈ పరిణామాలపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ అమెరికాను ఉద్దేశిస్తూ గట్టిగా బదులిచ్చారు. దివంగత వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దిల్లీలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాతో వాణిజ్యం, టారిఫ్‌ల అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. రైతుల సంక్షేమమే మాకు అత్యంత ప్రాధాన్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఎన్నటికీ రాజీపడబోం. అలా చేయడం వల్ల మేం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మాకు తెలుసు. రైతుల ప్రయోజనాలను కాపాడటం కోసం వ్యక్తిగతంగా ఎంత చెల్లించేందుకైనా నేను సిద్ధమే. భారత్ సిద్ధమే అని మోదీ వ్యాఖ్యానించారు. ఎం.ఎస్.స్వామినాథన్ గౌరవార్థం స్మారక నాణెం, స్టాంపును కూడా విడుదల చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు సహా భారతీయ వస్తువులపై సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌పై ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా దాన్ని 50 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. అంతకుముందు ప్రకటించిన పాత 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఇక, కొత్తగా విధించిన అదనపు 25శాతంసుంకాలను ఈ నెల 27 నుంచి అమలు చేస్తామని ట్రంప్ ప్రకటించారు. ఈ టారిఫ్‌లతో భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం, తోలు ఉత్పత్తులపై వెంటనే ప్రభావం పడనుంది. ముఖ్యంగా రొయ్యలు, జంతు సంబంధ ఉత్పత్తులపై అదనపు భారం పడింది. మన దేశం నుంచి ఎగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు ఆమోదిస్తే.. దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం అయినందున.. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపునకు భారత్ససేమిరా అంది. గతంలోనూ ఈ విషయంపై ఇరు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో అగ్రరాజ్యం ఆగ్రహించినట్లు తెలుస్తోంది. మరోవైపు, రష్యా నుంచి న్యూదిల్లీ చమురు కొనుగోలును కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌పై సుంకాలను రెట్టింపు చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలను భయపెడుతున్న సంగతి తెలిసిందే. తన మాట వినటం లేదన్న కోపంతో ఇండియాపై ఏకంగా 50 శాతం టారిఫ్‌లు విధించారు. రష్యాతో చమురు ఒప్పందాలు క్యాన్సిల్ చేసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ భారత్ మాత్రం తగ్గడం లేదు. ఈ క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ టారిఫ్‌ల విషయంలో ఓ క్లారిటీ- ఇచ్చారు. ట్రంప్ మతిపోయేలా సమాధానం ఇచ్చారు. మేము వెనక్కు తగ్గే అవకాశమే లేదు. మాకు రైతుల సంక్షేమమే ముఖ్యం. అదే మా ప్రధాన లక్ష్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల విషయంలో భారత్ ఎప్పుడూ వెనక్కు తగ్గదు. మాకు తెలుసు. దీని కారణంగా చాలా పెద్ద మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని. దానికి కూడా మేము సిద్దమే. భారత్ కూడా సిద్దమే అని మోడీ స్పష్టం చేశారు.

## రాజగోపాల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్?

అలాగే సిఎం రేవంత్‌పైనా ఇష్టం వచ్చినట్లుగా మాటలు తూలుతున్నారు. తరచూ సిఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ఈ క్రమంలో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి రాజగోపాల్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడనున్నట్లు సమాచారం. తరచూ సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన వ్యాఖ్యల వల్ల ప్రభుత్వానికి, పార్టీకి నష్టం కలుగుతోందని క్రమశిక్షణ కమిటీ- భావిస్తోంది. ఎల్బీనగర్ నుంచి పోటీ- చేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ, నియోజకవర్గ ప్రజల కోసమే మునుగోడు నుంచి పోటీ- చేసినట్లు- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తనకు పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని.. అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కావాలా?మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానన్నారు. పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవులను అడ్డుపెట్టు-కుని సంపాదించేవాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవిని అడగటం లేదు. మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవి ఇస్తారా? ఇవ్వరా? అనేది పార్టీ అధిష్ఠానం ఇష్టం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు, నా జూనియర్లకు కూడా ఇచ్చారు. ఎవరి కాళ్లో మొక్కి పదవి తెచ్చుకోవాలను కోవట్లేదు. దిగజారి బతకడం నాకు తెలియదు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని అన్నారు. అంతకుముందు కూడా పలు సందర్భాల్లో సిఎం వ్యాఖ్యలను ఖండించారు. బోగస్ జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలను కూడా తప్పుపట్టారు.

## బిసి బిల్లును వెంటనే ఆమోదించండి

రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తాం. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు భావించాల్సి ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం అని సీఎం తెలిపారు. సమయం కూడా తక్కువగా ఉందని అందుకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.

## బిసి బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడిపెంచండి

బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికి పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచాలని సిఎం రేవంత్ నేతృత్వంలోని బృందం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కోరింది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. పార్లమెంట్‌లోని రాజ్యసభ విపక్ష నేత ఛాంబర్‌కు వెళ్లిన సీఎం బృందం బీసీ పోరుబాట ధర్నా, ఇతర కార్యక్రమాల గురించి ఖర్గేకు సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. రాష్ట్రంలో కులగణన జరిగిన తీరు, అసెంబ్లీలో బిల్లుల ఆమోదం అంశాలను వివరించారు. బిల్లులను ఆమోదించాలని కోరుతూ రాష్ట్రపతి అపాయింట్‌మెంట్‌కు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాకు ఇండియా కూటమి పార్టీల ఎంపీలు సంఘీభావం తెలిపిన విషయాన్ని ఖర్గేకు సీఎం వివరించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో కులగణన చేపట్టిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ సర్వే లెక్కల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించి రాష్ట్రపతికి పంపాం. ఆ రిజర్వేషన్లపై పోరాడేందుకే దిల్లీకి వచ్చాం. జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా నిర్వహించి కేంద్రాన్ని నిలదీశాం. గల్లీలో కాదు.. దిల్లీలోనే తేల్చుకుందామని దేశ రాజధానికి వచ్చాం. ఈ ధర్నాకు 100 మంది ఎంపీలు మద్దతు ఇచ్చారని సిఎం అన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షా అడ్డుకున్నారు. ఆ అపాయింట్‌మెంట్ కోసం మంత్రివర్గం మొత్తం ఎదురు చూస్తోంది. రాష్ట్రపతిని కలిసే అవకాశం మాకు ఇవ్వకపోవడం శోచనీయం. ముస్లిం రిజర్వేషన్ల సాకుతో ఓబీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు భాజపా చూస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని భాజపాతో భారత రాష్ట్ర సమితి అంటకాగుతోంది. భాజపా తప్పిదాలను భారత రాష్ట్రసమితి నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. మా ధర్నాలో ఆ పార్టీ రాజ్యసభ ఎంపీలు పాల్గొనలేదు సరికదా.. మమ్మల్ని అవహేళన చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లను ఆ రెండు పార్టీలు అడ్డుకుంటున్నాయి. వారిని బీసీ ద్రోహులుగా తెలంగాణ సమాజం భావిస్తోంది. ఏ సమస్యను దీర్ఘకాలం వాయిదా వేసినా అది మిమ్మల్నే బలితీసుకుం టుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేతలు అందరూ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. కులగణనలో సంపూర్ణ వివరాలు సేకరించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని ఇ÷ూ చట్టం చేసిందని, ఇ÷ూ చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు- చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు- తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై జాతీయ స్థాయిలో పోరాడాలనే ఢిల్లీకి వచ్చామని రేవంత్ వెల్లడించారు. ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడంపై గల్లీ లీడర్లలా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు. కులగణన సర్వేపై కిషన్‌రెడ్డికి ప్రెజెంటేషన్ ఇస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డి డేట్, -టైమ్, ప్లేస్ ఫిక్స్ చేస్తే.. కిషన్‌రెడ్డి అనుమానాలను అధికారులు నివృత్తి చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

## రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బిఆర్ఎస్

వేసేటప్పుడు రైతుబంధు ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాక ప్రభుత్వం రైతుబంధు నిలిపివేస్తుంది. ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు పెట్టి బీసీ సబ్‌ఎ÷-లాన్‌ను ప్రవేశపెట్టాలి. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ అంటే భయం పట్టు-కుంది. అందుకే దిల్లీలో కూడా ఆయన్నే విమర్శిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జరిగిన మంచి పనులు కార్యకర్తలు చెప్పలేకపోయారు.. అందుకే ఓడిపోయాం. కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయడానికి అందరం కలిసికట్టు-గా పనిచేయాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉన్నంత కాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనవసరంగా గెలిపించామని రైతులు, మహిళలు, నిరుద్యోగులు బాధపడుతున్నారు. మొన్ననే నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్‌కు సంవత్సరికం చేశారు. కొడంగల్‌లో విషయం అర్థమైంది కాబట్టే కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీలో ఉండే ప్రయత్నం చేయట్లేదు. ఎక్కడ కోల్పోయామో అక్కడే వెతుక్కోవాలి. నేల విడిచి సాము చేయొద్దు. గట్టిగా పని చేస్తే మనమే గెలవబోతున్నాం. అప్పుడు అధికారులందరూ మన చుట్టే తిరుగుతారు. పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విపరీతమైన కోపం ఉంది. మనకు ఓటేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారు. అవసరమైతే మనం చేసిన తప్పులను క్షమించండి అని అడగాలి. పద్ధతిగా పని చేయాలి. పోయినా పదేండ్లలో పార్టీని పెద్దగా చూడలేదు. వచ్చేసారి కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఆర్థికంగా బలోపేతం చేస్తాం. పార్టీ నిర్మాణంపై కూడా దృష్టి పెడుతాం. బీఆర్ఎస్ ఉండనే ఉండదు బీజేపీలో పోతదని తలకు మాసినోళ్లు అంటు-న్నరు మనకేం కర్మ పట్టింది. తెలంగాణ ఉన్నంతకాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది. రెండు పార్టీలకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం. మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని గులాబీ సైనికులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇకపోతే పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు కేటీఆర్ చురకలంటించారు. ఆ పదిమంది ఎమ్మెల్యేలు విచిత్రంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మన పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కొంతమంది పార్టీ మారారు. ఇక పార్టీ మారిన తర్వాత.. పార్టీ మారినం అని చెప్పుకోవాలి కదా..! ఏ పార్టీలో ఉన్నావ్ అంటే ఈ పార్టీలో ఉన్నా అని చెప్పుకోవాలి. ఇక ఓ వీడియోలో ఏ పార్టీలో ఉన్నావ్ సర్ అని ఓ విలేకరి అడుగుతుంటే ఏ పార్టీలో ఉండాల్నో ఆ పార్టీలోనే ఉన్నా అంటడు ఓ ఎమ్మెల్యే. మీ పిల్లలకు బయటకు పోయి టైమ్‌కు రాకపోతే.. ఫోన్ చేసి అడిగినప్పుడు యేడా ఉండాల్నో అక్కడే ఉన్నా అంటే వాన్ని దవడ మీదికెల్లి ఒక్కటి సంపుతవ్. ఇంటికి రాగానే దవడ మీద ఓటి సరుస్తామా..? లేదా..? అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఇక ఈ 20 నెలలో విచిత్రమైన అనుభవాలు చూస్తున్నాం. కాలే యాదయ్య ఏ పార్టీలో ఉన్నడు అని చిన్న పిల్లగాన్ని అడిగినా కాంగ్రెస్‌లో ఉన్నడు అని చెప్తరు. కానీ స్పీకర్‌కు అర్థమైతలేదు. ఆయన ఏ పార్టీలో ఉన్నడో శోధించి, పరిశోధించి, మళ్లీ ఎం-కై-÷-వరీ పెట్టి చెప్తారట. రేవంత్ రెడ్డి పరిపాలన వచ్చాక అనుభవాలు ఎంత తమాషాగా ఉన్నాయంటే.. పది మంది ఎమ్మెల్యేల పరిస్థితి ఎట్ల తయారైదంటే.. మీరు ఏ పార్టీలో ఉన్నారని అడిగితే.. మేం బీఆర్ఎస్‌లోనే ఉన్నామని సుప్రీంకోర్టులో రాస్తున్నారు. మరి నువ్వు కండువా కప్పుకున్నావ్ కదా అంటే ఇది దేవుని కండువా అని అంటు-న్నరు. అది కాంగ్రెస్ కండువా కాదు అని చెబుతున్నరు. ఇలా 20 నెలలుగా విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉంది అని కేటీఆర్ విమర్శించారు.

# జలవియంలోనే ఉత్తరకాశీ

తెలియకుండా పోయారు. ఇప్పటివరకూ 70 మందిని అతికష్టం మీద కాపాడి, సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు- సైన్యం అధికారులు తెలిపారు. పర్యావరణ , భౌగోళికపరంగా అత్యంత నాజూకుగా ఉన్న ఉత్తరకాశీలో మంగళవారం సంభవించిన విపత్తుతో ఇప్పటివరకూ కనీసం నలుగురు మృతి చెందినట్లు- నిర్ధారించారు. జాడ తెలియకుండా పోయిన వారి పరిస్థితి ఏమిటనేది తెలియడం లేదు. ప్రస్తుత పరిస్థితి గురించి అధికార గణం కూడా సరైన నిర్ధారిత సమాధానం ఇవ్వడం లేదు. దీనితో గల్లంతు అయిన వారి కుటు-ంబాలలో తీవ్ర స్థాయి నైరాశ్యం అలుముకుంది. పలు ప్రాంతాలలో భయానక పరిస్థితి మధ్య చిక్కుపడ్డ దాదాపు 65 మందిని హెలికాప్టర్ ద్వారా సురక్షితమైన మాత్లీ టౌన్‌కు తరలించినట్లు- అధికారులు తెలిపారు. ఇక ఆకస్మిక వరదలతో పూర్తిగా కొట్టుకుపోయిన ఇక్కడి ధారాలి గ్రామంలో హృదయవిదారక పరిస్థితులు ఉన్నాయి. అక్కడ శిథిలాల కింద పలువురు చిక్కుపడి ఉండటం, చావు బతుకుల మధ్య కొట్టు-మిట్టాడం వంటి ఘటనలు జరిగాయి. దీనితో ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున అధునాతన రీతిలో ఉండే హెలికాప్టర్ తరలింపుల పరికరాలను పంపించారు. వీటి ద్వారా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యత్నిస్తున్నారు. అయితే పలు స్థాయిల్లో విరుచుకుపడుతున్న ఆకస్మిక వరదలతో సహాయక చర్యలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ఇక్కడి దుర్ఘటన గురించి తెలియగానే కేవలం పావుగంటలోనే తమ బలగాలు ధారాలి గ్రామానికి చేరాయని సైనికాధికారులు తెలిపారు. డెహ్రాడూన్‌కు 422 కిలోమీటర్ల దూరంలో ఉన్న మాత్లీ టౌన్ ముంపు ఇతరత్రా ముప్పునకు అతీతంగా ఉండటంతో బాధితులను అక్కడికి చేర్చే పక్రియ సైన్యం ద్వారా యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేశారు. ఇప్పుడు గల్లంతయిన వ్యక్తుల జాబితాలో పలువురు పౌరులు , తొమ్మండుగురు జవాన్లు , ఓ సైనికాధికారి, ఇతరత్రా సైనిక సిబ్బంది ఉన్నట్లు- వెల్లడైంది. పలు ప్రాంతాలలో ఏ క్షణంలో మెరుపు వేగపు వరదలు వచ్చిపడుతాయో అనే భయాలు వేటాడుతున్నాయి. గాయపడ్డ వారిని ఎక్కువగా డెహ్రాడూన్‌కు ముందుగా తరలించి వెంటనే అక్కడి నుంచి రిషికేశ్‌లోని ఎయిమ్స్‌కు పంపిస్తున్నారు. పలు ప్రాంతాలలో రహదారుల వ్యవస్థ ఛిన్నాభిన్నం అయింది. గంగోత్రిలో దాదాపు 200 మంది వరకూ యాత్రికులు చిక్కుపడ్డారు. వారికి సైన్యం , ఇండో టిబెటియన్ బార్డర్ పోలీసు (ఐటిబిపి) నుంచి అవసరం అయిన ఆహారం, ఆశ్రయం , వైద్య చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రాంతంలో లెఫ్టినెంట్ జనరల్ నవీన్ సచ్‌దేవ విలేకరుల సమావేశం ఏర్పాటు- చేసి పరిస్థితిని వివరించారు. తమ బలగాలు అహర్నిశలూ శ్రమించి బాధితులను కాపాడేందుకు యత్నిస్తున్నట్లు- తెలిపారు. ఈ ప్రయత్నాలలో తమ వారు పలు విధాలుగా కష్టాలకు గురైనా పౌరుల రక్షణకు ముందుకు సాగుతున్నట్లు- వివరించారు. పెద్ద ఎత్తున సహాయక చర్యలలో ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, ఆర్మీ , ఐటిబిపి, స్థానిక పోలీసు బలగాలు పాల్గొంటు-న్నాయి.

## కళాకారుల సృజనాత్మకతకు ఆలంబన..చేనేత

ఆలంబనగా నిలిచిందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ అన్నారు.



నేడు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. మన దేశంలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే అసంఘటిత రంగాలలో చేనేత ఒకటి. ఈ రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఊతమిస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో చేనేత రంగానికి లబ్ధి చేకూరేలా నిర్ణయాలు తీసుకున్నాము. నేత మగ్గాలకు 200 యూనిట్లు-, మర మగ్గాలకు 500 యూనిట్లు- వరకూ ఉచిత విద్యుత్తు అందిస్తుంది. సొసైటీలనుచి ఆప్కో కొనేవాటికి జీఎస్టీపై 5శాతంరాయితీ అమలు చేయడంతోపాటు- త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు-కు నిర్ణయం తీసుకోవడమైందని అన్నారు. ?చేనేత రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటు-ంది. చేనేత వస్త్రాలు వినియోగం పెంచే దిశగా ప్రచార కార్యక్రమాలు పెంపొందిస్తాము. యువత వారానికి ఒకసారి చేనేత వస్త్రాలను ధరిస్తే ఆ రంగంపై ఆధారపడ్డవారికి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పవన్ సూచించారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతాం

కన్నులొట్టబోయిన చందంగా.. గెలిచిందని ఎద్దేవా చేశారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లోబీసీలు ఆ పార్టీని తిరస్కరించారని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే వచ్చే ఎన్నికల్లో భాజపా ఓటమి ఖాయమని పేర్కొన్నారు. శాసనసభలో బీసీ బిల్లుపై తీర్మానం సందర్భంలో కిషన్‌రెడ్డి దానికి వ్యతిరేకంగా అభిప్రాయం చెప్పిఉంటే ఆరోజే చర్చ జరిగేది. కానీ ఆ బిల్లు చట్టం రూపంలో మారి గవర్నర్ ఆమోదంతో దిల్లీకి వచ్చిన తర్వాత మీరు ముస్లింల పేరుతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. వారికి రిజర్వేషన్లు ఇప్పుడే కొత్తగా ఇవ్వడం లేదన్నారు. మిమ్మల్ని బహిరంగ చర్చకు కూడా ఆహ్వానించ దల్చుకున్నా. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి జంతర్ మంతర్ ధర్నా వరకు మేం బాధ్యతగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లో బిసిలు బిజెపిని తిరస్కరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపి చావుతప్పి కన్నులొట్ట అన్నట్లు-గా గెలిచిందని విమర్శించారు. బిసి రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతామని సవాల్ విసిరారు. బిసి రిజర్వేషన్లు పెంచపోతే వచ్చే ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీసీ కోటాను అడ్డుకునే కిషన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి బీసీలపై మాట్లాడేమాటలు కరెక్ట్ కాదన్నారు. బీసీ కోటా ఇవ్వడం కుదరదని కిషన్ రెడ్డి లేఖ ఇవ్వాలన్నారు. బీసీ కోటాకు బీజేపీ నేతలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందన్నారు. సమగ్ర కులగణ సర్వేను పకడ్బందీగా నిర్వహించామని చెప్పారు. అశాస్త్రీయమైన సర్వే చేసి, బీసీల సంఖ్యను తగ్గించారని కిషన్ రెడ్డి అన్నారు. ఆ తర్వాత దీనికి 10 శాతం ముస్లింలను చేర్చి.. బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు . తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల బీసీలకు కేవలం 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అందుతాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇది బీసీలను మోసం చేయడమేనని చెప్పారు.

ముస్లింలను బీసీల్లో చేర్చడాన్ని బీజేపీ అంగీకరించదన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లు తొలగిస్తే, బీసీ రిజర్వేషన్ల బాధ్యతను తాను తీసుకుంటానని అన్నారు కిషన్ రెడ్డి. బీసీ రిజర్వేషన్లపై హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనే వాటిని అమలు చేయాలని కిషన్‌రెడ్డి అన్నారు. అది కాకుండా బట్టకాల్చి బీజేపీపై వేస్తామంటే ఊరుకోబోమని మండిపడ్డారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. సీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ హామీ ఇచ్చింది..దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత ఆ పార్టీదే. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలి తప్ప.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తానంటే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన అన్నారు.

# ట్రంప్ సుంకాల దెబ్బ

**- ఏకంగా 3600 పెరిగిన పసిడి ధర**



**న్యూఢిల్లీ,ఆగస్ట్7( వెలుతురు):**
ట్రంప్ సుంకాల దెబ్బకు బంగారం ధర మళ్లీ కొండెక్కి కూర్చుంది. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర ఒకేరోజు రూ.3,600 మేర పెరిగి రూ.1.02,620 వద్ద రికార్డు స్థాయికి చేరింది. బుధవారం నాటికి దిల్లీలో 10 గ్రాముల బంగారం రూ.99,020గా ఉందని ఆలిండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. సాయంత్రం 7 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లోనూ 10 గ్రాములు రూ.1.03 లక్షలు పలుకుతోంది. అమెరికా అధ్యక్షుడు టారిఫ్ ప్రకటనల నేపథ్యంలో మదుపర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు మళ్లిస్తున్నారు. దీంతో అంతర్జాతీయంగా పసిడికి డిమాండ్ పెరిగింది. ఆ ధరలను అనుసరించి దేశీయంగానూ పసిడి ధరకు రెక్కలొచ్చాయి. మరోవైపు వెండి ధర సైతం కిలోకు రూ.1500 మేర పెరిగి రూ.1.14 లక్షలకు చేరింది. అంతర్జాతీయ విపణి విషయానికొస్తే.. న్యూయార్క్ స్పాట్ గోల్డ్ మార్కెట్‌లో ఔన్సు 3,379 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 38.34 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ధర ఒక్కసారిగా పెరుగుదల వెనుక వాణిజ్య అనిశ్చితులే కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. భారత్‌పై అదనంగా అమెరికా 25 శాతం సుంకం విధించడంతో ఇరు దేశాల మధ్య వాణిజ్యం విషయంలో అనిశ్చితి నెలకొందని పేర్కొన్నారు. చిప్ దిగుమతులపైనా 100 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు దిగుతుండడంతో మరోసారి వాణిజ్య యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఇవి బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయని పేర్కొన్నారు.

# హైకోర్టులో కుప్పకూలిన మరో లాయర్

**- గుండెపోటుతో హఠాన్మరం చెందినట్లు గుర్తింపు**




**హైదరాబాద్,ఆగస్ట్7( వెలుతురు):**
హైకోర్టులో మరో లాయర్ ఒక్కసారిగా కుప్పకూలారు. కార్డియాక్ అరెస్ట్‌తో హైకోర్టు న్యాయవాది మృతి చెందారు. మృతుడిని ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన పరస అనంత నాగేశ్వరరావు (45)గా గుర్తించారు. కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం.. విధుల్లో భాగంగా నాగేశ్వరరావు గురువారం హైదరాబాద్‌లోని హైకోర్టుకు వెళ్లారు. కోర్టు ఆవరణలో కేసులకు సంబంధించిన ఫైళ్లను పరిశీలిస్తుండగా అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి వచ్చింది. గుండెపోటు–రావడంతో కోర్టు ప్రాంగణంలోని కుప్పకూలారు. తోటి లాయర్లు, సిబ్బంది హుటాహుటిన స్పందించారు. ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు–వైద్యులు నిర్ధారించారు. బాధితుడు ఒక్కసారిగా కుప్పకూలడం అక్కడే ఉన్న సీసీటీవీ ఫుటేజీలో రికార్డు అయ్యింది. మధ్యాహ్నం 2.15 గంటలకు ఈ ఘటన చోటు–చేసుకుంది. కాగా.. నాగేశ్వరరావుకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. ఇదిలా ఉండగా.. గతంలో హైకోర్టులో వాదనలు వినిపిస్తూనే న్యాయవాది పసునూరు వేణుగోపాలరావు(66) గుండెపోటుతో కోర్టు హాలులోనే కుప్పకూలిపోయారు. భోజన విరామానికి ముందు 21వ కోర్టు హాలులో ఈ ఘటన జరిగింది. అక్కడే ఉన్న న్యాయవాదులు వెంటనే ఆయన్ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు– డాక్టర్లు చెప్పారు. వేణుగోపాలరావు మృతితో 21వ కోర్టు హాలుతోపాటు–ఇతర కోర్టుల్లోనూ న్యాయమూర్తులు అత్యవసర పిటిషన్‌లు మినహా ఇతర విచారణలను నిలిపివేశారు. సూర్యాపేట జిల్లాకు చెందిన వేణుగోపాలరావు వనస్థలిపురంలోని హిల్‌కాలనీలో నివాసం ఉండేవారు.

# బీహార్‌లో లక్షల ఓట్ల తొలగింపు

**- జాబితా చూపడానికి అభ్యంతరం ఎందుకు**

**- మరోమారు ఇసి తీరుపై రాహుల్ విమర్శలు**




**న్యూఢిల్లీ,ఆగస్ట్7( వెలుతురు):**
ఎన్నికల సంఘం తీరుపై మరోసారి కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో ఆయన మాట్లాడారు. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై అనుమానం కలుగుతుందన్నారు. అంచనాలకు అందని ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై అధ్యయనం చేశామని.. హర్యానా, మధ్యప్రదేశ్‌లోనూ అంచనాలకు భిన్నంగా ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత ఉన్న చోట కూడా బీజేపీకి మాత్రమే అనుకూలంగా వస్తున్నాయని చెప్పారు. బీహార్‌లో లక్షల మంది ఓట్లను తొలగించారన్నారు. బీహార్‌లో ఓట్ల తొలగింపుపై ఈసీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అయినా ఓటర్ల జాబితా దేశ సంపద అని.. దానిని ఎందుకు చూపించట్లేదని నిలదీశారు. మహారాష్ట్రలో ఐదు నెలల్లోనే 40 లక్షల మంది ఓటర్లు నమోదయ్యారని.. ఐదేళ్లలో నమోదైన వారి కంటే.. ఐదు నెలల్లో నమోదైన ఓటర్లే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. మహారాష్ట్రలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య సమయంలో కోటి మంది ఓటర్లు నమోదయ్యారన్నారు. ఆ సమయంలో ఓటర్ల జాబితా ఇచ్చేందుకు ఈసీ నిరాకరించిందని గుర్తుచేశారు. దేశ సంపదను చూపించేందుకు ఎన్నికల సంఘానికి వచ్చిన ఇబ్బందేంటని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సర్వేపై తీవ్ర ఆందోళనలు జరుగుతున్నాయి.

# గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టుల మూల్యాంకన బలపాటుకు జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ సంస్థ పది రాష్ట్రాలతో అవగాహన ఒప్పందాలు



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 07:**
హైదరాబాద్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ సంస్థ (ఎన్ఐఆర్‌డీపీఆర్) ద్వారా పలు రాష్ట్రాలతో కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా, దేశంలోని గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల ప్రాజెక్ట్ మూల్యాంకన వ్యవస్థ మరింత బలపడనుంది. ఈ ఒప్పందాలు, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డీడీయూ–జీకేవై) కింద ప్రాజెక్ట్ అప్రైజల్ వ్యవస్థను మెరుగుపరచడం లక్ష్యంగా, అరుణాచల్ ప్రదేశ్, త్రిపురా, జమ్మూ ద,కాశ్మీర్, తమిళనాడు, కర్ణాటక, నాగాలాండ్, అస్సాం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సీనియర్ అధికారులతో కుదుర్చబడ్డాయి. ఈ కార్యక్రమం ఎన్ఐఆర్‌డీపీఆర్ రాజేంద్రనగర్ క్యాంపస్లో నిర్వహించబడింది. భారత ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ నుండి ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు. డాక్టర్ జి. నరేంద్ర కుమార్, ఐఏఎస్, డైరెక్టర్ జనరల్, ఎన్ఐఆర్‌డీపీఆర్ మాట్లాడుతూ, "ఈ ఒప్పందాలు గ్రామీణ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు సహాయపడతాయి. ప్రాజెక్ట్ మూల్యాంకనంలో గుణాత్మకత మరియు పారదర్శకత కలుగజేయడం అనేది ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం." దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన – 2.0 కు జాతీయ స్థాయి ప్రాజెక్ట్ అప్రైజల్ ఏజెన్సీగా ఎన్ఐఆర్‌డీపీఆర్ బాధ్యతను మరొక్కసారి పునరుద్ఘాటించారు. శ్రీ సతీష్ కుమార్, డైరెక్టర్ – ప్రాజెక్ట్ అప్రైజల్, ఈ శిక్షణా కార్యక్రమానికి నేతృత్వం వహించారు. ఆయన అప్రైజల్ విధానంపై సమగ్ర అవగాహన కల్పించి, ఒప్పందాలపై సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే, ఎన్ఐఆర్‌డీపీఆర్ ప్రాజెక్ట్ అప్రైజల్ బృందం నిపుణులు విశ్లేషణాత్మక ప్రజెంటేషన్లను అందించారు. కేంద్ర మంత్రిత్వశాఖ తరపున శ్రీమతి మేరీ థామస్, అండర్ సెక్రటరీ (నైపుణ్యాలు), మరియు శ్రీ శశి కుమార్ యాదవ్, మిషన్ మేనేజర్ పాల్గొన్నారు. వారు గ్రామీణ అభివృద్ధిలో రాష్ట్రాల భాగస్వామ్యాన్ని విస్తరించే దిశగా మంత్రిత్వశాఖ ప్రయత్నాలను వివరించారు.




**ఈ అవగాహన ఒప్పందాల ద్వారా ఆశించబడుతున్న ముఖ్య ప్రయోజనాలు:**

దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన మరియు ఇతర పథకాల ప్రాజెక్టుల శీఘ్ర మరియు సమర్థవంతమైన అప్రైజల్ రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి మిషన్లు మరియు జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ సంస్థ మధ్య మెరుగైన సమన్వయం గ్రామీణ నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్టుల మూల్యాంకనకు ప్రామాణిక విధానాల స్థాపన పథకాల పర్యవేక్షణ మరియు అమలులో నాణ్యత పెంపు ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి సీఈఓలు (ప్రధాన కార్యనిర్వాహక అధికారులు), ప్రాజెక్ట్ మేనేజర్లు, సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్లు పాల్గొన్నారు. చివరిలో రాష్ట్రాల ప్రతినిధులతో ప్రశ్నోత్తర సమావేశం జరిగింది. జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ సంస్థ, తన శిక్షణ, సామర్థ్యాభివృద్ధి, విధాన మద్దతు సేవల ద్వారా దేశవ్యాప్తంగా గ్రామీణాభివృద్ధికి అంకితంగా పనిచేస్తూ, ప్రభుత్వ లక్ష్యాలను అమలు చేసే లోపల భాగస్వామిగా నిలుస్తోంది.

# సీఎం రేవంత్ రెడ్డి గారు! నీ నాయకత్వంలోని ధర్నాకు కాంగ్రెస్ అగ్ర నేతలే ముఖం చాటేశారు..!!

రాహుల్, ప్రియాంక, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ వంటి కాంగ్రెస్ అగ్రనేతలెవరూ రేవంత్ రెడ్డి నిర్వహించిన ధర్నాకు రాకపోవడంతో రెండు అంశాలలలపై స్పష్టత వచ్చిందని, . 1. కాంగ్రెస్ అగ్రనేతలకు రేవంత్ రెడ్డి నాయకత్వతంపై నమ్మకం లేదని 2. బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని స్పష్టంగా అర్థమైందని బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఘాటు గా విమర్శలు చేశారు.
నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం రోజున ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ తో కలిసి మీడియా సమావేశం లో మాట్లాడారు.

### మీడియాతో ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడిన విశేషాలు ఏమిటంటే..

గత ఏప్రిల్ నెలలో కూడా బీసీ సంఘాలతో రేవంత్ రెడ్డి ఢిల్లీలో పెట్టించిన ధర్నాకు కూడా కాంగ్రెస్ అగ్రనేతలు ముఖం చేటేసారు. ఈ పరిణామాలన్నీ రేవంత్ రెడ్డి నాయకత్వంపై కాంగ్రెస్ హైకమాండ్ విశ్వాసం పోయిందని రుజువు చేస్తున్నాయి.

### రేవంత్ రెడ్డికి దమ్ముంటే ముందు స్థానిక ఎన్నికలు జరిపి 31 జిల్లా పరిషతులను గెలిచి చూపించాలి

ప్రధాని మోదీని గద్దె దించడం కాదు .. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే తక్షణమే స్థానిక ఎన్నికలు నిర్వహించి రాష్ట్రంలోని 31 జిల్లా పరిషత్తులను గెలిపించుకోవాలి. అలా గెలిపించు కుంటే నేను రాజకీయ సన్యాసం చేస్తా అని సవాల్ విసురుతున్నా. మరి గెలిపించుకోలేకపోతే రేవంత్ రెడ్డి తన సీఎం పదవికి రాజీనామా చేసి రాజకీయ సన్యాసం చేస్తారా.
బీసీ రిజర్వేషన్ల పెంపు హామీపై కాంగ్రెస్ సర్కారు కేంద్రాన్ని బద్నాం చేసే రాజకీయాలు చేస్తూ బీసీలను మోసం చేస్తోంది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే కులగణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. మరి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నేటికి 20 నెలలు, ప్రభుత్వానికి మిగిలింది ఇంకా 40 నెలలే. మూడు వంతుల పాలనాకాలంలో ఒక వంతు మిగిలింది. కానీ కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 420 హామీలతోపాటు బీసీ రిజర్వేషన్ల హామీ కూడా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉండిపోయింది. బీసీ రిజర్వేషన్ల బిల్లును గత మార్చిలో అసెంబ్లీ ఆమోదించింది. ఎనిమిది మంది బిజెపి ఎమ్మెల్యేలం బిల్లుకు మద్దతిచ్చాం. గత నాలుగు నెలలుగా రేవంత్ సర్కారు బీసీ రిజర్వేషన్లపై కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని, బిజెపిని బద్నాం చేసే రాజకీయ డ్రామాలు చేస్తూ బీసీలను మభ్యపెడుతూ మోసం చేస్తోంది.

### సీఎం కుర్చీని కాపాడుకునేందుకే రేవంత్ రెడ్డి బీసీ డ్రామా ఆడుతూ, రాహుల్ భజన, మోదీ దూషణ చేస్తున్నారు

సీఎం రేవంత్ రెడ్డి అవినీతి, ఒంటెత్తు పోకడ, ఏకపక్ష వైఖరితో విసిగిపోయిన కాంగ్రెస్ హైకమాండ్ ముఖ్యమంత్రిని మార్చాలని చూస్తోందని గతంలోనే నేను మట్లాడాను. రాహుల్ గాంధీ చాలా కాలంగా రేవంత్ రెడ్డికి అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడమే ఇందుకు నిదర్శనం. ఇది గ్రహించిన సీఎం రేవంత్ రెడ్డి తన కుర్చీ కాపాడుకునేందుకు రాహుల్ భజన చేస్తున్నారు. బీసీ కోటా బిల్లును ఆమోదించకపోతే ప్రధాని మోదీని గద్దె దింపుతామని, అసలు మోదీ కన్వర్టెడ్ బీసీ అంటూ ప్రధాని మోదీ గారిని దూషించడం ద్వారా గాంధీ కుటుంబ మెప్పును పొందాలని చూస్తున్నారు. తన స్థాయికి మించి ప్రధాని విమర్శించడం ద్వారా రాహుల్ గాంధీని ప్రసన్నం చేసుకోవాలని చూస్తున్నారు. ఇటీవల ఢిల్లీలోని కాంగ్రెస్ ఆఫీసులో రేవంత్ రెడ్డి ఇచ్చే బీసీ రిజర్వేషన్ల పవర్ పాయింట్ ప్రజంటేషన్ కు రాలేనని సోనియా లేఖ రాస్తే, అది తనకు నోబెల్, ఆస్కార్ అవార్డుతో సమానం అంటూ ఆస్కార్ లెవల్లో నటించిన రేవంత్ రెడ్డి డ్రామాలను హైకమాండ్ పెద్దలు గ్రహించారు. అందుకే నిన్నటి బీసీ ధర్నాకు వాళ్లెవరూ రాలేదు. దీంతో రేవంత్ రెడ్డికి కౌంట్ డౌన్ మొదలైందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే మాట్లాడుకుంటున్నారు.

### మోదీని గద్దె దించడం సోనియా, రాహుల్ వల్లే కాలేదు, బచ్చా రేవంత్ రెడ్డి వల్ల అవుతుందా

బీసీ కోటా బిల్లును ఆమోదించకపోతే .. ప్రధాని మోదీని గద్దె దింపుతాం అంటూ రేవంత్ రెడ్డి తన స్థాయికి మించిన మాటలు మాట్లాడుతున్నారు. మోదీని గద్దె దించడం సోనియా, రాహుల్ గాంధీల వల్లనే కాదు, రేవంత్ రెడ్డి వల్ల ఏమవుతుంది. తన అసెంబ్లీ సెగ్మెంటైన కొడంగల్ ఉన్నమహబూబ్ నగరు లోకసభ సీటును, అప్పటి వరకు తాను ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరి ఎంపీ సీటును ముఖ్యమంత్రిగా ఉండి గెలిపించుకోలేని రేవంత్ రెడ్డి ... ఇపుడు ప్రధాని మోదీని గద్దె దించుతానంటూ మాట్లాడడం తుపాకి రాముని హెచ్చులను తల పిస్తున్నాయి. తన ధర్నాకు సొంత పార్టీ ముఖ్యనేతలనే రప్పించుకోలేని రేవంత్ రెడ్డి దేశ రాజకీయాల గురించి మాట్లాడడం పెద్ద జోక్.

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత రేవంత్ సర్కారుదే

గత మార్చిలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ సర్కారు తెచ్చిన బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును బిజెపికి చెందిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలం సమర్థించాము. రిజర్వేషన్ల పెంపు అంశంలో న్యాయపరమైన చిక్కులు ఉన్నాయని తెలిసీ, బిల్లును రూపొందించిన కాంగ్రెస్ సర్కారు, దాన్ని రాష్ట్రపతి ఆమోదించడం లేదంటూ బద్నాం చేసే రాజకీయాలు చేయడం దుర్మార్గం. కాంగ్రెస్ సర్కారు 2004 నుంచి 2014 వరకు కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్నపుడు ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిందే కానీ, బీసీల రిజర్వేషన్లను ఎందుకు పెంచలేదు. దేశ వ్యాప్తంగా కులగణన కూడా శాస్త్రీయంగా చేయకుండా, ఆ డేటాను వెల్లడించకుండా ద్రోహం చేసింది కూడా కాంగ్రెస్ నాయకత్వంలోని యుపిఏ సర్కారు కాదా? బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లుకు న్యాయపరమైన చిక్కులు రాకుండా కూడా చూడాల్సిన బాధ్యత రేవంత్ సర్కారుదే. కోర్టులో ఈ 42 శాతం రిజర్వేషన్ల అంశం నిలబడకపోతే కాంగ్రెస్ సర్కారు బీసీలను మభ్య పెట్టి మోసం చేసినట్టే.

### ప్రభుత్వం నిర్వహించింది కులగణన సర్వేనా లేక కేటగిరి సర్వేనా, కులాల వారీగా జనాభా వివరాలను సర్కారు ఎందుకని వెల్లడించడం లేదు

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది ఏ కులంలో ఎంత జనాభా ఉందన్న కులగణనే కానీ, బీసీలు ఎంత శాతం, ఓసీలు ఎంత శాతం, ఎస్సీ, ఎస్టీలు ఎంత శాతం, ముస్లింలు ఎంత శాతమనే కేటగిరీ వారీగా సర్వే కాదు కదా. ఇది కులగణన సర్వే కాబట్టి, ప్రభుత్వం ముందుగా కులాల వారీగా జనాభా లెక్కలను వెల్లడించాలి. మరి ఎందుకని ప్రభుత్వం ఇప్పటి వరకు కేటగిరీల వారీగా జనాభా శాతం వివరాలను వెల్లడించిందే తప్ప, కులాల వారీగా జనాభా ఎంత అనే వివరాలను ఎందుకు వెల్లడించలేదు. ఆ వివరాలను బయటపెట్టడానికి రేవంత్ సర్కారుకు ఉన్న ఇబ్బంది ఏంటి.

### బీసీ రిజర్వేషన్ల ముసుగులో ముస్లిం రిజర్వేషన్లు పెంచుతున్న కాంగ్రెస్ సర్కార్

బీసీ రిజర్వేషన్ల పెంపు పేరుతో హడావుడి చేస్తున్న కాంగ్రెస్ సర్కారు, వాస్తవానికి పెంచుతున్నది ముస్లిం రిజర్వేషన్లే. బీసీలకు గతంలో స్థానిక ఎన్నికల్లో 34 రిజర్వేషన్లు ఉండేవి. ఇపుడు కాంగ్రెస్ సర్కారు 42 శాతానికి పెంచుతున్నట్టు చెబుతోంది. అయితే ఇందులో 10 శాతం ముస్లిం రిజర్వేషన్లు. మరి ముస్లింల 10 శాతాన్ని తీసేస్తే బీసీలకు మిగిలేది 32 శాతమే. అంటే బీసీలకు గతంలో కంటే రెండు శాతం రిజర్వేషన్లు తగ్గుతున్నాయి. ఇక బీసీల్లో ముస్లింలను చేర్చడం కాంగ్రెస్ సర్కారు దివాళాకోరుతనానికి నిదర్శనం.
నాలుగు శాతం BC- E కోటా అంటే ముస్లిం రిజర్వేషన్ల వల్ల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు బదులుగా ముస్లింలు ప్రజాప్రతినిధులుగా ఎన్నికవుతున్నారు. దీంతో బీసీలకు తీరని అన్యాయం జరుగుతోంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కు 2020 లో జరిగిన ఎన్నికల్లో మొత్తం 150 డివిజన్లకు గాను BC- E కోటాలో ముస్లింలు 31 మంది కార్పోరేటర్లుగా (MIM – 29బీ ఎంఐఎం గెలిచిన 44 డివిజన్లలో 29 సీట్లు BC - E కోటాలోనివేబీ BRS 2) గెలిచారు. అంటే ఆ మేరకు 31 మంది బీసీలకు రాజకీయంగా అన్యాయం జరిగింది.

### మంత్రి పదవుల్లో, ఎమ్మెల్యే సీట్లలో బీసీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ సర్కార్

= జనభాలో 50 శాతమున్న బీసీలకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు తక్కువ సీట్లు ఇచ్చి, అన్యాయం చేసింది. ఇపుడు క్యాబినెటులో అయినా న్యాయం చేసిందా అంటే అదీ లేదు. బీసీలకు కనీసం ఎనిమిది మంత్రి పదవులు ఇవ్వాల్సిన కాంగ్రెస్ ఇచ్చింది కేవలం ముగ్గురికే. ఇంకా ఖాళీగా ఉన్న మూడు క్యాబినెట్ బెర్తులను బీసీలకే ఇచ్చే దమ్ముందా కాంగ్రెసుకు. బీసీల మేలు కోసం కులగణన అంటున్న కాంగ్రెస్ సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవులను బీసీలకే కేటాయించాలి.

### బీసీ సబ్ ప్లానుకు చట్టబద్ధత ఏదీ, నిధులేవీ

అసెంబ్లీ మొదటి సెషనులోనే బీసీ సబ్ ప్లాన్ చట్టబద్ధం చేస్తామని కాంగ్రెస్ బీసీ డిక్లరేషనులో హామీ ఇచ్చింది. మరి ఏమైంది బీసీ సబ్ ప్లానుకు చట్టబద్ధత ఎందుకు కల్పించడం లేదు. ఏటా 20 వేల కోట్లు బీసీ సంక్షేమానికి కేటాయిస్తామన్నమాటను నిలబెట్టుకోకపోవడమంటే, ఇది బీసీలకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కడం, వెనకబడిన వర్గాలను మోసం చేయడం కాదా ఎంబీసీ కులాల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామంటూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయడానికి ఉన్న అడ్డంకి ఏంటి?

# రోడ్డు ప్రమాదంతో బయటపడ్డ కిడ్నాప్

**- మహిళను బంధించి తీసుకెల్తుండగా రోడ్డు ప్రమాదం**

**హైదరాబాద్,ఆగస్ట్7( వెలుతురు):**
రోడ్డు ప్రమాదం ఓ మహిళ కిడ్నాప్ కేసును బట్టబయలు చేసింది. ఆమెను అపహరించి కారులో తీసుకెళ్తుండగా మరో కారును ఢీకొట్టారు. కేసు వివరాలను శంషాబాద్ రూరల్ పీఎస్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం... చేవెళ్ల మండలం ఆలూరు గ్రామానికి చెందిన కొండకల్ల పద్మజ, బుచ్చయ్య దంపతులు అదే ఊరికి చెందిన కమ్మెట విజయ్ గౌడ్ కు రూ.4 లక్షలు అప్పుగా ఇచ్చారు. డబ్బు తిరిగి ఇచ్చే సమయంలో వారి మధ్య గొడవ జరిగింది. దీంతో విజయ్‌గౌడ్ ఆమెపై పగ పెంచుకున్నాడు. పద్మజ భర్త బుచ్చయ్య మానసికంగా అస్వస్థతకు గురయ్యాడు. అతను ఒక వారం నుంచి శంషాబాద్ మండలం మల్కారం గ్రామ పరిధిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. 5 వ తేదీ మధ్యాహ్నం 1:30 గంటలకు ఆమె తన భర్తకు బట్టలు ఇవ్వడానికి అక్కడికి వెళ్ళింది. మధ్యాహ్నం 2 గంటలకు ఆమె ఆసుపత్రి నుండి బయటకు వచ్చి తన భర్తకు పండ్లు తీసుకు రావడానికి వెళ్ళగా ఆ సమయంలో కమ్మెట విజయ్ గౌడ్ వెంటనే వెంకటేష్,సాయితో కలిసి ఎర్టిగా కారులో ఆ ఆసుపత్రి గేటు– వద్దకు వచ్చి ఆమెను బలవంతంగా కారులోకి లాక్కెళ్లారు. విజయ్ గౌడ్ కారు నడుపుతున్నాడు. దారిలో ఆమె కారు నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించగా వారంతా ఆమెపై దాడి చేశారు. చంపేస్తామని బెదిరించారు. కారులో ఉన్న వ్యక్తులు ఆమెను చేతులతో కొట్టి, తీవ్ర పరిణామాలుంటాయని బెదిరించారు. ఆమె కారు నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుండగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్వాల్‌గూడ సమీపంలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు వద్ద ముందు వైపు వస్తున్న మరో వాహనాన్ని ఢీ కొట్టింది. ఫలితంగా పద్మజ తలపై, శరీరంలోని ఇతర భాగాలపై గాయాలయ్యాయి. వెంటనే ఎయిర్ పోర్ట్ పోలీసు సిబ్బంది వారిని మెరుగైన చికిత్స కోసం శంషాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. పైన పేర్కొన్న ముగ్గురు వ్యక్తులు ఆమెను కిడ్నాప్ చేయడానికి ఉద్దేశపూర్వకంగా ప్లాన్ చేసి వెంబడించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సంపాదకీయం..

# స్వామినాథన్ సూచనలకు విలువేదీ?



ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ శతజయంతి జరుపుకుంటున్న వేళ ఆయన సూచించిన అనేక విషయాలను మననం చేసుకుని,వాటిని అనుసరించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.దేశంలో వ్యవసాయం గుడ్డెద్దు చేల్లో పడ్డ చందంగా మారింది. విపరీతమైన రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గుతోంది. మనుషుల్లో రోగాలకు కారణం అవుతోంది. ఎరువులన్నీ మనుషుల్లో నిక్షిప్తం అయి కొత్త రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. క్యాన్సర్ లాంటి వ్యాధులను ఆహ్వానిస్తున్నాం. ఈ క్రమంలో వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లించాలి. అలాగే రైతులకు అసవరమైన సేంద్రియ పద్ధతులను అందుబాటులోకి తీసుకుని రావాలి. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు హామీ ఇవ్వాలి. ప్రజలకు ఆహార ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకుని రావాలి. సేంద్రియ ఉత్పత్తులను విదేశాలకు విరివిగా ఎగుమతి చేసుకునేలా చేయాలి. ఇందుకు పాలకులు ప్రతినబూని పనులు చేపట్టాలి. వ్యవసాయాన్ని పండగ చేయాలంటే ఇవి మాత్రమే చేయాలి. అంతేగానీ కబుర్లు చెప్పడం మానాలి. దేశ ఆహార భద్రతకు కీలకమైన, వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రొఫెసర్ స్వామినాథన్ ఒకరు. స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహుడిగా పిలుస్తున్నాం. కాని ఆయన తరచుగా వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతుల అభివృద్ధికి సూచించిన సలహాలను విస్మరిస్తూ వచ్చాం. జాతీయ రైతు కమిషన్ చైర్మన్‌గా స్వామినాథన్ ప్రభుత్వాల ముందుంచిన నివేదికలు చాలా విలువైనవి. వాటిని అమలు చేస్తామని అంటున్న పాలకులు వాటి జోలికి పోవడం లేదు. ఊకదంపుడు ఉపన్యాసాలు, రుణమాఫీలు,రైతుబంధు వంటి పథకాలతో మభ్యపెడు తున్నారు. ఆయన **2005-2006** సంవత్సరాల్లో ప్రభుత్వం ముందుంచిన సమగ్ర జాతీయ రైతు కమిషన్ నివేదికలు పాలకుల పక్షపాత వైఖరిని బహిర్గతం చేశాయి. అనేకమంది రైతులు తమ ఆందోళనలో తరచూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరుతున్నారు. విచ్చలవిడి రసాయనాల వాడకం, యంత్రాల వినియోగం వలన జరుగుతున్న నష్టాల్ని **1968** సైన్స్ కాంగ్రెస్ స్థాయిలోనే వివరించారు. స్వామినాథన్ రాజ్యసభ సభ్యుడిగా మహిళా రైతుల హక్కుల గురించి, పటిష్ట వ్యవసాయ రంగ అభివృద్ధి గురించి, సమగ్ర భూ, రైతు రక్షణ అంశాలతో ముడిపడిన సంస్కరణల విషయాల్ని ప్రస్తావించారు. మహిళా రైతులకు భూ వనరు, ప్రభుత్వ పథకాల విస్తరణకు తగిన చట్టాల్ని ప్రవేశ పెట్టిన ఘనత స్వామినాథన్‌ది. వ్యవసాయ సాంకేతికాల విస్తరణ, ఉత్పత్తి పరంగా ప్రభుత్వ పాత్ర పెరగాలని, ప్రభుత్వేతర సంస్థల ద్వారా రైతులకివ్వబడే సాంకేతికాల పరంగా, నియంత్రణ జరగాలని చట్ట సభలో వ్యక్తపరిచారు. ముఖ్యంగా కృత్రిమ జన్యు మార్పిడి ద్వారా జరిగిన సాంకేతికాల్ని విశ్లేషించి, పరిశోధించకుండా విస్తరింప చేయ కూడదని చెప్పారు. స్వామినాథన్ తన **98** ఏళ్ల జీవితంలో అనేక వైవిధ్యమైన విజయాలను అందుకున్నారు. అదే సమయంలో అసంబద్ధ విమర్శలనూ ఎదుర్కొన్నారు. స్వామినాథన్ దేశ ముఖ్య ఆహార పంటలైన గోధుమ, వరి వంటి వ్యవసాయాల్ని మలుపు తిప్పారు. స్వామినాథన్ తన కుటుంబ నేపథ్యమైన వైద్య వృత్తిని చేపట్టకుండా కీలకమైన వ్యవసాయ రంగాన్ని ఎన్నుకోవటమే దేశీయ వ్యవసాయంపై ఆయనకున్న ఆసక్తిని గుర్తించాలి. వ్యవసాయ-జన్యు శాస్త్రవేత్తగా నైపుణ్యత పొందటమే గాకుండా దేశీయ వ్యవసాయానికి విలువైన సూచనలు చేశారు. ప్రఖ్యాత విదేశీ సంస్థల్లో, గుర్తింపు పొందిన శాస్త్రవేత్తల నేతృత్వంలో ఐరోపాలో పని చేసి, అక్కడే ఉండకుండా భారతదేశం రావటమే స్వామినాథన్ దేశభక్తికి నిదర్శనం. ఆయన దేశ ఉన్నత వ్యవసాయ పరిశోధనా మండలి నిర్దేశకుడిగా ఎదగటం విలువైన విషయం. కేంద్ర ప్రభుత్వ ముఖ్య వ్యవసాయ సలహాదారుగా ప్రముఖ పాత్ర వహించారు. దేశ ఆహార భద్రతకు కీలకమైన గోధుమ పంట సాగును మలుపు తిప్పేందుకు కృషి చేసి ఎందరో శాస్త్రవేత్తల్ని, విద్యావేత్తల్ని తయారుచేశారు. సమాంతరంగా ఆసియా దేశాల మూల వరి వంగడాల ప్రభావాలతో మార్చబడిన వారి వ్యవసాయాన్ని మలుపు తిప్పారు. ఫలితంగా **1980-85** నాటికి దేశంలో తిండిగింజల ఉత్పత్తి ఐదు రెట్లు పెరిగింది. సమాంతరంగా వివిధ ఆహార పంటలు, వ్యవసాయ ఉప వృత్తుల ఉన్నతికి తగిన మానవ వనరును రూపొందించగలిగిన సంస్థలెన్నో ఏర్పడ్డాయి. అనేక ఆసియా, ఆఫ్రికా దేశాల వ్యవసాయ పరిశోధనారంగ ప్రగతికి తోడ్పడ్డారు. చైనా, వియత్నాం, ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్ వంటి దేశాల పరిశోధనా రంగ ప్రగతికి తోడ్పాటునిచ్చారు. చైనా నెలకొల్పిన వ్యవసాయ వ్యవస్థ ప్రత్యేకతను గుర్తించారు. స్వామినాథన్‌ను అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. అలానే, అనేక సంస్థలు, వ్యక్తులు పురస్కాలిచ్చారు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి ద్వారా ఆయన మొదటి 'ప్రపంచ ఆహార పురస్కారం' పొందటం విశేషం. మరణానంతరం భారత రత్న కూడా ఇచ్చారు. భారతదేశం హరిత విప్లవ వరవడిలో నష్టపోయిన, స్థానిక చిరుధాన్య పంటల అభివృద్ధికి తన సంస్థ ద్వారా కృషి సల్పారు. అలానే వ్యవసాయ అనుబంధ వృత్తిగా ఉన్న మత్స్యకారులు అభివృద్ధికి తగిన పథకాలను రూపొందించి దక్షిణ భారతదేశ తీర ప్రాంతంలో పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలు నిర్వహించారు. మడ అడవుల్ని రక్షించి జలజీవాల మనుగడను కాపాడే పథకాలను అమలు చేశారు. ఆహార భద్రత పథకాల అమలు విషయంలో ప్రభుత్వాల ఆచరణ అంశాలను విశ్లేషించగల శాఖల్ని నిర్వహించారు. జీవిత చివరి దశలో జాతీయ రైతు కమిషన్ బాధ్యుడిగా, భారతదేశ రైతులకు తగిన సంస్కరణలను ముఖ్యంగా ఆదివాసీలకు, చిన్న సన్నకారు వృత్తిదారుల అభివృద్ధికి తగిన విధంగా సూచనలివ్వటం గర్వించదగిన విషయమని చెప్పుకొన్నారు. అఖిల భారత కిసాన్ సభ నాయకులతో కలిసి, తను ఆశించిన ప్రభుత్వాల వైఖరిలో రావాల్సిన మార్పుల్ని వ్యక్తపరిచారు. పరోక్షంగా భూసారం, పర్యావరణం కాపాడబడాలంటే, దున్నే వారికే భూమి, సాగునీటి వనరు ఉండాలని వివరించారు. పంట భూములు వ్యవసాయేతర రంగాలకు, సంస్థలకు మరల్చకూడదని సూచించారు. వ్యవసాయ రక్షణకు ప్రత్యేక వ్యవసాయ మండళ్లను రూపొందించాలని సూచించారు. ఇవన్నీ ఎంతో విలువైన సమాచార భాండాగారంగా గుర్తించి అమలు చేయాలి. దేశీయ వ్యవసాయాన్ని పరుగులు పెట్టించి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, ప్రజలకు ఆహారధాన్యాలను అందించడమే స్వామినాథన్‌కు మనమిచ్చే నిజమైనా నివాళి అని గుర్తించాలి.

## మనమూ తగ్గేదేలే అనాల్సిందే

**- అమెరికా దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించాల్సిందే**

**- కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వెల్లడి**



**న్యూఢిల్లీ,ఆగస్ట్7( వెలుతురు):**

భారత్‌పై ట్రంప్ 50 శాతం సుంకం విధించారు. ఆగస్టు 27 నుంచి కొత్త టారిఫ్ అమల్లోకి రానుంది. కొత్త టారిఫ్ కారణంగా పలు రంగాలు ఘోరంగా దెబ్బతినే సూచనలు కనిపిస్తున్నాయి. మొట్టమొదటిగా వస్త్రాలు, ఆటో రంగం, సముద్ర ఫుడ్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌పై కాంగ్రెస్ ఎంపీ శశథరూర్ స్పందించారు. ట్రంప్ విధించిన సుంకాలకు భారత్ కూడా ప్రతీకారం తీర్చుకోవాలని సూచించారు. అమెరికాతో చర్చలు ఫలించకపోతే అమెరికా దిగుమతులపై కూడా 50 శాతం సుంకాలు విధించాలని.. అప్పుడే ట్రంప్ దిగొస్తారని పేర్కొన్నారు. అయినా మనపై ట్రంప్ ఎందుకు అంత కోపంగా ఉన్నారో తెలియడం లేదన్నారు. చైనాకు 90 రోజులు గడువు ఇచ్చారని.. మనకు మాత్రం 21 రోజులు మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు. మనం కూడా 50 శాతం సుంకం విధిస్తేనే దారిలోకి వస్తారని పేర్కొన్నారు. భారతదేశం ప్రస్తుతం అమెరికా దిగుమతులపై 17 శాతం సుంకాలను విధిస్తోందని.. దానిని 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. మీరు చేస్తే.. మేము చేస్తామన్న ధోరణిలో బెదిరించాలన్నారు. రష్యా దగ్గర చమురు తక్కువగా దొరుకుతుంది కాబట్టే భారత్ కొనుగోలు చేస్తుందని చెప్పుకొచ్చారు. ఏ దేశమైనా అదే పని చేస్తుందన్నారు. ఏ ప్రభుత్వమైనా అన్నదాతలకు నష్టం కలిగించే చర్యలకు పూనుకో కూడదని శశిథరూర్ సూచించారు. భారత్‌పై ట్రంప్ తొలుత 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధం పెట్టు-కున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు- ట్రంప్ హెచ్చరించారు. ఆగస్టు 27 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. అయితే దీన్ని అన్యాయంగా విదేశాంగ శాఖ పేర్కొంది. ఇదిలా ఉంటే అమెరికా బృందం ఈనెలలో భారత్‌లో పర్యటించనుంది. అప్పుడైనా అమెరికాలో మార్పు వస్తుందేమో చూడాలి.

## పులవెందుల రౌడీయిజం పెరిగింది

**- తిరుపతి ఘటనపైచర్యలకు మంత్రి అనగాని ఆదేశం**

**అమావతి,ఆగస్ట్7( వెలుతురు):**



పులివెందుల ప్రజలు రౌడీయిజం మాకు వద్దని కూటమి ప్రభుత్వం వైపు నడుస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ప్రశాంతమైన తిరుపతిలో రౌడీయిజం చేయడం కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని ఆదేశించామన్నారు. బైక్ అద్దెకు తీసుకుని డబ్బులు ఇవ్వలేదని వైసీపీ నేతలు పవన్ అనే యువకుడిని దారుణంగా కొట్టారు.. గతంలో కూడా డాక్టర్ సుధాకర్, దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేశారు అని ఆరోపించారు. దాడి చేసినా వైసీపీ నేతలు అనిల్ రెడ్డి, జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఇంట్లో దాకున్నారు.. భూమన ఇంట్లో ఉంటే వారిని పోలీసులు అరెస్టు చేశారు అని మంత్రి అనగాని పేర్కొన్నారు. అయితే, దళితులపై వైసీపీ నేతల దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని అనగాని సత్యప్రసాద్ తెలిపారు. భూమన అనుచరులు ప్రజలపై దాడులు చేస్తున్నారు.. ఒక దళిత యువకుడ్ని బంధించి కొట్టారు.. పవన్ ఏం అయ్యాడో.. ఎక్కడ ఉన్నాడో తెలియని పరిస్థితి ఏర్పడింది.. పవన్ ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు అని చెప్పుకొచ్చాడు.

## బీసీలను మోసం చేసిన రెండు జాతీయ పార్టీలపై

# మరో స్వాతంత్ర పోరాటం తప్పదా?




భారతదేశ స్వాతంత్ర ఉద్యమం అనేక వర్ణాల, కులాల, ప్రాంతాల ప్రజల త్యాగాల సమాహారం. అయితే ఇందులో బీసీలు (వెనుకబడిన తరగతులు) పోషించిన పాత్రను చరిత్ర అణచివేసిన విధానం దురదృష్టకరం. బ్రాహ్మణులు, క్షత్రియులు, మధ్య తరగతి శ్రేణులు చేసే పోరాటాలు మాత్రమే చరిత్ర పాఠ్యపుస్తకాలలో చోటు చేసుకుంటే, బీసీలు చేసిన త్యాగాలు, పోరాటాలు నిలిపివేయబడ్డాయి. బీసీలు స్వాతంత్ర ఉద్యమంలో శారీరకంగా, ఆర్థికంగా, సామాజికంగా అనేక భాదలు అనుభవించారు. ఉద్యమాల్లో పాల్గొని బ్రిటీష్ పోలీసుల చేత హింసకు గురైన వారిలో ఎంతో మంది బీసీలే. గ్రామీణ ప్రాంతాల్లో బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాట్లలో బీసీ రైతులు, అనేక కులాలు అ ఆ కులాలువారీ గా పనిచేసే ప్రజలు ముందుండేవారు. వారు పన్నుల భారం, జమీనుదారుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. అయితే వీరి పేర్లు చరిత్రలో లేకుండానే పోయాయి.డా. బి.ఆర్. అంబేద్కర్ లాంటి మహానుభావులు బీసీలకు రాజకీయ హక్కుల కోసం పోరాడినా, స్వాతంత్ర పోరాటంలో గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అనుసరించిన విధానాలు బీసీల హక్కుల్ని నిర్లక్ష్యం చేశాయి. అంబేద్కర్‌ను కాంగ్రెస్ మద్దతివ్వకపోవడం, వేరే దళిత మైనారిటీ ప్రతినిధిగా చూపించేందుకు యత్నించడం ఈ దిశగా సంకేతాలే. అలా అంబేద్కర్‌ను అంగీకరించని మూడవ శక్తుల వలన బీసీలు రాజకీయంగా అణచివేయబడ్డారు.బీసీలు దేశానికి శ్రమజీవులుగా ఉండటంతో పాటు ఉద్యమ సమయంలో ఆర్థికంగా, సామాజికంగా పోరాడినవారు. త్యాగభూమిలో వారి రక్తం ఒలకబోసినా, స్వాతంత్రానంతర రాజకీయం వారిని పట్టించుకోలేదు. రాజ్యాంగంలో ప్రస్తావించిన సామాజిక న్యాయం బీసీలకు పూర్తి స్థాయిలో అందకపోవడం, వారి చరిత్రను పాఠ్యపుస్తకాల నుండి తొలగించడమే కాకుండా, ఉద్యమంలో చేసిన త్యాగాలపై శోధన కూడా జరగకపోవడం అన్యాయం.

ఇంకా ముఖ్యంగా, స్వాతంత్రం అనంతరం ఏర్పడిన పాలక శ్రేణులు బీసీలను ఓటుబ్యాంకులుగా మాత్రమే చూశాయి. వారి చరిత్రను బహిరంగపరచడంలో నిర్లక్ష్యం చూపడం వల్ల బీసీ తరాలకి స్ఫూర్తి కలిగించే ఉదాహరణలు కరువయ్యాయి. పాఠ్యపుస్తకాలు, సినిమా, రాజకీయ ప్రసంగాలలో బీసీల పాత్ర ప్రస్తావించకపోవడం వల్ల యువతకి అసలైన చరిత్ర తెలియకుండా పోయింది. సంక్షేపంగా చెప్పాలంటే, బీసీలు స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించినా, వారి చరిత్రను గుర్తించకపోవడం అనేది ఒక సామాజిక అణచివేత. ఇప్పుడు అవసరం – చరిత్రని తిరగరాయాలి. బీసీల త్యాగాలు, ఉద్యమాలు, నాయకుల కథలు వెలుగులోకి తెచ్చి, వారికి న్యాయం జరగేలా చేయాలి. అప్పుడే "ప్రజాస్వామ్యం" అనే పదానికి అర్థం పూర్తవుతుంది.

### ఇక అసలు విషయానికి వద్దాం:

దేశానికి స్వాతంత్రం వచ్చిన 75 సంవత్సరాలు దాటినా, బీసీలకు న్యాయం మాత్రం ఇంకా కనిపించలేదు. ఓట్ల రాజకీయానికి బలైపోయిన బీసీలు ౨ అసలైన రాజకీయ, ఆర్థిక, సామాజిక శక్తిని సాధించకుండా తరతరాలుగా వెనుకబాటులోనే ఉన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ ప్రమాణాలు కేవలం పుస్తకాలకే పరిమితమయ్యాయి. రాజకీయాల్లో బీసీలను ఉపయోగించుకున్న కాంగ్రెస్, బీజేపీ లాంటి జాతీయ పార్టీలు బీసీల అభివృద్ధికి గుండెచప్పుడు లేని విధానాలనే అమలు చేశాయి. ఇప్పుడు సమయం వచ్చింది – మరో హక్కుల స్వాతంత్ర పోరాటానికి.ఒకప్పుడు "పట్టాదారు రాజ్యాంగానికి" బదులుగా "ప్రజల రాజ్యాంగం" కోసం పోరాడిన నేతలతో ప్రారంభమైన కాంగ్రెస్, ఆ తర్వాత అధికారంలోకి వచ్చాక మాత్రం వెనుకబడిన తరగతులపై గౌరవం చూపకపోయింది. బీసీలను పెన్షన్ అధికారంగా కాకుండా ఓటర్ల గుంపుగా చూసిన కాంగ్రెస్,మండల్ కమిషన్ (1979) ఇచ్చిన నివేదికను సమర్థంగా అమలు చేయకపోవడం,

నెహ్రూ, ఇందిరాగాంధీ కాలంలో రెజర్వేషన్లపై అస్పష్టత ఉండటం,బీసీ నేతలకు అధికారం ఇవ్వకుండా కేవలం "ఉపనేతలుగా" మిగిలించటం,

గ్రామ, జిల్లా స్థాయిలో బీసీలతో పని చేయించి, పై స్థాయిలో వారిని పట్టించుకోకపోవడం ఇవన్నీ ఈ పార్టీ చేసిన అన్యాయాలు. ఉదాహరణకు, దేశంలో బీసీలు 50% పైగా ఉన్నా కాంగ్రెస్ ప్రధానంగా దళిత, మైనారిటీ ఓట్లను టార్గెట్ చేయడం కనిపించింది.

బీజేపీ సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ అనే నినాదం చెప్పినా, ఆచరణలో అది అధికార వర్గాల దయా ధర్మంగా మారిపోయింది. బీసీల సమస్యలు, గోడులు ౨ రాజకీయ ప్రబంధంలో ఉన్నట్టే ఉన్నాయి కానీ ప్రభుత్వ చర్యల్లో మాత్రం కనిపించలేదు.బీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా ఇచ్చినా, దాన్ని బలహీనంగా నడిపారు.కుల గణన (Caste Census) చేయకపోవడం వల్ల బీసీల వాస్తవ శాతం ఇంకా తెలియదు.కేంద్ర ప్రభుత్వ పెద్ద పదవుల్లో బీసీ మంత్రులు తక్కువే, తేలికపాటి శాఖలే!జాతీయ స్థాయిలో బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లలో కోతలు రావడం.మత రాజకీయాలకు బీసీ ముఖాలు వాడుకోవడం.అంతేకాదు, బీజేపీ భద్రత, మతం, దేశభక్తి అనే నినాదాల వెనుక బీసీల అసలు సమస్యలు పక్కకు తోసేసింది.గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉండే బీసీలు వ్యవసాయ భూమిలేక మజూరి జీవనానికి పరిమితం.ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కాగితం మీదే. ప్రైవేట్ రంగంలో ప్రాతినిధ్యం నామమాత్రమే.ఉన్నత విద్యలో ప్రవేశాలు తక్కువగా ఉండటం, డాక్టర్లు, ఇంజినీర్లు, సివిల్ సర్వీసుల్లో సంఖ్య చాలా తక్కువగా ఉండటం నిజమైన సామాజిక వెనుకబాటుదనం.ఒకవేళ ఎంపీలు, ఎమ్మెల్యేలుగా ఎన్నికైనా, వారిని కేవలం "డికొరేషన్ పీసుల" లాగా వాడడం అందరికీ తెలిసిందే. కీలక నిర్ణయాల్లో వారికి పాత్ర ఉండదు. ముఖ్యమంత్రులుగా బీసీలను ఎన్నుకోవడం అరుదు. పెద్ద జాతీయ పార్టీలలో రాష్ట్రాధ్యక్షులు, కేంద్ర నాయకత్వంలో బీసీల ప్రాతినిధ్యం అత్యల్పం. బీసీలకు న్యాయం చేయాలంటే ముందు వారి గణాంకాలు తెలియాలి. కానీ కాంగ్రెస్, బీజేపీ రెండూ దీనిని తేల్చకుండా వాయిదా వేస్తూనే ఉన్నాయి.2021 జనగణనలో కుల గణనను కాకుండా మత గణాంకాలకే ప్రాధాన్యత ఇచ్చారు.

బహుజన వర్గాల బలాన్ని గణితంగా చాటకూడదనే భయంతో కుల గణనను ఎప్పటికీ తాపీగా చూస్తున్నారు.బీసీలు ఇక తమ సమస్యలకు తామే పరిష్కారాలు కనిపెట్టాలి. ఇతర వర్గాల కరుణా ప్రసాదానికి ఎదురు చూసే రోజులు పోయాయి.

దేశవ్యాప్తంగా బీసీ సంఘాలు, యువత సంఘటితంగా పనిచేయాలి.కొత్త రాజకీయ వేదికలు, పార్టీలు రావాలి."వారు న్యాయం చేస్తారు" అనే మానసికత్వాన్ని చెరిపేయాలి.రాజకీయ వ్యవస్థలో అసలైన హక్కును సాధించాలి.ఈ దేశం స్వాతంత్రం పొందింది 1947లో. కానీ బీసీలు రాజకీయ స్వాతంత్రం, ఆర్థిక స్వయం నియంత్రణ, సామాజిక గౌరవం కోసం ఇంకా పోరాడుతూనే ఉన్నారు. ఇది రెండో స్వాతంత్ర పోరాటం కావాలి – న్యాయానికి, సమానత్వానికి, ప్రాతినిధ్యానికి. బీసీలకు 52% ప్రాతినిధ్యం – ఇది న్యాయం.

కుల గణన – ఇది మౌలిక హక్కు.విద్య, ఉపాధిలో న్యాయం – ఇది రాజ్యాంగ వాగ్దానం.పాలనలో హక్కు కల్పించాలి – ఇది సమాజానికి ఆవశ్యకం.బీసీలను వాడుకుంటున్న రెండు జాతీయ పార్టీలు ౨ కాంగ్రెస్, బీజేపీ ౨ ఇకపై బీసీ ఓట్లను యథేచ్ఛగా వాడుకునే రోజులు పోవాలి. బీసీలలో చైతన్యం వస్తే దేశం నిజంగా ప్రజాస్వామ్యంగా మారుతుంది. లేకపోతే... మరో వందేళ్లు అయినా న్యాయం దక్కదు.అందుకే నిర్ణయం తీసుకోవాలి, ఇంకెప్పటి వరకు మోసపోతాం? ఇంకెంతకాలం నాటక రాజకీయాలకు బలి అవ్వాలి? హక్కుల కోసం, గౌరవం కోసం, భవిష్యత్తు కోసం... ఇప్పుడు ఒక్కటిగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది .



మన్నారం నాగరాజు

# ఆంధ్రప్రదేశ్ లో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- ఇది అప్రజాస్వామికమైన చర్య దాడికి పాల్పడిన వారికి కఠినంగా శిక్షించాలని బీసీ నేత జాజుల లింగంగౌడ్ డిమాండ్**



హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 07: ఇప్పుడిప్పుడే రాజకీయంగాఆర్థికంగా ఎదుగుతున్న బీసీలపై దాడి చేసి వారిని భయబ్రాంతులకు గురిచేస్తూ వారి ఎదుగుదలకు అడ్డుకట్ట వేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఏపీలో వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ గారిపైన బీటెక్ రవి అనుచరులు దాదాపుగా వందమంది పథకం ప్రకారం ఒక్కసారిగా రమేష్ యాదవ్ గారిపైన రాడ్లతో కత్తులతో వివిధ మారణాయుధాలతో విచక్షణా రహితంగా దాడికి పాల్పడి దాడి అనంతరం వాహనంపై పెట్రోల్ పోసి తగులబెట్టే ప్రయత్నం చేయగా అక్కడున్న గ్రామ ప్రజలు అప్రమత్తం అయ్యి దాడిచేసిన దుండగులను తరిమికొట్టారని అన్నారు. బీసీలపై దాడులు చేయడం అప్రజాస్వామ్యం అని ఈ దాడిని బీసీ సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నామని దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.

# జయేష్ రంజన్ తో జయభరత్ రెడ్డి

**- ప్రపంచ స్థాయి టెక్నాలజీ కేంద్రంగా హైదరాబాద్ : జయేష్ రంజన్**

**- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ను కలిసిన స్వతంత్ర సినీ దర్శకుడు జయభరత్ రెడ్డి**



హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 7: హైదరాబాద్ ప్రపంచస్థాయి టెక్నాలజీ కేంద్రంగా ఎదగడమే కాకుండా స్థానిక ఆవిష్కర్తలకు కూడా అద్భుత వేదికగా మారిందని తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు. "హైదరాబాద్ ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చిన ప్రయాణం %-% కృత్రిమ మేధస్సు (ఏఐ) పాత్ర" అనే అంశంపై స్వతంత్ర సినీ దర్శకుడు దోనూరు జయభరత్ రెడ్డి తెలంగాణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తో చర్చించారు. టి-హబ్‌లో జరిగిన ఈ సమావేశంలో హైదరాబాద్‌లో స్టార్టప్‌లు, టెక్నాలజీ రంగం, కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యాపారాలు ఎలా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి అనే విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ, " ఏఐ ద్వారా ఆరోగ్యం, పాలన, సృజనాత్మక రంగాల వరకు విస్తరించే అభివృద్ధి సాధించాలనేది మా లక్ష్యం" అన్నారు. సినీ దర్శకుడు జయభరత్ రెడ్డి మాట్లాడుతూ, "హైదరాబాద్ ఒక టెక్ సిటీ మాత్రమే కాదు, సాంస్కృతికంగా కూడా సృజనాత్మకతతో నిండి ఉన్న నగరం. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆ అంశాన్ని ప్రపంచానికి చూపించాలనుకుంటున్నాం" అన్నారు. ఈ చర్చ నగరాన్ని ప్రపంచస్థాయి ఇన్నోవేషన్ హబ్‌గా నిలబెట్టడంలో విధానకర్తలు, సృజనాత్మక రంగాల మధ్య భాగస్వామ్యానికి నాంది పలికింది.

# డివిజన్ లో బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో రాఖీ పండుగను నిర్వహించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్





హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 07: గురువారం రోజున హిమాయత్ నగర్ డివిజన్లో ఉన్న బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో రాఖీ పండుగను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ విచ్చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారిస్ కార్మికులకు రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి అంజలి మరియు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త యుఎస్ కాన్సుల్ జనరల్‌గా లారా విలియమ్స్

**- హైదరాబాద్‌లో పనిచేయడం అదృష్టమని వ్యాఖ్య**

హైదరాబాద్,ఆగస్ట్7( వెలుతురు): హైదరాబాద్‌లో కొత్త యుఎస్ కాన్సుల్ జనరల్‌గా లారా విలియమ్స్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో యుఎస్ కాన్సుల్ జనరల్‌గా పనిచేసే అవకాశం రావడం తనకు ఎంతో గర్వకారణమన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా అంతటా యుఎస్-ఇండియా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి తాను ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. భారత్, అమెరికా మధ్య దౌత్య సంబంధాలను మెరుగుపర్చడానికి తాను ప్రాధాన్యమిస్తానని స్పష్టం చేశారు. ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు తాను కట్టుబడి ఉన్నానన్నారు. హైదరాబాద్‌ను గొప్ప ప్రాంతంగా అభివర్ణించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ స్థానంలో లారా విలియమ్స్ వచ్చారు. ఆమె గతంలో యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్‌లో ఎంటర్‌ప్రైజ్ సర్వీసెస్‌కు డిప్యూటీ- చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్‌గా పనిచేశారు. వాషింగ్టన్‌లోని దౌత్యవేత్తలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న రాయబార కార్యాలయాలను అనుసంధానించే సమాచార సాంకేతిక వేదికల సూట్‌ను నిర్వహించారు. తన కెరీర్ మొత్తంలో సున్నితమైన డేటాను భద్రపరచడం, ప్రజా దౌత్యాన్ని విస్తృతం చేయడానికి వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వంటి విధులు చేపట్టారు. నికోసియా, అల్జీర్స్, రోమ్, మెక్సికో నగరాల్లోని అమెరికా రాయబార కార్యాలయాలలో విధులు నిర్వర్తించారు. వాషింగ్టన్, డి.సి.లోని విదేశాంగ శాఖ ప్రధాన కార్యాలయంలో సైతం డిప÷-లొమాటిక్ టెక్నాలజీ బ్యూరో, సెక్రటరీ ఆపరేషన్స్ సెంటర్, రిక్రూట్‌మెంట్ ఆఫీస్, ఫారిన్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్ స్కూల్ ఆఫ్ అ÷-లపైడ్ ఇన్ఫర్మేషన్ -టె-క్నాలజీ, సైబర్‌స్పేస్, డిజిటల్ పాలసీ బ్యూరో, సెంటర్ ఫర్ అనలిటిక్స్ వంటి పదవులతో సహా విభిన్న పోర్ట్‌ఫోలియోలను నిర్వహించారు.

# హైదరాబాద్‌లో వర్ష బీభత్సం

**- భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయం**

**- అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశం**

హైదరాబాద,ఆగస్ట్7( వెలుతురు): హైదరాబాద్ నగరంలో పెనుగాలులతో కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, హిమాయత్‌నగర్, లక్డీకపూల్, నాంపల్లి సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పంజాగుట్ట, ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట్, మాదపూర్, కొండాపూర్, బయోడైవర్సిటీ-, ఐకియా సెంటర్, ఏఎంబీ, ఇనార్బిల్ మాల్, కొండాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, హైటెక్‌సిటీలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.. వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వచ్చే 2 రోజులపాటు- రాష్ట్రంలో విస్తారమైన వర్షాలు పడే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో పాటు- రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.



రానున్న రెండు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు భారీ వర్ష సూచన ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. జీహెచ్ఎంసీతో పాటు- పోలీస్, ట్రాఫిక్, హైడ్రా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని.. లోతట్టు- ప్రాంతాల్లో తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. సిటీ-లో ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని.. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.




# జిల్లాలో జాతీయ నులి పురుగుల దినోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి

**- అధికారులందరూ సమన్వయంతో కలిసి పని చేయాలి**

**- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి.**




హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 07: జిల్లాలో జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అనుబంధ శాఖల అధికారులను సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం నిర్వహణ సందర్భంగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రాధాన్యతా క్రమంలో ముందుగా కార్యక్రమం యొక్క ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అలాగే అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, మదర్సాలు, జూనియర్ కళాశాలలలో ఈనెల 11 నుండి 18 వరకు జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమాన్ని అనుబంధ శాఖల అధికారులు 1-19 సంవత్సరాల పిల్లలకు టాబ్లెట్స్ తప్పక అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. పిల్లలలో అనేమియా, ( రక్తహీనత ), పోషకాహార లోపం, కడుపునొప్పి అలాగే డయేరియా సమస్యలు తరచుగా వస్తూ ఉంటాయని ఆమె అన్నారు. ఒకటి నుండి రెండు సంవత్సరాల్లో పిల్లలకు సగం మాత్ర, రెండు నుండి మూడు సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర అలాగే 3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర అందించాలని తెలిపారు. ఇంకా మాత్రలు తీసుకొని పిల్లలు ఉంటే ప్రత్యేక దృష్టి పెట్టి నూరు శాతం అందే విధంగా చూడాలని అన్నారు. ముందుగానే ప్రైవేట్ పాఠశాలలకు కార్యక్రమం నిర్వహణ సందర్భంగా సమాచారం అందించాలని, అలాగే టాబ్లెట్స్ వలన ఎలాంటి హాని ఉండదని కొన్ని ప్రాంతాలలో పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డి ఎం ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటి, ఆర్ రోహిణి, డి ఐ ఓ డాక్టర్ శ్రీధర్, సంక్షేమ



అధికారులు, డిప్యూటీ డిఈఓ లు, పలు విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పర్యాటక రంగం అభివృద్ధి

**- షూటింగ్‌లకు అనుగుణంగా ఆకర్షించేలా చర్యలు**

**- జయేశ్ రంజర్ అధ్యక్షతన ప్రత్యేక భేటీలో నిర్ణయం**

హైదరాబాద్,ఆగస్ట్7( వెలుతురు): సినిమా షూటింగ్‌లకు తెలంగాణను అత్యంత స్నేహపూర్వక, తక్కువ పెట్టుబడులతో అత్యంత లాభదాయకమైన గమ్యస్థానంగా మార్చే అవకాశాలపై అధికారుల స్థాయిలో చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రోత్సహించడానికి నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, యువజనాభివృద్ధి, పర్యాటక , సంస్కృతిక, శాఖ, ముఖ్యమంత్రి కార్యాలయంలోని పరిశ్రమలు, పెట్టుబడుల సెల్ సిఇఒ జయేష్ రంజన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశం జరిగింది. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు- ప్రోత్సహించడానికి నేడు స్టేక్ హోల్డర్ల సమావేశం నిర్వహించారు. ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికల ద్వారా తెలంగాణను ప్రధాన పర్యాటక కేంద్రంగా మార్చడంపై దృష్టి సారించేందుకు గాను ఈ సమావేశం తాజ్‌కృష్ణలో నిర్వహించారు. మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్స్ లు, ఎగ్జిబిషన్‌లు ఈవెంట్ వేదికలు, ట్రావెల్, హాస్పిటాలిటీ-, ఏవియేషన్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగాల నుండి దాదాపు 40 మంది కీలక స్టేక్ హోల్డర్లు, పరిశ్రమ ల ప్రతినిధులు సమావేశమై రాష్ట్ర ర్యాటక ప్రొఫైల్ అభివృద్ధికి సమగ్ర రోడ్‌మ్యాప్‌పై చర్చించారు. పరిశ్రమ స్టేక్హో హోల్డర్లతో పాటు-, ఈ సమావేశంలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి శ్రీమతి స్నేహజ , వల్లూరు క్రాంతి, సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంకలు కూడా పాల్గొన్నారు. ఈ అంశంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ఆగస్టు చివరి నాటికి లేదా ప్రపంచ పర్యాటక దినోత్సవం నాటికి ప్రకటించ జరుగుతుందని జయేష్ రంజన్ ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు గారితో కలిసి ఫిల్మ్ టూరిజం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం హాస్పిటాలిటీ- మేనేజ్‌మెంట్ గచ్చిబౌలి కు సంబంధించి స్టేక్ హోల్డర్ల సమావేశాన్ని కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఫిల్మ్ స్టూడియోలు, సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్, ఫారెస్ట్, ఎండోమెంట్స్ ,హెరిటేజ్ తెలంగాణ వంటి ప్రభుత్వ విభాగాల నుండి దాదాపు ఇరవై మంది ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశం నుండి మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉన్న ఉత్తమ పాలసీలపై చర్చించారు. సింగిల్ విండో వ్యవస్థలో అన్ని సినిమా షూటింగ్ అవసరాల కోసం

# చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

**- చేనేత ఉపాధి మాత్రమే కాదు...వారసత్వ కళ**

**- పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్రప్రదర్శనను ప్రారంభించిన తుమ్మల**



హైదరాబాద్,ఆగస్ట్7( వెలుతురు): చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, అదేవిధంగా జియో ట్యాగింగ్ లో కూడా మనమే ముందున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదు అని, భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇది తరతరాలుగా వారసత్వంగా అందిన హస్తకళ. ఈ కళను పరిరక్షించడం బాధ్యత మనందరి మీద ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, వస్త్రాన్నిచ్చే నేతన్నకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన చేనేత ప్దర్శన కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ చేనేత పురస్కారానికి ఎంపికైన చేనేత కళాకారులకు ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించిందని, గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్దిపేట గొల్లభామ, వరంగల్ దర్రిస్, కరీంనగర్ బెడ్‌షీట్లు- వంటి ఉత్పత్తులు అంతర్జాతీయంగా పేరుగాంచాయని పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలనే ఆదేశాలు ఇచ్చినట్టు- తెలిపారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తూ చేనేత కళను కొత్త తరం వరకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా త్రిలింగ పట్టు- చీరలను,లోగోను మంత్రి ఆవిష్కరించారు.

చేనేత కార్మికులకు ఏ సమస్య వచ్చిన మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రిగారు హామీ ఇచ్చారు. చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 పైగా స్టాల్స్ ను మంత్రి ప్రారంభించి, వారు తయారుచేసిన చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ముఖ్యంగా జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు-చేసిన స్టాల్లోని వస్త్రాలను మంత్రి ప్రత్యేకంగా పరిశీలించి అభినందించారు. అంతేకాకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు ఎన్నికైన వారు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించిన ఆయన, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. అంతరించిన పోతున్న చేనేత కళలన్నింటికి పునర్వైభవం తెచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. అందులో భాగంగా రెండు సంవత్సరాల కాల వ్యవధితో నేతన్న పొదుపు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. మరణించిన చేనేత కుటుంబానికి అండగా ఉండేలా నేతన్నకు భద్రత పథకం ద్వారా మరణించిన కుటుంబ నామినికి 5 లక్షలు అందజేస్తున్నామన్నారు. మార్చి నెలలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా చేనేత రుణమాఫీ కోసం 33 కోట్లు- విడుదల చేశామన్నారు. చేనేత కార్మికులకు సంవత్సరానికి 18 వేలు, అనుబంధ కార్మికులకు 6 వేలు వచ్చేలా నేతన్న భరోసా పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ని ప్రారంభించి, 120 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అభివృద్ధి సంక్షేమం

- ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ నేతలు.



**ఇనుగుర్తి వెలుతురు ఆగస్టు 7:**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి,ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని ఆ పార్టీ జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్,చిన్నాల కట్టయ్య యాదవ్,రావుల మల్లేశం గౌడ్,కదిర జగన్ గౌడ్,మామిడి జనార్ధన్,గంజి శ్రీనివాస్ రెడ్డి,ఇస్లావత్ చందు తదితరులు అన్నారు.మండల కేంద్రం ఇనుగుర్తి లో 13 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు బేస్మెంట్ లెవెల్ రూ.1 లక్ష చొప్పున బిల్లులు వచ్చిన సందర్భం పురస్కరించుకొని ఆ పార్టీ ఇనుగుర్తి అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి అధ్యక్షతన గురువారం ప్రెస్ మీట్ నిర్వహించారు.నేతలు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచితపస్ ప్రయాణం,వంటగ్యాస్,రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం,రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజల బాగు కోసం పరితపిస్తోందన్నారు. బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు జీర్ణించుకోలేక విమర్శలకు దిగుతున్నాయని ధ్వజమెత్తారు.కార్యక్రమంలో నాయకులు ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మురళి,సతీష్ చారి,కొయ్యడి యాకాంతం గౌడ్, ప్రశాంత్,సూర్య, సలీం రామ్,రెడ్డి ప్రభాకర్,ప్రశాంత్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రావిరాల,ఆర్.కె పల్లి లో.. ఎన్.డి.ఆర్.ఎఫ్'టీం' పర్యటన.






**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 7:**
మానుకోట జిల్లా నెల్లికుదురు మండలానికి చెందిన గతంలో వరద ప్రభా ప్రభావానికి గురైన గ్రామాలైన రావిరాల,రాజుల కొత్తపల్లి గ్రామాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందం గురువారం స్థానిక తహసిల్దార్ చంద నరేష్, స్పెషలాఫీసర్ మరియన్న లతో కలిసి పర్యటించారు.రావిరాలలో లో లెవెల్ కాజ్వే,రాజుల కొత్తపల్లి దారిపై కాజ్వేను పరిశీలించారు.ప్రమాద స్థాయిని అంచనా వేసి, భవిష్యత్తులో తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు.తదనంతరం, నెల్లికుదురు గ్రామ రైతు వేదిక లో గ్రామస్తులకు విపత్తులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరదలు, భూకంపాలు, అగ్నిప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో ఎలా స్పందించాలి, అపాయాన్ని ఎలా నివారించాలి అనే విషయాలపై అవగాహన ప్రాక్టికల్ గా అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తక్షణ చర్యలు తదితర అంశాలపై ఎన్డీఎఫ్ టీం పలు సూచనలు చేసింది.కార్యక్రమంలో ఎంపీ ఓ పద్మ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ తో కాంగ్రెస్ నాయకుల భేటి



**ఇనుగుర్తి వెలుతురు ఆగస్టు 7:**
మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలానికి ఇటీవల తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన టి.తరంగిణి తో చిన్న ముప్పారానికి చెందిన మాజీ ఎంపీటీసీ కదిర జగన్ గౌడ్,లక్ష్మీపురం గ్రామ పార్టీ అధ్యక్షులు ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి లు గురువారం మర్యాదపూర్వక భేటీ అయ్యారు.ఈ సందర్భంగా వారు ఆమెను శాలువాతో సన్మానించారు. తమ గ్రామాల తోపాటు మండలంలోని వివిధ గ్రామాల సమస్యలు తాసిల్దార్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు.

## సీఎంను కలిసిన కాంగ్రెస్ మండలాధ్యక్షులు.



**నెల్లికుదురు / ఇనుగుర్తి వెలుతురు ఆగస్టు 7:**
మానుకోట జిల్లా నెల్లికుదురు,ఇనుగుర్తి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,కూరెల్లి సతీష్ లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను ఎంపీ బలరాం నాయక్ తో కలిసి న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ వద్ద గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారితోపాటు ఇనుగుర్తికి చెందిన ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము తదితరులు ఉన్నారు.

# జిల్లాలో డిమాండ్ కు సరిపడా"యూరియ"ఉంది.

- ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టెప్పా.
- ఎంపీడీవో,తహసిల్దార్ ఆఫీస్ లు సందర్శన..
- పీహెచ్సీ,గురుకులం ఫర్టిలైజర్ షాప్ విజిట్.

**ఇనుగుర్తి వెలుతురు ఆగస్టు 7:**
మానుకోట జిల్లాలో రైతుల డిమాండ్కు అనుగుణంగా యూరియా డిఎపి తదితర ఎరువుల నిలువలు ఉన్నాయని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టెప్పొ అన్నారు.మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని పీహెచ్సీ,ఎంపీడీవో,తహసిల్దార్ సులో ఆఫీస్ లు, ఫర్టిలైజర్ షాప్,బాలికల గురుకులం ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిషన్ నాయక్ అగ్రిమాల్ సీడ్స్



స్టాక్స్ పరిశీలించారు. నాణ్యమైన విత్తనాలు అంచాలని, రైతుల వివరాలు సేకరించి ఆన్లైన్లో మాత్రమే ఫర్టిలైజర్స్ ను





అమ్మాలన్నారు.వ్యవసాయ అధికారులు టాస్క్ ఫోర్స్ సిబ్బంది నిత్యం విసిట్ చేయాలన్నారు.పీహెచ్సీ లో.. సిబ్బంది హాజరు,మందుల స్టాక్ చూశారు.సబ్ సెంటర్ల వారీగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని, అందుబాటులో వైద్యులు ఉండాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని,రానున్న రోజుల్లో నిర్వహించే నూలు పురుగు దినోత్సవం, బోదకాలు నివారణ కార్యక్రమం మందుల పంపిణీ షెడ్యూల్ ప్రకారం సంబంధిత సిబ్బందితో విజయవంతం చేయాలని ఆదేశించారు. ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయాల ను సందర్శించి భూభారతి పైల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల ఫైల్లు, పౌరులకు అందే సేవలో ఎలాంటి నిర్లక్ష్యం వహించ కూడదని వారికి సూచించిన ప్రకారం సేవలు అందించాలని ఆదేశించారు, బాలికల లంలో గురుకులంలో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, లపై దృష్టి పెట్టినందున, అందుకు అనుగుణంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నాణ్యమైన రుచికరమైన వేడి, వేడి ఆహారాన్ని అందించాలని, షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థినిల ఆరోగ్య, మానసిక స్థితిగతులను పరిశీలిస్తూ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంబంధిత అధికారులు, తహసిల్దార్ తరంగిణి, వివో హరిప్రసాద్,మెడికలా ఫీసర్ సురేష్ తదితరులు ఉన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత రాష్ట్ర అవార్డు అందుకున్న అవ్వారి రవీందర్

**చండూరు వెలుతురు ఆగస్టు 07:**
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత రాష్ట్రస్థాయి అవార్డును కొండాపురం గ్రామానికి చెందిన సీనియర్ చేనేత కార్మికుడు అవ్వారి రవీందర్ గురువారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో మహాత్మా గాంధీ రాట్నాన్ని ఆయుధంగా చేసుకుని మన దేశానికి స్వాతంత్రాన్ని సాధించి పెట్టారని ఈ సంగ్రామంలో భారత జాతి గౌరవ చిహ్నంగా ఖ్యాతి గడించిందన్నారు. ఇలాంటి గొప్ప చరిత్ర ఉన్న చేనేతను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద థ్రిఫ్ట్ ఫండ్, నేతన్న భీమా, నేతన్న భరోసా, రుణమాఫీ, ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ, పవర్లూమ్ పరిశ్రమకు 5 hp నుండి 25 hp పెంచడం వంటి



పథకాలు అమలు చేస్తూ చేనేత పరిశ్రమను, ఆదుకుంటున్నందుకు పద్మశాలి సమాజం తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు చేనేత వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి ప్రిన్సిపల్ సెక్రెటరీ హ్యాండ్లూమ్ టెక్స్టైల్ ఇండస్ట్రీస్ కామర్స్ శైలజ రామయ్య కు పద్మశాలి సమాజం తరఫున తెలిపారు

# ఎన్.ఎల్.ఎం టీం కేంద్ర పథకాలు పరిశీలన.



**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు7:**
మానుకోట జిల్లా నెల్లికుదురు మండలం మునిగల వీడు, బడి తండాల గ్రామపంచాయతీల పరిధిలోని సెంట్రల్ స్కీమ్స్ కు చెందిన పనులను గురువారం నేషనల్ లెవెల్ మానిటరింగ్(ఎన్ఎల్ఎం) టీం సందర్శించి పరిశీలించింది. అనంతరం జరిగిన గ్రామసభలో ఎన్ఎల్ఎం టీం లీడర్ సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ డా.జి.దంబరుద్ర కేంద్ర ప్రభుత్వ పథకాల కు చెందిన ఎన్ఆర్ఈజీఎస్,ఐకెపి, వ్యవసాయం, పెన్షన్స్, గ్రామపంచాయతీల లో అమలవుతున్న వివిధ పనులకు సంబంధించి ఆయా శాఖల అధికారులను ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి వివిధ పనులను విసిట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సింగారపు కుమార్, ఎన్. ఎల్. టీం సభ్యులు అశ్విన్ గోపాల్, , ఎపిఓ మాధవి ఆయా శాఖల ఉద్యోగులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పేరిట అలనాటి రోజులు గుర్తుకొస్తున్నాయి.

### నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 07**
రామన్నపేట పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ, ఈ విధంగా అన్నాడు. ఆకలిచావులు, యూరియా కోసం రైతులు చెప్పులు లైన్లో పెట్టిన ఇందిరమ్మ రాజ్యం తెలంగాణలో మళ్లీ రాజ్యమేలుతోంది.కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు రైతులను, మహిళలను,నిరుద్యోగులను మోసం చేశారు.ఎన్నికల తరువాత హామీలు అమలు చెయ్యలేక,చేతులెత్తేశారు.అన్నీ వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కింది. రాష్ట్ర ఆదాయమంతా ఆంధ్రా నాయకులకే దోచిపెడుతున్నారని ఆ పార్టీ ఎమ్మెల్యేనే చెప్పారు. రేవంత్ రెడ్డి కమిషన్ల కక్కుర్తితో రాష్ట్రం దివాలా తీసింది.చంద్రబాబు నాయుడు డైరెక్షన్ లోనే సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నాడు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ సర్కార్ బీసీలను నమ్మించి తడిగుడ్డతో గొంతు కోస్తున్నది.కావాలనే మొదటి నుంచి ఏదో ఒక తిరకాసు పెడుతు కాలయాపన చేస్తున్నారు. రిజర్వేషన్ల అమలుకు కీలకమైన కులగణన సర్వే మొదలు బిల్లులు, తాజా ఆర్డినెన్స్ వరకు ఉద్దేశపూర్వకంగా అన్నింటిని ఏదో ఒక వివాదంలో,పడవేస్తున్నది.బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం కాంగ్రెస్‌కు ఇష్టం లేకపోవడమే అందుకు కారణమని స్పష్టంగా తెలుస్తోంది.అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి వద్ద ఉండగానే ఇటీవల ఆర్డినెన్స్ తీసుకురాగా, ఇప్పుడు ఆ ఆర్డినెన్స్‌ను పక్కనపడేసి, రాజకీయ లబ్ధి కోసం



బిల్లుల ఆమోదం పేరిట లో ఢిల్లీ టూర్ డ్రామాకు తెరదీయడమే ప్రత్యక్ష తార్కాణం.కులగణన తప్పిదాలపై అధికార కాంగ్రెస్ పార్టీ నేతలే ప్రభుత్వాన్ని నిలదీశారంటేనే పరిస్థితిని అర్థం,చేసుకోవచ్చు.ప్రభుత్వం గవర్నర్ కు పంపిన ఆర్డినెన్స్ లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే ఉన్నాయి.మరి విద్య, ఉద్యోగాల్లో ఆర్డినెన్స్ కావాలని ఎందుకు పంపలేదు.బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానికసంస్థల ఎన్నికనిర్వహించాలి. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేష్. మాజీ ఎంపీపీ నీలం దయాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి సాల్వేర్ అశోక్, వే మవరం సుదీర్ బాబు, గొరిగే నరసింహ, పున్న వెంకటేష్, ఎండి అమీర్, మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య, జిల్లా నాయకులు బద్దల రమేష్, ఎస్.కె చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు మిరియాల మల్లేష్, బొడ్డు ఐలయ్య, కేస వీరస్వామి, ఆవుల నరేందర్, ఎడ్ల రామచంద్ర రెడ్డి, ఎండి అజాజ్, బొడ్డుపల్లి రాజు, లవణము ఉపేందర్, పులిపుల వీరస్వామి, ఎండి మోసబ్, నల్ల సైదులు బాలసాని రాజు, నోముల లింగస్వామి, కర్రి శీను, రేమిడాల వెంకన్న కుక్క సాయి, వంగాల బాబు, గట్ట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత దినోత్సవ సందర్భంగా కలెక్టర్ ఆధ్వర్యంలో సన్మానాలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 07**
జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ ఆధ్వర్యంలో చేనేత నాయకులు బోడ హనుమంతు ని. మరియు వనం సత్యనారాయణ ను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జౌళి శాఖ అధికారులు లక్ష్మి సిల్క్ సంఘం అధ్యక్షులు వనం సుధాకర్,నాయకులు భావన బుషి,వెంకటేశ్వర్లు రఘు,అంజయ్య,.శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

## మన జిల్లాకో పనికిమాలిన మంత్రి

- కొత్త ఘాటు వ్యాఖ్యలు

**మెదక్,ఆగస్ట్7( వెలుతురు):**
దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్‌లను ఉద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మెదక్ జిల్లాకి ఓ పనికి మాలిన మంత్రి ఉన్నాడని



సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంట్లో నుంచి బయటికి రాడని.. కమీషన్లు, పర్సెంటేజీల గురించి మాత్రమే పట్టించుకుంటాడని విమర్శించారు. జిల్లా మంత్రి ఒకరైతే.. జిల్లా మీద పెత్తనం చేలాయించేటాయన ఇంకో జిల్లావారు అంటూ మండిపడ్డారు. రైతు ధర్నాలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులపై ఫైర్ అయ్యారు. మన జిల్లా మంత్రి ఒకడైతే.. జిల్లా మీద పెత్తనం చేలాయించేటోడు ఇంకో జిల్లావాడు. వేరే జిల్లా వాడికి మన జిల్లా గురించి ఏం తెలుసు అంటూ వ్యాఖ్యానించారు.

## ప్రపంచ స్థాయి టెక్నాలజీ కేంద్రంగా హైదరాబాద్

- జయేష్ రంజన్

**ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ను కలిసిన స్వతంత్ర సినీ దర్శకుడు జయభరత్ రెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు 7**
హైదరాబాద్ ప్రపంచస్థాయి టెక్నాలజీ కేంద్రంగా ఎదగడమే కాకుండా స్థానిక ఆవిష్కర్తలకు కూడా అద్భుత వేదికగా మారిందని తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు. "హైదరాబాద్ ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చిన ప్రయాణం – కృత్రిమ మేధస్సు (ఏఐ) పాత్ర" అనే అంశంపై స్వతంత్ర సినీ దర్శకుడు దోనూరు జయభరత్ రెడ్డి తెలంగాణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తో చర్చించారు. టి–హబ్‌లో జరిగిన ఈ సమావేశంలో హైదరాబాద్‌లో స్టార్టప్‌లు, టెక్నాలజీ రంగం, కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యాపారాలు ఎలా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి అనే విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ, " ఏఐ ద్వారా ఆరోగ్యం, పాలన, సృజనాత్మక రంగాల వరకు విస్తరించే అభివృద్ధి సాధించాలనేది మా లక్ష్యం" అన్నారు. సినీ దర్శకుడు జయభరత్ రెడ్డి మాట్లాడుతూ, "హైదరాబాద్ ఒక టెక్ సిటీ మాత్రమే కాదు, సాంస్కృతికంగా కూడా సృజనాత్మకతతో నిండి ఉన్న నగరం. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆ అంశాన్ని ప్రపంచానికి చూపించాలనుకుంటున్నాం" అన్నారు. ఈ చర్చ నగరాన్ని ప్రపంచస్థాయి ఇన్నోవేషన్ హబ్‌గా నిలబెట్టడంలో విధానకర్తలు, సృజనాత్మక రంగాల మధ్య భాగస్వామ్యానికి నాంది పలికింది.

## జనం పల్లి గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమం.

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 07**



జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మాస్ ప్లాంటేషన్ లో భాగంగా జనంపల్లి గ్రామంలో ఈత మొక్కలు నాటడం జరిగింది, ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ సిబ్బంది రావోజీ, కృష్ణ రెడ్డి, కార్యదర్శి రమాదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ నరేందర్, గ్రామ గౌడ సంఘము అధ్యక్షులు శంకరయ్య, ఉపాధ్యక్షులు నర్సింహా, మరియు సభ్యులు సత్తయ్య, భిక్షమయ్య, సైదులు, యాదయ్య, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ శాసనసభ నియోజకవర్గ ఎన్నికల సమీక్ష సమావేశం..

**- పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నేతలు..**



**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 07:**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం కరీంనగర్ శాసనసభ నియోజకవర్గ ఎన్నికల సమీక్ష సమావేశం నియోజకవర్గ ఈఆర్వో కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ పార్టీ రాజకీయ పార్టీల నేతలతో సమీక్ష సమావేశం జరిగింది . ఎన్నికల అంశాల గురించి ఈ సమావేశంలో చర్చించారు. కాంగ్రెస్ పార్టీ నుండి మడుపు మోహన్ ,బిజెపి నుండి గుగ్గిలపు రమేష్, నాంపల్లి శ్రీనివాస్, టిఆర్ఎస్ నుండి సత్తినేని శ్రీనివాస్, టిడిపి నుండి కళ్యాడపు ఆగయ్య, సిపిఎం నుండి వాసుదేవరెడ్డి తదితరులు హాజరయ్యారు.

## చేనేతకు చేయూతనివ్వండి ఖేడ్ పద్మశాలి నాయకులు



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 07 :**

చేనేతకు చేయూతనివ్వాలని నారాయణఖేడ్ పద్మశాలి సంఘం నాయకులు అన్నారు. గురువారం నేషనల్ హ్యాండ్లూమ్ డే సందర్భంగా మార్కండేయునికి,గణపతికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత సహకార సంఘాలకు, చేనేత కార్మికులకు ప్రోత్సాహం అందించేలా వివిధ కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా అన్నారు. వారంలో ఒకరోజు చేనేత వస్త్రాలు ధరించి చేనేత కార్మికుల హస్తకళ నైపుణ్యాన్ని ఆదరించేలా ప్రతి ఒక్కరు చొరవ చూపాలన్నారు. భారత దేశంలో వ్యవసాయం తర్వాత అధిక జనాభా చేనేత రంగం పైనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. కార్యక్రమంలో భషెట్టి,అనంతం,మెట్టు శ్రీనివాస్,శివకుమార్, గోస్కే శ్రీనివాస్,దుర్గం సతీష్,పండరి,బాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్

**- కంగ్టీ మండల అధ్యక్షునిగా పవార్ శ్రీనివాస్ నియామకం**



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 07 :**

నారాయణఖేడ్ డివిజన్ కేంద్రాల్లోనీ కార్యాలయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ స్టేట్ చైర్మన్ అబ్దుల్ రహీం ఆదేశానుసారంగా గురువారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ కృష్ణ, జిల్లా చైర్మన్ రాజ్ కుమార్, జిల్లా చైర్మన్ అఖిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ మైనుద్దీన్ ఖురేషి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ కంగ్టీ మండల అధ్యక్షునిగా సిద్ధంగిర్గ గ్రామానికి చెందిన పవార్ శ్రీనివాస్ కు నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జిల్లా ప్రెసిడెంట్ కృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ బైండ్ల క్రిష్ణ మాట్లాడుతూ... కంగ్టీ మండలము తోపాటు,ప్రతి గ్రామాల్లో మానవ హక్కుల పరిరక్షణ,విద్య, వైద్యం, బాలల హక్కుల పరిరక్షణ కోసం, ఆరోగ్యం, న్యాయం, రెవెన్యూ , రైతు,మహిళ సమస్యలపైన స్పందించి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని , విద్యార్థులకు ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు. నూతనంగా నియమకమైన నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ కంగ్టి మండల అధ్యక్షుడు పవార్ శ్రీనివాస్ మాట్లాడుతూ... నాకు ఈ అవకాశం ఇచ్చిన జిల్లా ప్రెసిడెంట్,జిల్లా చైర్మన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.కంగ్టీ మండల పరిధిలో మానవ హక్కుల పరిరక్షణ, మహిళ సమస్యల పై, ప్రజల,రైతుల, విద్యార్థుల, రెవెన్యూ, సమస్యల పైన పోరాడుతు నా వంతు కర్తవ్యంగా, బాధ్యతాయుతంగా,నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ యొక్క నియమాలను ఎల్లప్పుడూ నడుచుకుంటానని , నడుచుకొని సేవా దృక్పథంతో ముందుకు వెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## నారాయణఖేడ్ లైన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో కూల్ డ్రింక్స్ పంపిణీ



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 07 :**

నారాయణఖేడ్ లోని ఇందిరా నగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో చెట్లు నటించడం జరిగింది . అలాగే విద్యార్థులకు ఎనర్జీ డ్రింక్స్ పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్. జోన్ చైర్మన్ రాజకుమార్. ట్రెజరర్ అబ్రార్ హైమద్. లైన్స్ క్లబ్ సభ్యులు పరమేశ్వర్ .హెచ్ఎం . మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొన్న కారు.. ఇద్దరు వ్యక్తుల దుర్మరణం..

**మెదక్,ఆగస్ట్7( వెలుతురు):**

మెదక్ జిల్లాలో ఘోర ప్రమాదంజరిగింది. ఇందులో ఇద్దరు దుర్మరణం చెందారు. కారు చెట్టుకు ఢీకొనడంతో వీరు ఇద్దరు దుర్మరణం చెందారు. ఈ ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్ల గ్రామం వద్ద నర్సాపూర్ – తూప్రాన్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. శివ్వంపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన కొడకంచి బాలమణి (70), నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన కారు డ్రైవర్ ఉప్పలపు ఆంజనేయులు (35) శివంపేట నుంచి నర్సాపూర్‌కు వెళ్తుండగా నర్సాపూర్–తూప్రాన్ 161 జాతీయ రహదారిపై శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్ల గ్రామం చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద కారు అదుపుతప్పి చెట్టు–ను ఢీకొంది. సీటు– బెల్టు పెట్టు–కోకపోవడం, ఎయిర్ బెలూన్ తెరుచుకోకపోవడంతో బాలమణి, ఆంజనేయులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి శవపరీక్షకు తరలించినట్లు– ఎస్సై తెలిపారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయండి

**- హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం ను సక్సెస్ చేయండి..**

**- బిజెపి నేత, మాజీ మేయర్ సునీల్ రావు**



**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 07:**

రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసేలా చూడాలని , పార్టీ సూచన మేరకు ఆగస్టు 10 నుండి 15 వరకు చేపట్టాల్సిన తిరంగా యాత్ర ప్రోగ్రాంలను సక్సెస్ చేయాలని బిజెపి నాయకులు, మాజీ మేయర్ సునీల్ రావు పిలుపునిచ్చారు. బిజెపి ఈస్ట్ జోన్ ఆధ్వర్యంలో గురువారం రోజున తిరంగా అభయాన్ సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజలతో కలిసి తిరంగా యాత్ర కార్యక్రమాలు నిర్వహించాలని, దేశభక్తి పూరిత కార్యక్రమాలు చేపట్టేలా ప్రోగ్రాములు నిర్వహిస్తూ , దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే భారత్ ధైర్య సాహసాలు , శక్తి సామర్థ్యాలను చూసి నివ్వరపోయిందన్నారు. సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుం దన్నారు. అందుకే. పంద్రాగస్టు వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా పార్టీ నాయకత్వం కార్యక్రమాలను రూపొందించింది అన్నారు. అందులో భాగంగా ఆగస్టు 10 నుండి 15 వరకు నిర్వహించే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెద్ద సంఖ్యలో ఉండేలా చూడాలన్నారు. మన త్రివిధ దళాలను ప్రశంసిస్తూ, వీరుల త్యాగాలను గుర్తిస్తూ ప్లకార్డులు ప్రదర్శించాలని సూచించారు. 13 నుండి 15వ తేదీ వరకు పార్టీ కార్యకర్తలు అందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, సాధ్యమైనంత వరకు పిల్లల చేత జెండాలు ఎగర వేయించాలన్నారు. ఆగస్టు 12 నుండి 14 వరకు స్వాతంత్ర పోరాటకు స్మారక చిహ్నాలు, స్వాతంత్ర ఉద్యమంలో ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు , యుద్ధ స్మారక చీనాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, అన్ని ప్రాంతాలలో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టి, మహనీయులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించే ప్రోగ్రాములు నిర్వహించాలన్నారు. మాజీ సైనికులు, అమరవీరులు, మాతృభూమి సేవలో ప్రాణాలర్పించిన పోలీసుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను సన్మానించాలని, ఆగస్టు 14న విభజన గాయాల స్మృతి దినం సందర్భంగా తగిన బ్యానర్లు , ప్లకార్డులతో మౌన ప్రదర్శనలు , మీటింగ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రోగ్రామ్లలో ప్రజా ప్రతినిధుల క్రియాశీలక భాగస్వామ్యం ఉండేలా చూడాలని తెలిపారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ దేశభక్తిని చాటి చెప్పుకోవడానికి హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయడానికి పార్టీ శ్రేణులు అందరూ తగిన కృషి చేయాలన్నారు. ఇట్టి సమావేశంలో ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి మాసం గణేష్ , మాజీ కార్పొరేటర్ లెక్కల వేణు , పాశం తిరుపతి , రాజు , బెల్లం నరేందర్ , సాగర్, అనిల్ తదితరులతోపాటు ఈస్ట్ జోన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక...

**- చేనేత పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక...**

**- తిరంగా అభియాన్ ప్రోగ్రాంను సక్సెస్ చేయాలి ..**

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...**



**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 07:**

చేనేత వస్త్రాలు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని , చేనేత పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక లాంటిదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు గురువారం రోజున తిమ్మాపూర్ బిజెపి మండల శాఖ ,బిజెపి నేత మాజీ జెడ్పిటిసి ల ఆధ్వర్యంలో మండలంలోని పచ్చునూర్ , తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించారు. అనంతరం మండల కార్యాశాల , తిరంగా అభియాన్ ప్రోగ్రాం కు సంబంధించిన సన్నాక సమావేశం జరిగింది. ఆయా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ భారతదేశంలో చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి , చేనేత కార్మికులను గౌరవించడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా 1905 లో బ్రిటిష్ ఉత్పత్తులను బహిష్కరించడం ద్వారా స్వదేశీ ఉద్యమం ప్రారంభమైందన్నారు. ప్రధానంగా ఈ ఉద్యమం దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం , స్థానిక చేనేత పరిశ్రమను బలోపేతం చేయడం వంటి లక్ష్యాలతో ముందుకు కొనసాగిందన్నారు. భారత్లో చేనేత రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని , గ్రామాల్లో వ్యవసాయం తర్వాత అత్యధిక జనాభాకు ఈ రంగమే ఉపాధి కల్పిస్తుందన్నారు. చేనేత పరిశ్రమతో ఎన్నో కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని తెలిపారు. 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధి కోసం, కార్మికుల సంక్షేమం కట్టుబడి



పని చేస్తుందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. తిరంగా అభియాన్ ప్రోగ్రామ్ ను సక్సెస్ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ తో దేశ ఖ్యాతినీ విశ్వానికి చాటి చెప్పడం జరిగిందన్నారు. భారతదేశ శక్తి సామర్థ్యాలు నేడు ప్రపంచ దేశాలు గుర్తించాయని , , దేశంలో ఉండే కాంగ్రెస్ , ఇతర ప్రతిపక్ష పార్టీలకు మాత్రం గుర్తించడం లేదని , ఆపరేషన్ సింధూరపై పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తూ దేశాన్ని కించపరిచేలా వ్యవహరించడం దౌర్భాగ్యమన్నారు . బిజెపి నాయకులు కార్యకర్తలు తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా దేశ , త్రివిధ దళాల శక్తిసామర్థ్యాలు , గొప్పతనాన్ని ప్రజలందరికీ వివరించేలా, వాడ వాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలన్నారు. జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా తిమ్మాపూర్ , పచ్చునూరు గ్రామాలలో పలువురు చేనేత వృత్తిదారులు, కార్మికులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి , మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి,మాజీ ఎంపీటీసి ఒడ్డె రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి,రాష్ట్ర నాయకులు పుప్పాల రఘు, జిల్లా ఈసి సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,తమ్మనవేణి రాజు యాదవ్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,కానుగంటి మధుకర్ రెడ్డి,రామిడి మహేందర్ రెడ్డి,ఉప్పులేటి జీవన్,వీణవంక అంజి,ఈగ వెంకటేశం, అందె శేఖర్,చేనేత సంఘం నాయకులు అడిచర్ల రవి, లక్ష్మణ్,పిస్క భూమేష్,రాజ్ కుమార్,బండి స్వామి,కాల్వ శ్రీనివాస్, మల్లేశం గౌడ్,మహేష్,కామెర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ల పెంపు పై వీహెచ్పీఎస్ అధ్వర్యంలో

## ఈ నెల 14న నర్సాపూర్ లో మహాగర్జన సభ


**మెదక్ వెలుతురు న్యూస్.ఆగస్టు-07:-**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 14వ తారీఖున విహెచ్పిఎస్ వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ గీత చేనేత పెరాలసిస్ బాధితుల మహా గర్జన సన్నాహక సదస్సు నిర్వహించడం జరుగుతుందని అట్టి సభకు వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ గీత చేనేత పెరాలసిస్ బాధితులకు సంబంధించినటువంటి బాధితులందరూ హాజరు కావలసిందిగా జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవీలత తెలిపారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం 20 నెలలు గడుస్తున్న పెన్షన్లు పెంపుదల చేయకపోగా ఇప్పటివరకు పెన్షన్ దారులను కక్షపూరితంగా మోసం చేయడమేనని తెలియచేస్తూ మెదక్ జిల్లా నర్సాపూర్ కేంద్రంలో ప్రెస్ మీట్ చేయడం జరిగింది అందుకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి మెదక్ జిల్లా ఇన్చార్జి గౌరవ బొజ్జ సైదులు మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు విజయ్ మాదిగ మెదక్ జిల్లా అధికార ప్రతినిధి ఎన్నెల్లి సుధాకర్ మాదిగ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశ్రగల్ల బాలరాజు మాదిగ ఎంఎంఎస్ విభాగం మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మాధవి పల్లెపాటి మాదిగ కౌడిపల్లి మండల్ విహెచ్పిఎస్ నాయకులు భిక్ష నాయక్ మల్లేష్ద మనోహరాబాద్ మండల్ సీనియర్ నాయకులు బి శ్రీనివాస్ మాదిగ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలి

**మెదక్ వెలుతురు న్యూస్. ఆగస్టు 07:**



బిజెపి మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన “ఇంటింటికి బిజెపి – ప్రతి గడపకు బూత్ అధ్యక్షుడు”అనే కార్యక్రమంలో మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలో పలు బూత్ లో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ అదేక్రమంలో కేంద్రములోని మోదీ సర్కారు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందని రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేశం ముదిరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కమ్మరి నరేందర్ చారి,మండల ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ( కరాటే),ఎర్ర కృష్ణ,ఈరక్క గోపాల్, వుట్ల రాజు, మైలారం అనిల్, నేతికుంట గణేష్, కుంటెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు

## తూప్రాన్ డివిజన్ కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన రెవెన్యూ అధికారులు



**తూప్రాన్ వెలుతురు న్యూస్.ఆగస్టు 07:**

మెదక్ జిల్లా తూప్రాన్ డివిజన్ కేంద్రంలో గురువారం ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి ఆదేశాల మేరకు ఫర్టిలైజర్ దుకాణాలలో ధరలపై మరియు యూరియాను బ్లాకు మార్కెట్ లకు తరలించడం గురించి రెవెన్యూ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.రైతులకు అవసరమైన యూరియా సమయానికి సరఫరా అవుతుందా అని నిర్ధారించేందుకు, అలాగే ఎరువులను అధిక ధరకు విక్రయించే వ్యాపారులపై నియంత్రణ ఉంచేందుకు ఈ తనిఖీలు నిర్వహించామని ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి తెలిపారు.తనిఖీలలో భాగంగా మార్కెట్ ధర ఒక్క బస్తా 266 అలాగే హమాలీల ఖర్చు కంటే అధిక ధరకు అమ్మకాలు చేసే వ్యాపారులపై,డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు,వ్యాపార అవసరాలకు యూరియా ను దారి మళ్లించకుండా యూరియా సరఫరాలో అంతరాయం కలగకుండా చూడటానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని,అందుకోసమే ఈ తనిఖీ లు నిర్వహించామని తెలిపారు.MRP ధర Rs 266 / కంటే ఎక్కడ అయినా అధిక ధరలకు యూరియా ను విక్రయిస్తే తమ దృష్టికి తీసుకు రావాలని ఆయన రైతులకు సూచించారు.

# పొలానికి దారి కోసం చెరువు కట్ట కబ్జా, పట్టించుకోని అధికారులు










**తూ[ప్రాన్ వెలుతురు న్యూస్ ఆగస్టు-07 :** మెదక్ జిల్లా తూ[ప్రాన్ మండలం యావపూర్ గ్రామంలో చెరువుకట్ట ను చీల్చి తన సొంత పొలముకు దారి చేసుకున్న ఘటన చోటుచేసుకుంది.గ్రామం లోని పెద్దలు కుమ్మరి నర్సింలుకు చెరువు కట్టను చీల్చవద్దని గ్రామస్తులు తెలిపినప్పటికీ పెడచెవిన పెడుతున్నాడని గ్రామ యువ నాయకుడు నర్సింలు ఆరోపించారు.ఇదే విషయాన్ని పెద్దలు చెప్పిన వినకుండా ఎవరేం చేసినా భయపడేది లేదని ఇరిగేషన్ మరియు మండల అధికారుల నుండి అనుమతులు తీసుకున్నానని సమాధాన మిస్తున్నాడని గ్రామంలోని సమాజ సేవకుడు నర్సింలు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.చెరువు క్రింది భాగంలో గ్రామంలోని అందరికీ పొలాలు ఉన్నాయని ఈ వ్యక్తి మాత్రం చెరువు కట్టను చెడగొట్టి తన పొలమునకు ఇరువైపులా దారి చేసుకుని రాకపోకలు కొనసాగిస్తున్నాడని,భారీ వర్షాలకు కట్ట కాస్త సన్నగిల్లి తెగిపోయే ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు.తక్షణమే మండల అధికారులు, ఇరిగేషన్ అధికారులు కల్పించుకొని కట్టను చీల్చిన సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రతి ఒక్కరు పెద్ద చెరువు కట్టను చీల్చే ప్రయత్నం చేస్తారని దీని ద్వారా చెరువు కట్టకు ప్రమాదం ఏర్పడుతుందని ఆరోపించారు.

# ఆగస్టు 12న ఆదివాసీ దినోత్సవ సంబరాలు

**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



**వెలుతురు న్యూస్, అచ్చంపేట, ఆగస్టు 7:** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేటలో ఆగస్టు, 12న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాని నిర్వహిస్తున్నామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. నియోజకవర్గంలోని ఆదివాసీ చెంచు గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు. ఈనెల 9న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ఉన్న సందర్భంగా అదేరోజు రాఖీ పౌర్ణమి ఉన్నందున ఈ కార్యక్రమాన్ని ఆగస్టు12 న నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ఉ10గంలకు ప్రారంభమై సా4 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా అచ్చంపేట పట్టణంలో ఆదివాసి చెంచు గిరిజనులతో భారీ ర్యాలీ, సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కావున అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని ఆదివాసీ చెంచు గిరిజనులు, నియోజవర్గ ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ , ఐటీడీఏ పీవో తదితర అతిథులు పాల్గొంటారని అన్నారు. కావున ప్రతి ఒక్కరు ఈ ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

**- దొంగలగుట్ట తండకు చెందిన నవీన్ కు**

**సీఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న నాయకు లు....**



**వెలుతురు, కల్వకుర్తి 07 ఆగస్టు :**

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం సహాయ నిధి పేదలకు ఎంతోగానో దోహదపడుతుందని జేపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ రాథో డ్ అన్నారు. చారకొండ మండ లంలోని జేపల్లి గ్రామపంచాయతీ పరి ధిలోని దొంగలగుట్ట తండకు చెం దిన రత్లవాత్ నవీన్ కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకా రంతో సీఎం సహాయ నిధి ద్వారా 60,000/-రూపాయల మంజూరైంది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గురువారం మాజీ ఉప సర్పంచ్ మాధవ్ రెడ్డి, తాండ వాసులతో కలిసి గురువారం ఆయన బాధితులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం లో కుబ్యా, జయిందర్ నాయక్, చంద్రు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి వేదికపై నల్లమల వాసి బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగ అనిల్ కుమార్

**వెలుతురు న్యూస్, అచ్చంపేట, ఆగస్టు 7:**



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలానికి చెందిన నల్లమల వాసి బీసీ జిల్లా అధ్యక్షుడు డ్యాగ అనిల్ కుమార్ జాతీయ ఓబిసి 10 వ మహాసభలలో పాల్గొన్నారు. గోవా రాష్ట్రంలోని శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్టేడియంలో జాతీయ ఓబిసి 10వ మహాసభను నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీసీ నాయకులు తరలి వెళ్లి బీసీల హక్కులను సాధించే దిశగా బీసీలందరూ సమిష్టి కృషితో రాజ్యాధికారం కోసం ఉద్యమం చేయాలని ఆ వేదిక ద్వారా బీసీలకు డ్యాగ అనిల్ కుమార్ పిలుపునిచ్చారు.

# జిల్లాకు చేరుకున్న బ్యాలెట్ బాక్సుల టీం

**- జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు**





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 07**

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు గుజరాత్ రాష్ట్రంలోని జాంనగర్ కలెక్టర్, ద్వారక జిల్లా (దేవభూమి) కంబలియా డిప్యూటీ కలెక్టర్ లను కలిసి ఆయా జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను సేకరించుకుని బృంద సభ్యులు గురువారం జిల్లాకు చేరుకున్నారని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు 970 బ్యాలెట్ బాక్సులతో దాదాపు 3 వేల 200 కిలోమీటర్లు ప్రయాణించి పోలీసు బందోబస్తుతో బ్యాలెట్ బాక్సులను తీసుకుని వచ్చిన మండల పంచాయతీ అధికారులు అజ్మత్ అలీ, శ్రీపతి బాపు రావు, పంచాయతీ కార్యదర్శి సుమన్, డి పి ఎం నరేందర్, పోలీస్ సిబ్బందిని అభినందించారు. బ్యాలెట్ బాక్స్ లను నస్పూర్లో గల సి.ఐ.ఎస్.ఎఫ్. క్వాటర్లలో భద్రపరచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి షేక్ సల్దార్ అలీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మంచిర్యాలను అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 07**

మంచిర్యాల జిల్లాను నిరక్షరాస్యులు లేని అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అన్నారు. నవభారత సాక్షరత కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, విద్యాశాఖ అదనపు సంచాలకులు శ్రీనివాస చారి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం ప్రత్యేకంగా 3 అంశాలతో ఉంటుందని, మొదటిది 15 సంవత్సరాలు దాటిన నిరక్షరాస్యులకు విద్యను అందించడం, రెండవది 10వ తరగతి, ఇంటర్ అనుత్తీర్ణులైన వారిని ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయడం, మూడవది సమాజంలో ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యతా కార్యక్రమాలలో పాల్గొని సమాజంలో ఉన్న నిరక్షరాస్యతను నిర్మూలించవలసిన అవసరం ఉందని, ప్రతి మండలం నుండి ఇద్దరు రిసోర్స్ పర్సన్లు మండల కేంద్రంలో జరిగే శిక్షణలో పాల్గొని గ్రామస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 1971 నుండి వయోజన విద్యా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ఇందులో భాగంగా జిల్లాలోని 31 వేల 435 మంది నిరక్షరాస్యులను గుర్తించి వాలంటీర్ల ద్వారా చదువు చెప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్, కమ్యూనిటీ మొబైల్ అధికారి చౌదరి, క్వాలిటీ కోఆర్డినేటర్స్ సత్యనారాయణమూర్తి, శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి సబ్-కలెక్టర్గా మనోజ్ బ్యాధతల స్వీకరణ

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 07**

మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి సబ్-కలెక్టర్గా ఐ.ఈ.ఎస్.ఎస్.డి. మనోజ్ ఐ.ఎ.ఎస్. (2023) గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాద పూర్వకముగా కలిసి మొక్కను అందజేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 07**

మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి రోగులతో ఆసుపత్రిలో అందిస్తున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు మందుల నిల్వలను అందుబాటులో ఉంచి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. కర్ణపేట గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని, ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి చారించాలని తెలిపారు. లింగాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహారం నాణ్యత, సదుపాయాల వివరాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు. గ్రామంలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను పరిశీలించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ప్రతి రోజు ఇంటింటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వనమహోత్సవం కార్యక్రమం కొరకు అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని, సకాలంలో మొక్కలకు నీటిని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. ధర్మారావుపేట గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని, బిల్లులు త్వరగా మంజూరు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదల కొరకు ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. ద్వారక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అధికారులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# అమ్మ.. అక్రమ సంబంధం పెట్టుకుందని కొడుకు ఆత్మహత్య





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 07**

మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం గంగారాం గ్రామానికి చెందిన దుర్కి అనిల్ అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్యహత్యకు పాల్పడ్డాడు. తన తల్లి రాజేశ్వరి అదే గ్రామానికి చెందిన మూడపల్లి తిరుపతి అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుందని.. ఈ విషయం తెలిసిన దగ్గరి బంధువులు ప్రశ్నించడంతో మనోవేదనకు గురైన అనిల్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన సోదరి అనిత కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో అనిల్‌ను వెంటనే మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి అనిల్ మృతి చెందాడు. చికిత్స పొందుతున్న చివరి సమయంలో తన ఆత్మహత్య యత్నానికి కారణం తన తల్లి రాజేశ్వరి, తిరుపతి లంటూ మరణ వాగ్మూలం ఇచ్చాడు. అనిల్ మృతికి కారణమైన తిరుపతిని అరెస్ట్ చేయాలంటూ అతని కుటుంబ సభ్యులు, స్నేహితులు మృతదేహంతో తిరుపతి ఇంటి ముందు ఆందోళనకు దిగారు. అంతటితో ఆగకుండా తిరుపతి ఇంటి పై దాడిచేసి ఇంటికి నిప్పు పెట్టారు. ఈ ఘటనతో అలర్ట్ అయిన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఆందోళనకారులను అడ్డుకున్నారు. పోలీసులు నచ్చ చెప్పడంతో నాలుగు గంటల ఆందోళన అనంతరం మృతుడి బంధువులు, కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# చేసిన పనుల బిల్లకు లంచం డిమాండ్

**- ఎసిబి దాడితో దొరికిపోయిన ఇరిగేషన్ ఇంజనీర్**

**మహబూబ్‌నగర్,ఆగస్ట్7( వెలుతురు):**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అవినీతి అధికారుల భరతం పడుతున్న ఏబీసీ అధికారులు వివిధ పనులకు లంచాలు అడుగుతూ పట్టుబడుతున్న అధికారులపై ఏసిబి అధికారులు వాళ్ల గుండెల్లో రైతులు పట్టాల మాదిరి బెంబేలెత్తిస్తున్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ లోని జోగులాంబ వాగులో రూ.4 లక్షల రూపాయలు చేసిన పనులకు కాంట్రాక్టర్ నుంచి ఇరిగేషన్ డిఈ రూ.12 వేలు డిమాండ్ చేయడంతో కాంట్రాక్టర్ రూ.11 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. చేసిన పనులలో నష్టం వచ్చిందని కాంట్రాక్టర్ సంబంధిత డిఈ శ్రీకాంత్ నాయుడుకి వేడుకున్న ససేమిరా అనడంతో రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో చేసేదేమి లేక రూ.11 వేలకు ఒప్పందం చేసుకుని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. గురువారం ఏసీబీ అధికారులు ఇరిగేషన్ డిఈ శ్రీకాంత్ నాయుడుకి కాంట్రాక్టర్ రూ.11 వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టు-కున్నారు. పట్టు-బడిన ఇరిగేషన్ డిఈ శ్రీకాంత్ నాయుడును అరెస్టు చేసి ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక

**- ఎన్‌డిఎ పక్షాల భేటీలో చర్చ**

**- నిర్ణయం మోడీ,నడ్డాలకు అప్పగింత**



**న్యూఢిల్లీ,ఆగస్ట్7( వెలుతురు):**

ఉప రాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక చేసే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీతోపాటు–, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ జడ్డాకు దాఖలు పరుస్తున్నట్లు– ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ప్రకటించాయి. గురువారం న్యూఢిల్లీలో పార్లమెంట్ చాంబర్‌లోని జేపీ నడ్డా కార్యాలయంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై వారంతా చర్చించారు. అనంతరం అభ్యర్థి ఎంపిక బాధ్యతను ప్రధాని మోదీతోపాటు– పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు అప్పగిస్తూ.. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఆ తీర్మానానికి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ఆమోదించాయి. అలాగే భారత ఉప రాష్ట్రపతి ఎన్నిక సెప్టెంబర్ 9వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో ఆ ముందు రోజు అంటే.. సెప్టెంబర్ 8వ తేదీన ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సమావేశం కావాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జేపీ నడ్డాతోపాటు– ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు జేడీ (యూ) నుంచి లలాన్ సింగ్, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే. టీ–డీపీ నుంచి లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎల్‌జేపీ నుంచి కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. మరోవైపు ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నికల పక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 9వ తేదీన ఈ ఎన్నిక నిర్వహించనున్నట్లు– కేంద్రం ఎన్నికల సంఘం గురువారం అంటే ఆగస్ట్ 7వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పదవికి పోటీ– చేసే అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసేందుకు ఆగస్ట్ 21వ తేదీ చివరి తేదీగా ప్రకటించింది. ఇక 22వ తేదీన నామినేషన్ల పరిశీలన, 25వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ గడువు విధించినట్లు– తెలిపింది. సెప్టెంబర్ 9వ తేదీన పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటు–ందని ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. జులై 21వ తేదీన జగదీప్ దన్‌ఖడ్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతోనే తాను ఈ పదవికి రాజీనామా చేసినట్లు– ఆయన ప్రకటించారు. అసలు అయితే ఆయన పదవీ కాలం 2027, ఆగస్ట్ వరకు ఉంది. ఈ నేపథ్యంలో ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక అనివార్యమైంది.

# ఫామ్‌హౌజ్‌లో ఉండడమే ఓ జైలు

**- కెసిఆర్ అరెస్ట్‌పై రేవంత్ వ్యాఖ్య**

**న్యూఢిల్లీ,ఆగస్ట్7( వెలుతురు):**

కేసీఆర్ అరెస్ట్ వార్తలపై సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే కేసీఆర్ అరెస్ట్ ఊహాగానాలకు తెరదించారు. కేసీఆర్ స్వీయ నియంత్రణలో బందీ అయ్యారని.. కొత్తగా ఆయన్ని జైల్లో పెట్టాల్సి అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. చర్లపల్లి జైలుకు ఫామ్‌హౌస్‌కు పెద్ద తేడా లేదన్నారు. ఫామ్‌హౌస్‌లో పర్యవేక్షణ ఉంటుంది. జైల్లో పహారా ఉంటుందని చెప్పారు. ఆయన ఓ రకంగా జైల్లో ఉన్నట్లేనని అన్నారు. ప్రజలతో సంబంధాలు లేకుండా కేవలం ఫామ్‌హౌజ్‌కు పరిమితంకావడంతో జైలులాంటి జీవితానికి అలవాటుపడ్డారని అన్నారు. కేసీఆర్‌ను ప్రజలు ఓడించడమే పెద్ద శిక్ష అంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులతో కలిసి సీఎం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్ఆయఖ్యలు చేశారు.

# శిబూసోరేన్ అంత్యక్రియల్లో రాహుల్, ఖర్గే

**- అందుకే జంతర్‌మంతర్ ధర్నాకు రాలేదు**

**- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరణ**



**న్యూఢిల్లీ,ఆగస్ట్7( వెలుతురు):**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోరుతూ టీ–పీసీసీ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన మహాధర్నాకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గైర్హాజరైన అంశంపై చీట్‌చాట్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరణ ఇచ్చారు. ఢిల్లీ ధర్నాకు ఇండియా కూటమి నేతలు వచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే జార్ఖండ్ మాజీ సీఎం శిబుసోరేన్ అంత్యక్రియలకు వెళ్లారని అందుకే గైర్హాజరైనట్టు– తెలిపారు. ఇండియా కూటమిలో కీలక నేత చనిపోతే పోకుంటే ఎలా.. అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కి పుస్తకాలు రాసే అలవాటు ఉంటే. పదేళ్లలో ఎన్నో పుస్తకాలు రాసే వాళ్ళమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. కేటీఆర్.. 20 నెలలకే పేర్లు రాసి పెడతా అంటున్నారని.. తాము పదేళ్లలో ఎంతో ఇబ్బంది పడ్డామన్నారు. వాళ్ళ లాగ తాము అరెస్టులు.. కేసులు పెట్టడం లేదన్నారు. నో పాలిటిక్స్... తనకు అభివృద్ధి ముఖ్యమన్నారు. నేషనల్ హైవే పనుల మీద ఢిల్లీలో ఉన్నట్లు తెలిపారు. ఎస్ఎల్‌బిసి పనులు పూర్తి చేద్దాం అనుకుని పని మొదలుపెడితే... దిష్టి తగిలినట్టుంది.. కూలిందన్నారు. జగదీష్ రెడ్డి లాంటి వాళ్ళ పేర్లు నా ముందు తియ్యకండి. జగదీశ్ రెడ్డి లెవెల్‌కి నన్ను దిగజార్చకండని అసహనం వ్యక్తం చేశారు. సినిమా కార్మికుల సమస్యలపై స్పందిస్తూ.. రేపు సమావేశం నిర్వహిస్తుట్లు వెల్లడించారు. దిల్ రాజు వాళ్ళను రేపు రమ్మని చెప్పానని... . కార్మికుల సమస్యలపై చర్చ చేసి మాట్లాడతానన్నారు.

# గర్భవతిని హత్య చేసిన నేవీ అధికారి

**- సమాచారం అందుకుని అరెస్ట్ చేసిన పోలీసులు**

**లక్నో,ఆగస్ట్7( వెలుతురు):**

ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో దారుణం చోటు–చేసుకుంది. గర్భవతిగా ఉన్న భార్యను హత్య చేసిన ఆరోపణలతో ఓ మర్చంట్ నేవీ అధికారిని లక్నో పోలీసులు అరెస్ట్ చేశారు. ఆగస్టు 5న గోమతినగర్ ఎక్స్టె–న్షన్‌లోని అపార్ట్‌మెంట్‌లో 31 ఏళ్ల నేవీ అధికారి అనురాగ్ సింగ్ భార్య అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. దీంతో సింగ్ పై అతని మామ లక్నో పోలీసులు ఫిర్యాదు చేశాడు. తన కూతురు మధును భర్త అనురాగ్ సింగ్ చిత్రహింసలు పెట్టి హత్య చేశాడని ఆమె తండ్రి ఫతే బహదూర్ సింగ్ ఆరోపించారు. పెళ్ళైన ఆరు నెలలకే వరకట్నం కోసం శారీరకంగా, మానసికంగా హింసించాడని.. అంతేకాదు, ఆమె తన గర్భాన్ని తొలగించాలని అనురాగ్ వేధించాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో అనురాగ్ పై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఆగస్టు 5న ఫతే బహదూర్ సింగ్ తన కుమార్తె హత్య గురించి పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించారు. అపార్టుమెంట్ లోని తన గదిలో ఉరివేసుకుని వేలాడుతున్న మధు మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అనంతరం పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోద చేసి బాధితురాలి భర్తను అరెస్టు చేశారు. ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోందని తెలిపారు.

# రేపు రక్షాబంధన్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 07**

*మంచిర్యాల జిల్లాలో రక్షాబంధన్ ఘనంగా నిర్వహిస్తారు. గత నాలుగు రోజుల నుండి రాఖీ స్టాళ్లను నిర్వహించి రాఖీలను విక్రయిస్తున్నారు. మహిళలు వెరైటీ ఉత్తరకమైన రాఖీల ను కొనుగోలు చేస్తున్నారు శనివారం రోజున రక్షాబంధన్ సోదరీ సోదరీమణులు చౌదరీలు సోదరులకు రాఖీలు కట్టి పండుగ జరుపుకుంటారు.*







### రాఖీ పండుగ చరిత్ర



రాఖీ శ్రావణ పూర్ణిమ నాడు సోదరీ మణులు సోదరుల ఉన్నతిని కోరుతూ సోదరులకు కట్టే ఒక రకపు దారపు పట్టీ. ఈ అచారం హిందువులు, సిక్కులలో కనిపిస్తుంది. పంజాబ్ ప్రాంతంలో రక్షా బంధన్ పండుగను రఖ్రియ గా జరుపుకుంటారు. ఈ పండుగను కూడా శ్రావణ మాసంలో అదే రోజు జరుపుతారు. రక్షాబంధన్ అనే పండుగ సోదరీ, సోదరుల మధ్య అనుబంధానికి గుర్తుగా జరుపుతారు. “రఖ్రి” అనగా “రక్షించడం” అని అర్థం. ఈ పండలలో సోదరి సోదరుని శ్రేయస్సును కోరుతూ రాఖీ కడితే, సోదరుడు సోదరిని రక్షిస్తానని వాగ్దానం చేస్తాడు. ఫెడొరేక్ (2006) ప్రకారం రాఖీ పండుగ “సోదరులు, సోదరీమణుల మధ్య అనుబంధాన్ని” తెలియజేసే పండుగ. వివాహితులైన స్త్రీలు కూడా ఈ పండగ రోజున తన పుట్టింటికి వచ్చి సోదరులకు రాఖీలు కడతారు.

ఒక రాఖ్రిని ఎవరైనా బంధువు లేదా సంబంధం లేని వ్యక్తులకు కూడా సోదరులుగా భావించి కట్టవచ్చు. ఎవరైనా స్త్రీ సంబంధం లేని వ్యక్తి చేతికి రాఖీ ని కడితే వారిమధ్య సోదరీ, సోదరుల అనుబంధం ఉన్నట్లు భావించబడుతుంది. ఈ పండుగ తల్లుల దినోత్సవం, తండ్రుల దినోత్సవం, తాతల దినోత్సవం వలె తోబుట్టువుల దినోత్సవంగా భావించవచ్చు. రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు.అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహెూత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహెూన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు.ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త య్ఙుపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు .

పూర్వం దేవతలకు, రాక్షసుల కు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై, తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సాహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది. రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది. సరిగ్గా ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరుల ను, లక్ష్మీనారాయణులను పూజించి రక్షాను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనం.. నేడు రాఖీ పండుగగా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి.

### అలెగ్జాండర్ భార్య - పురుషోత్తముడి కథ

చరిత్రపుటల్లో అలెగ్జాండర్ భార్య ‘రోక్సానా’ తక్షశిల రాజు పురుషోత్తముడిని తన సోదరుడిగా భావించి రాఖీ కడుతుంది. జగజ్జేతగా మారాలనే తపనతో గ్రీకు యువరాజు అలెగ్జాండర్ క్రీస్తు పూర్వం 326లో భారత దేశంపై దండెత్తుతాడు. ఆ క్రమంలో బాక్ట్రియా (నేటి ఆఫ్ఘనిస్తాన్ )కు చెందిన యువరాణి రోక్సానాను వివాహం చేసుకుంటాడు. ఆమె వివాహసంబంధాన్ని ఉపయోగించుకుని మధ్య ఆసియా దేశాలను, ముఖ్యంగా జీలం, చినాబ్ నదుల మధ్య ఉన్న రాజ్యాలను జయించాలని అలెగ్జాండర్ ఆలోచన. అలెగ్జాండర్ యుద్ధం ప్రకటిస్తాడు. పురుషోత్తముడి శత్రు రాజు అంబి, అలెగ్జాండర్‌ను భారతదేశంపై దండెత్తాలని ఆహ్వానిస్తాడు. పురుషోత్తముడు యుద్ధానికి సిద్ధమవుతాడు.అయితే అలెగ్జాండర్ భార్య రోక్సానా పురుషోత్తముడిని తన అన్నలా భావించి రాఖీ కడుతుంది. తన భర్త అయిన అలెగ్జాండర్‌ను చంపవద్దని రోక్సానా పురుషోత్తముడిని కోరుతుంది. దీంతో పురుషోత్తముడు యుద్ధం గెలిచినా అలెగ్జాండర్‌ను చంపకుండా విడిచిపెడతాడు.

### హయగ్రీవావతారం మార్చు

శ్రీ మహావిష్ణువు విజయగాథా పరంపరలలో హయగ్రీవావతారంలో జరిగిన విజయం కూడా విశేషంగా చెబుతారు. పూర్వం ఓసారి హయగ్రీవుడు అనే ఓ రాక్షసుడు దేవిని గురించి తీవ్రంగా తపస్సు చేశాడు. ఆ తపస్సుకు మెచ్చిన దేవి వరం కోరుకొమ్మన్నప్పుడు తనకు మరణం లేకుండా చూడమన్నాడు. అయితే అది ఆమె సాధ్యపడదని చెప్పినప్పుడు హయగ్రీవం (గుర్రపు తల) ఉన్నవాడి చేతిలో మాత్రమే తనకు మరణం వచ్చేలా అనుగ్రహించమన్నాడు. ఆమె ఆ రాక్షసుడిని అనుగ్రహించి అంతర్ధానమైంది. ఆ వరంతో ఆ రాక్షసుడు దేవతలను ముప్పతిప్పలు పెడుతుండేవాడు. విష్ణుమూర్తి ఆ రాక్షసుడిని యుద్ధంలో నిరంతరం ఎదిరిస్తున్నా ఫలితం లేకపోయింది. చివరకు శివుడు ఓ ఉపాయాన్ని పన్నాడు. శ్రీ మహావిష్ణువు ధనుస్సుకు బాణాన్ని సంధించి ఉంచి విపరీతమైన అలసట కలిగి అగ్రభాగాన వాలి నిద్రపోయాడు. ఆయనను నిద్రలేపటానికి దేవతలెవరికీ ధైర్యం చాలలేదు. అయితే ఆ దేవతలంతా ఓ ఆలోచనకు వచ్చి వమ్రి అనే ఓ కీటకాన్ని పంపి ధనుస్సుకున్న అల్లెతాడును కొరకమని చెప్పారు. అలా చేస్తే తాడు వదులై విల్లు కదలి విష్ణువుకు మెలకువ వస్తుందన్నది వారి ఆలోచన. అయితే ఆ పురుగు తాడును కొరకగానే దేవతలు ఊహించని విధంగా వింటికి ఉన్న బాణం విష్ణువు మెడకు తగిలి ఆ దెబ్బకు విష్ణువు తల ఎటో ఎగిరి వెళ్ళింది. దేవతలు అంతటా వెదికారు కానీ ఆ తల కనిపించలేదు. బ్రహ్మదేవుడు వెంటనే దేవిని గురించి తపస్సు చేశాడు. అప్పుడామె ప్రత్యక్షమై ఒక గుర్రపు తలను తెచ్చి విష్ణుమూర్తి శరీరానికి అతికించమని చెప్పింది. దేవతలు అలాగే చేశారు. ఆ హయగ్రీవం అతికిన విష్ణుమూర్తిలో మళ్ళీ జీవం వచ్చి లేచాడు. ఆ లేచిన రోజే శ్రావణ పూర్ణిమ. ఆ తర్వాత హయగ్రీవుడుగా మారిన విష్ణుమూర్తి రాక్షసుడిని సులభంగా జయించాడు.

# యోగా ద్వారా భారతదేశ కీర్తిని, సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పడం జరిగింది

- యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకుంటే ఎన్నో లాభాలు ఉన్నాయి

## - ఎమ్మెల్యే పాయల్ శంకర్




**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 07:**

యోగా ద్వారా భారతదేశ కీర్తిని, సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పడం జరిగిందని, యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకుంటే ఎన్నో లాభాలు ఉన్నాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు, మావల లోని రత్న గార్డెన్స్ లో గురువారం తెలంగాణ యోగసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 6 వ యోగా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు చేసిన యోగ విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. రాష్ట్ర స్థాయి పోటీలను జిల్లాలో నిర్వహించడం గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో ప్రపంచవ్యాప్తంగా యోగాను అధికారికంగా జరుపుకుంటు న్నామన్నారు. యోగాను ప్రతి ఒక్కరు సాధన చేయాలని, తద్వారా ఆరోగ్యం తో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పలు జిల్లాలనుంచి వచ్చిన యోగా టీచర్లు నాయకులు గోవర్ధన్ రెడ్డి తిరుపతి లాలమున్న. సువాసిని దయాకర్ తదితరులు ఉన్నారు






# వెల్డింగ్ షాపు పేలుడు దుర్ఘటన

## - ప్రమాదంలో ఇద్దరు మృతి

**విశాఖపట్టణం,ఆగస్ట్7( వెలుతురు):**

ఫిషింగ్ హార్బర్ సమీపంలోని వెల్డింగ్ షాపు పేలుడు ఘటనలో ఇద్దరు మృతి చెందినట్లు- అధికారులు ప్రకటించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. వెల్డింగ్ షాప్ ఓనర్ గణేష్‌తో సహా శ్రీను అనే మరో వ్యక్తి మృతి చెందినట్లు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఇద్దరు చనిపోయారు.. మరో నలుగురు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ నుంచి బాధిత కుటు-ంబాలకు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. గ్యాస్ బండ పేలుడు వల్లే ప్రమాదం సంభవించినట్లు- తెలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తీవ్ర గాయాలతో నలుగురు క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారని కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ వివరించారు. వారి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని పేర్కొన్నారు. గాయాల శాతం అధికంగా ఉన్నట్టు వైద్యులు చెబుతున్నారని అన్నారు. క్షతగాత్రులను..చింతకాయల ముత్యాలు(27), ఎర్ర ఎల్లజి (45), టి.సన్యాసి (46), టి.సన్యాసి (46)లుగా గుర్తించినట్లు- కలెక్టర్ వెల్లడించారు. తాజాగా.. ఘటనపై హోం మంత్రి అనిత స్పందించారు. నగర పోలీస్ కమిషనర్, ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు హోం మంత్రి అనిత ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వివేకా హత్య కేసుపై ఎస్పీతో సునీత భేటీ

## - నిందితుల బెయిల్ పిటిషన్ రద్దుపై చర్చ



**కడప,ఆగస్ట్7 ( వెలుతురు):**

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీత దంపతులు కడప ఎస్పీ అశోక్‌కుమార్‌ను కలిశారు. వివేకా హత్య కేసు తాజా పరిణామాలను ఎస్పీకి సునీత, రాజశేఖర్‌రెడ్డి వివరించారు. సుప్రీంకోర్టులో నిందితుల బెయిల్ రద్దు పిటిషన్ దృష్ట్యా ఎస్పీతో వారు సమావేశమయ్యారు. అనంతరం సునీత మీడియాతో మాట్లాడారు. జడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా రెండు రోజులుగా పులివెందులలో జరుగుతున్న ఘటనలు చూస్తుంటే మా నాన్న వివేకా హత్య గుర్తొస్తోంది. గొడ్డలిపోటుతో వివేకా పడి ఉంటే అప్పుడు గుండెపోటు అని చెప్పారు. గతంలో తెదేపా నేతలు చంపారని నమ్మబలికారు. పోలీసులను బెదిరించి క్రైమ్ సీన్‌ను తుడిచేశారు. హత్య తర్వాత ఓ లేఖ తెచ్చి మా నాన్నను ఆదినారాయణరెడ్డి, సతీశ్‌రెడ్డి, బీటెక్ రవి చంపినట్లు- సంతకం చేయమంటే నేను చేయలేదు. అవినాష్‌రెడ్డి అనుచరులు పోలీసులను బెదిరించారు. ఇప్పుడు జడ్పీటీసీ ఉప ఎన్నికల్లోనూ అదే జరుగుతోంది. మా బంధువు సురేశ్‌పై అవినాష్ అనుచరులు దాడి చేయించారనే అనుమానముంది. ఆరేళ్లుగా వివేకా హత్య కేసుపై పోరాడుతూనే ఉన్నా. ఇప్పటి వరకు దోషులకు శిక్ష పడలేదు. వివేకాను నేను, నా భర్త చంపించినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాలని సునీత అన్నారు.

# రాహుల్ పరిపక్వత లేని నేత

## - ఇసిపై నిరాధార ఆరోపణలపై మాధవ్ మండిపాటు

**ఒంగోలు,ఆగస్ట్7( వెలుతురు):**

కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు పూర్తి నిరాధారమని భాజపా ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విమర్శించారు. రాహుల్ ఆరోపణలు పరిపక్వత లేని విధంగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఒంగోలులో మీడియాతో మాధవ్ మాట్లాడారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కర్ణాటక ఎన్నికల సంఘం స్పందించి ఆధారాలు సమర్పించాలని కోరింది. లేదంటే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కోరినా ఆయన స్పందించలేదు. ఇదే ఆయనలో పరిపక్వత లేదని చెప్పేందుకు ఉదాహరణ. రాహుల్‌కు ప్రజలు ప్రతిపక్ష హోదా కల్పిస్తే న్యాయం చేయలేకపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల సమస్యలపై దృష్టి సారిస్తాం. పొగాకు నుంచి ఆక్వా వరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని పీవీఎన్ మాధవ్ అన్నారు.

# నేడే వరలక్ష్మీ వ్రతం



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 07**

వరాలను ఇస్తాననీ చెప్పింది. కలలోనే చారుమతి వరలక్ష్మీదేవికి ప్రదక్షిణ నమస్కారాలను చేసి అర్చించుకుంది. ఆ తర్వాత మెళకువ రాగానే జరిగిన విషయమంతా తన ఇంటి వారికి చెప్పింది. అంతా ఎంతో ఆనందంగా శ్రావణమాసపు పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం కోసం ఎదురు చూడసాగారు. ఆ రాగానే చారుమతి ఇరుగుపొరుగు ముత్తైదువులందరినీ కలుపుకొని తన ఇంటిలో శాస్త్రవిధిగా, స్వప్నంలో లక్ష్మీదేవి చెప్పిన తీరులో వరలక్ష్మీ అమ్మవారిని ఏర్పాటు చేసి పూజలను నిర్వహించింది. అనంతరం చారుమతి, అక్కడ ఉన్న ముత్తైదువులంతా వరలక్ష్మీ దేవికి ప్రదక్షిణలు చేయటం ప్రారంభించారు. ఒక్కొక్క ప్రదక్షిణం చేస్తుంటే కొన్నికొన్ని దివ్యమైన ఆభరణాలు వారికి తెలియకుండానే వారి శరీరాలకు వచ్చి చేరాయి. అలా ఆ స్త్రీల గృహాలన్నీ ఐశ్వర్యాలతో నిండిపోయాయి. వరలక్ష్మీదేవి కటాక్షం స్త్రీలందరికీ ప్రాప్తించింది. సంప్రదాయకంగా తరతరాల నుంచి వస్తున్న ఈ వ్రతం పైకి మామూలు పురాణ కథలానే కనిపించినా ఇందులో ఒక సామాజిక చైతన్య సూత్రం ఇమిడి ఉంది. చారుమతికి వరలక్ష్మీదేవి కలలో కనిపించి తనను పూజించమని, సకల ఐశ్వర్యాలనూ ఇస్తానని చెప్పింది. చారుమతి ఆ స్వాగబునితో తానొక్కడే చెయ్యలేరు వ్రతాన్ని స్వార్థబుద్ధితో తానొక్కతే చెయ్యలేదు. తనతోపాటు తన వారు, తన చుట్టుపక్కల ఉన్న కుటుంబాల స్త్రీలంతా వరలక్ష్మీదేవి కటాక్షానికి పాత్రులు కావాలని అందరినీ కలుపుకొని వ్రతం చేసింది. స్త్రీలు ఇలా అందరినీ కలుపుకొని సామరస్య ధోరణిలో, నిస్వార్థ బుద్ధితో మెలగాలనే ఓ సామాజిక సందేశం ఈ వ్రత కథ వెనుక ఉంది.

### వైద్య రహస్యాలు :

, శ్రావణం వర్షాకాలమైన కారణం గాను రాబోయే భాద్రపదమాసం కూడా వర్షాలతోనే ఉండే కారణం .. పసుపు ని పాదాలకి రాసుకుంటే జలుబు రొంప మొదలైన వ్యాధులు రావు. మొలకెత్తిన శనగల్ని ఈ 2 నెలలు పాటు ప్రసాదము గా తినడం వల్ల శరీరానికి పోషక విలువలు గల ఆహారము అందివ్వడం వల్ల శరీర వ్యాధి నిరోధక శక్తి పరిస్టమవుతుంది .

ప్రతి స్త్రీ కూడా బొట్టు, కాటుక, గందము, మట్టెలు . పూలు, పట్టుచీర నగలు తో నిండుగా ఉండడం వల్ల సూక్ష్మ జీవులు దరికి రావు .

తాంబూలము వేసుకోవడం వల్ల జీర్ణక్రియ సులభతరమవుతుంది .

చిత్ర దీపం పేరిట (బెల్లము, వరిపిండిని ముద్దగా చేసి కుందెగా మలిచి, దాంట్లో ఆవునేతితో దీపాన్ని వెలిగించి ఆ దీపం కొండెక్కిన తర్వాత ) పెట్టిన దీపం తినడం వల్ల దానికున్న ఔషద గుణాల కారణం గా వర్షాకాలము లో దాగి యున్న ఏ వ్యాధి స్త్రీల దరికి చేరదు .

స్త్రీల తో కూడా పురుషులు ఈ ప్రసాదాదులు ఆరగించడం వల్ల మగవారికి అందుబాటులో ఉంటాయి . ఈ లాభాలు పండుగ చేసి ఇరుగు పొరుగు వారితోను బంధుమిత్రులతోను కలిమి - చెలిమి సంబంధాలు కుటుంభ వ్యవస్థను పటిస్ట పరచి మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయి కాబట్టి మానసిక రుగ్మతలకు దూరముగా ఉండవచ్చును .

### సమాజ ప్రయోజనాలు :

మన సంప్రదాయాల్లో పూజలూ.. వ్రతాల వెనుక శాస్త్రీయమైన కారణాలనేకం. అన్నీ ఆలోచించి.. ఏయే కాలాల్లో ఏమేం చేస్తే ఇల్లు.. ఊరు.. సమాజం ఆరోగ్యంగా ఉంటాయో ఆనాడు పెద్దలు ఆలోచించి ప్రవేశపెట్టినవే ఇవన్నీ. పుణ్యం మాట పక్కనబెడితే.. మనం చేసే కొన్ని పనుల వల్ల శారీరకంగా.. మానసికంగానూ.. ఎంతో దృఢంగా.. ఆరోగ్యంగా ఉండాలన్నదే వీటి ఉద్దేశం.

శాస్త్రీయమైన కారణాలనేకం. అన్నీ ఆలోచించి.. ఏయే కాలాల్లో ఏమేం చేస్తే ఇల్లు.. ఊరు.. సమాజం ఆరోగ్యంగా ఉంటాయో ఆనాడు పెద్దలు ఆలోచించి ప్రవేశపెట్టినవే ఇవన్నీ. పుణ్యం మాట పక్కనబెడితే.. మనం చేసే కొన్ని పనుల వల్ల శారీరకంగా.. మానసికంగానూ.. ఎంతో దృఢంగా.. ఆరోగ్యంగా ఉండాలన్నదే వీటి ఉద్దేశం. ఉత్తరాయణం, దక్షినాయణానికి మధ్యస్థంగా శ్రావణ మాసం వస్తుంది. ఇది వర్షాకాలం. వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. అన్ని పంటలూ పండే . వర్షాలకు గ్రామాల్లోని చెత్తాచెదారం కొట్టుకుపోయి సమీపంలోని చెరువుల్లో చేరతాయి. సారవంతమైన మట్టి పొలాలకు చేరుతుంది. బావులు, చెరువులు నీటితో నిండుతాయి. పశువులకు కావాల్సిన గ్రాసం దొరుకుతుంది. అందరికీ చేతినిండా పనులు.. తద్వారా సొమ్ములు. అందుకే సకల సంపదలను కలిగిస్తుందని శ్రావణమాసంలో రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తూ వస్తున్నారు. సర్వ సౌభాగ్యాలను కలగజేస్తుందని మహిళలు ఈ పూజను విధిగా చేస్తారు. ఇళ్లు వాకిళ్లను శుభ్రం చేసుకుని.. తోరణాలతో అలంకరించి పూజలు చేస్తారు. వరలక్ష్మీ వ్రతం సకల శుభాలను కలగజేయడమే కాకుండా శాస్త్రీయంగా ఇంటికి, వంటికి, సమాజానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని పురోహితుడు దర్భముళ్ల కామేశ్వరశర్మ తెలిపారు. అందుకే వరలక్ష్మీ పూజ ఆరోగ్య ప్రదమని వివరించారు.

ఎన్నో ఉపయోగాలు వరలక్ష్మీ వ్రతానికి తొమ్మిది రకాల పుష్పాలు, పిండివంటలు, పత్రి, పండ్లను ఉపయోగిస్తారు. వీటివల్ల ఎన్నో ఉపయోగాలు. వరలక్ష్మీ దేవిని ఆరాధించడానికి, నైవేద్యం పెట్టడానికి ఉపయోగించే సామగ్రి, వంటల్లో ఆరోగ్య రహస్యాలు ఉన్నాయి. వరలక్ష్మీ నైవేద్యానికి పూర్ణం బూరెలు, పులగం, గారెలు, పరమాన్నం, చక్కెరపొంగలి, పులిహోర, పెసరబూరెలు, గోధుమ ప్రసాదం తయారు చేస్తారు. వీటికోసం బియ్యం, పెసరపప్పు, పంచదార, జీలకర్ర, మినపప్పు, పాలు, నెయ్యి, జీడిపప్పు, కిస్మిస్, వేరుశనగపప్పు, మజ్జిగ, గోధుమనూక వంటివి వినియోగిస్తారు. దీనినే ప్రసాదంగా భుజిస్తారు. వీటిలో ప్రొటీన్లు, విటమిన్లు, ఇతర పోషకాలు ఉంటాయి. శరీరానికి ఎంతో ఉపకరిస్తాయి. ఇటువంటి 22 ఆహారం తరుచూ తీసుకుంటే అనారోగ్యం దరి చేరదని పెద్దలు చెబుతున్నారు.

పూజకు ఉపయోగించే పత్రి ఇంటి పరిసరాలకే

పూజకు ఉపయోగించే పత్రి ఇంటి పరిసరాలకే కాకుండా శరీరానికి కూడా ఉపకరిస్తాయి. ఉసిరిక, మారేడు, నేరేడు, జమ్మి, దుచ్చిన, రావి, వెలగ, మారేడు, అత్తి, జాజి వంటివి పూజకు ఉపయోగిస్తారు. వీటిని వల్ల గాస్టిక్ సంబంధ ఇబ్బందులు, మహిళలకు రుతుసంబంధ సమస్యలు, చర్మసంబంధ రోగాలు, దంత, నోరు, కంటి సమస్యలు తగ్గుతాయి. శ్వాస సంబంధ రోగాలు నయమవడానికి పత్రి ఎంతో కూడా ఉపయోగపడుతుంది. ఇక వరలక్ష్మి వ్రతం రోజే మొగలిపువ్వును వినియోగిస్తారు. పరిసరాలను చాలా ప్రభావితం చేస్తుంది. తొమ్మిది రకాల పుష్పాలతో పూజ చేస్తారు. వీటివల్ల వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఏకాగ్రతను పెంచుతుంది. మహిళల్లో ముఖవర్చస్సు పెంచుతుంది. తలలో పేలు రాకుండా పుష్పాలు ఉపకరిస్తాయి. తలపోటు, కళ్లనొప్పులు రాకుండా పువ్వులు కాపాడతాయి. అందుకే పూజలో ఉంచిన పువ్వులను మహిళలు స్వయంగా తలలో ఉంచుకుంటారు. పేరంటానికి వచ్చిన ఇరుగుపొరుగు వారికి పెడతారు.

వరలక్ష్మీ వ్రతంలో ప్రధానంగా తొమ్మిది రకాల పండ్లను నైవేద్యంగా పెడతారు. వీటినే ప్రసాదంగా తీసుకుంటారు. పండ్ల వల్ల ఎన్ని ఉపయోగాలున్నాయో వినియోగం తక్కువ. ఇలాంటి పూజల సందర్భాల్లోనైనా ఆహారంగా తీసుకుంటే శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు, విటమిన్లు లభిస్తాయని పెద్దల ఉవాచ. బలమైన కండరాలు, దృఢమైన ఎముకలు, మెరిసే కళ్లు, ముడతల్లేని చర్మం, వంకర్లు లేని దేహం, నల్లటి శిరోజాలు, తెల్లని దంతాలు, చక్కని జీర్ణశక్తి, సమృద్ధిగా రక్తం, ఎత్తుకు తగిన బరువు, అంటు వ్యాధులను దరిచేరదీయని రోగ నిరోధక వ్యవస్థ ఉండాలంటే పోషక పదార్థాలను తీసుకోవాలి. ఇవి ఉండాలంటే పండ్ల ద్వారానే సాధ్యం. ప్రొటీన్లు, విటమిన్లు, నీరు, కాల్షియం వంటివి ఒక్కో పండు ద్వారా లభిస్తుంది. సంప్రదాయం పేరుతో వీటిని ఉపయోగించాలని పెద్దలు చెబుతున్నారు.

ఇక వరి దుబ్బును కూడా తప్పనిసరిగా పూజిస్తారు. వరి వల్ల మనకు ఆహారం లభిస్తుంది. గడ్డి పశువులకు ఆహారం. ధాన్యం ఇంటికి వస్తే లక్ష్మీదేవి వచ్చినట్లేనని గ్రామీణులు భావిస్తారు. అందుకే లక్ష్మీదేవిని పూజిస్తూనే.. ప్రకృతిని కూడా మర్చిపోకూడదని వరిదుబ్బులకు పూజ చేస్తారు. మహిళలు పూజలో ఎంతోకొంత బంగారం పెడతారు. ఇది ఆర్థిక స్థోమతను బట్టి ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో కొనుగోలు చేయటం ద్వారా కొంత బంగారం సమకూర్చుకునే అవకాశం ఉంది.

# చేనేత కళాకారుల

# ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యం

చేకూరుతుంది. దీనికోసం ప్రభుత్వం ఏడాదికి రూ.190 కోట్లు- ఖర్చు అవుతుంది. నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ మొదలుపెట్టింది టీ-డీపీనే. 92,724 కుటు-ంబాలకు లబ్ధి కలుగుతోంది. సామాజిక పింఛన్లు రూ.4,000కు పెంచడం ద్వారా ఏడాదికి రూ.546 కోట్లు- కేవలం వీవర్స్ పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు. చేనేత కళాకారులను చూస్తుంటే తనకు చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భారతీయ శక్తి, సంస్కృతి, సాంప్రదాయానికి శతాబ్దాల క్రితమే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత మన నేత కార్మికులదేనని ప్రసంశించారు. 'ఆరుగజాల చీర అగ్గిపెట్టె-లో పెట్టగలిగే నైపుణ్యం మన చేనేత కళాకారుల సొంతం. అన్నదాత అన్నంపెడితే... నేతన్న మనకు నాగరికత నేర్పాడు. మంగళగిరి, ధర్మవరం, వేంకటగిరి, ఉప్పాడ, పెడన, చీరాల, పొందూరు, మదనపల్లి, నందవరం, కోడుమూరు, ఎమ్మిగనూరు ఒక్కో ప్రాంతానిది ఒక్కో ప్రత్యేకత. ఆనాడు పొందూరు ఖద్దరును గాంధీజీ మెచ్చితే... పెడన కళంకారీ ప్రపంచాన్నే ఆకట్టుకుంది. బ్రిటీష్ వారు మన నేతన్నలు నేసిన ఉత్పత్తులను ఇంగ్లండ్ తీసుకు వెళ్లి అక్కడ విక్రయించేవారు. స్వాతంత్య్ర ఉద్యమంలో ఖద్దరు వస్త్రాలు ధరించడం, నూలు వడకటం దేశభక్తికి నిదర్శనం' అని సీఎం వివరించారు. గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసిందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా తనకు మొదట గుర్తొచ్చేది చేనేత కార్మికుల సంక్షేమమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో చేనేత రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిపోయింది. ఆప్కో ద్వారా చేసే ఉత్పత్తులను కొనుగోళ్లను నిలిపేశారు. 2019కి ముందు నూలు, రంగుపై ఇచ్చే సబ్సిడీని ఎత్తేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు-గా చేనేత ఉత్పత్తులపై విధించే 5 శాతం జీఎస్టీని రీయింబర్స్ చేస్తాం. దీనికి ఏడాదికి రూ.15 కోట్లను ప్రభుత్వం భరిస్తుంది. రూ.5 కోట్లతో పొదుపు నిధి ఏర్పాటు చేస్తున్నాం. 5,386 మంది చేనేత కళాకారులకు దీనితో ప్రయోజనం చేకూరుతుంది' అని ముఖ్యమంత్రి వివరించారు. ఎన్డీయే ప్రభుత్వం చేనేత కార్మికులకు అన్ని విధాలా అండగా ఉంటుందని, రాష్ట్రంలోని మాస్టర్ వీవర్లు, కళాకారులు ఉత్పత్తుల్లో రూ.1,375 కోట్ల టర్నోవర్ సాధించారని అన్నారు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు- చేస్తామని సీఎం ప్రకటించారు. 'చేనేత పరిశ్రమను ముందుకు తీసుకెళ్లాలనే తపన ఉన్న పారిశ్రామికవేత్త సుచిత్రా ఎల్లాను సలహాదారుగా పెట్టు-కున్నాం. వన్ ప్రొడెక్ట్, వన్ డిస్ట్రిక్ట్ కింద రాష్ట్రానికి వచ్చిన 9 అవార్డుల్లో 4 చేనేత రంగానికే వచ్చాయి. ఓఎన్‌డీసీ ద్వారా ఉత్పత్తుల మార్కెట్ విస్తరిస్తున్నాం. ఇప్పటికే 2 వేల చేనేత ఉత్పత్తులు ఓఎన్‌డీసీలో నమోదయ్యాయి. చేనేతకు చేయూతను ఇచ్చేందుకు నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ కింద 5 చోట్ల కొత్త హ్యాండ్లూమ్ క్లస్టర్లను ప్రారంభిస్తున్నాం. మంగళగిరి, వెంకటగిరి, ఉప్పాడ, శ్రీకాళహస్తి, రాజాంలో రూ.74 కోట్లతో ఈ క్లస్టర్ల ఏర్పాటు- జరుగుతోంది. వీటి ద్వారా 11,374 మంది చేనేత మహిళలకు లబ్ధి కలుగుతుంది' ముఖ్యమంత్ర వివరించారు. చేనేత వర్గాల ప్రయోజనం కోసం సత్యాగ్రహం చేసిన చేనేత సూర్యుడు ప్రగడ కోటయ్య జయంతిని ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. విజయవాడ-గుంటూరు జాతీయ రహదారిపై ఎన్నారై ఆస్పత్రి సమీపంలో ఏర్పాటు- చేసిన చేనేత సర్కిల్లో ప్రగడ కోటయ్య కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. టీ-డీపీకి, చేనేత కార్మికులకు మధ్య అవినాభావ సంబంధం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదినే నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సగం ధరకే చీర, ధోవతి ప్రవేశపెట్టి నేతన్నకు ఉపాధి కల్పించారని చంద్రబాబు గుర్తు చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మంది ఆధారపడి జీవిస్తున్న రంగం చేనేత రంగం. దాదాపు 1,22,644 కుటు-ంబాలు ఈ రంగంలో ఉన్నాయి. అధికారంలో ఉంటే మేలు చేశాను... ప్రతిపక్షంలో ఉంటే మీ తరపున పోరాటాలు చేశాం. 2014-2019 మధ్య రూ.110 కోట్లతో చేనేత కళాకారుల రుణాలు మాఫీ చేశాం. 55,500 మంది కార్మికులకు రూ.2 లక్షల చొప్పున రూ.27 కోట్ల రుణాలిచ్చాం. 90,765 కుటు-ంబాలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చాం. మరమగ్గాల కొనుగోలుకు 50 శాతం రాయితీ ఇచ్చి రూ.80 కోట్లు- ఖర్చు చేశాం' అని ముఖ్యమంత్రి వివరించారు. పార్టీ ఆవిర్భావం నుంచి మంగళగిరిలో టీడీపీ ఒకసారి మాత్రమే గెలిచిందని, అందుకే ఆలోచించి పోటీ- చేసే నియోజకవర్గం ఎంపిక చేసుకోవాలని గతంలో తాను లోకేష్‌కు సూచించానని సీఎం చంద్రబాబు వఅన్నారు. అయినా లోకేష్ మంగళగిరిలోనే పోటీ-చేసి మొదటిసారి 5 వేల ఓట్ల తేడాతో ఓడిన చోటే మళ్లీ 91 వేల మెజారిటీ-తో గెలిచారని అన్నారు. 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో 873 మంది నేతన్నల కోసం అత్యాధునిక రాట్నాలు ఇచ్చారు. వీవర్ శాల ఏర్పాటు- చేసి 20 మగ్గాలు పెట్టారు. 3 వేల కుటు-ంబాలకు బట్టలు పెట్టి పట్టాలు అందించారంటే అదీ పేదల పట్ల, చేనేతల పట్ల లోకేష్ చిత్తశుద్ధికి నిదర్శనం. పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్‌గా నందం అబద్దయ్య, డైరెక్టర్‌గా కందుల నాగార్జున, టీ-టీ-డీ బోర్డ్ మెంబర్‌గా తమ్మిశెట్టి జానకిదేవి, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్‌గా జనసేన నుంచి చిల్లపల్లి శ్రీనివాస్‌ను నియమించాం' అని అన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి వెనుకబడిన వర్గాలు తోడుగా ఉన్నాయి. బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఇస్తే... గత ప్రభుత్వం దాన్ని 24 శాతానికి తగ్గించింది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడే బీసిల కోసం ఆదారణ పథకాన్ని తెచ్చాం. 2014 తరువాత ఆదరణ 2 ద్వారా రూ.964 కోట్లు- పనిముట్లు- కోసం ఖర్చు పెట్టాం. త్వరలో ఆదరణ పథకం-3 తీసుకొస్తాం. బలహీన వర్గాలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ బాసటగా నిలుస్తుంది. బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు- బడ్జెట్‌లో కేటాయించాం. దేవాలయాల్లో పనిచేసే నాయిబ్రాహ్మణుల వేతనాలు రూ.25 వేలకు పెంచాం. సెలూన్‌లకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తాం. 40 వేల నాయిబ్రాహ్మణ కుటుంబాలకు లబ్ది కలుగుతుంది. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించాం. బార్లలోనూ 10 శాతం రిజర్వేషన్లు కేటాయించాం. మత్స్యకారులసేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థికసాయం అందించాం. వడ్డెరల కోసం 10 శాతం క్వారీలు కేటాయిస్తాం. యాదవుల కోసం పాడి పరిశ్రమలో ప్రోత్సాహం అందిస్తాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో బీసీలకు 3 కిలోవాట్లకు రూ.98 వేలు సబ్సిడీ ఇస్తున్నాం. రాబోయే నాలుగేళ్లలో రూ.2 లక్షల కోట్లు- బీసీలకు ఖర్చుచేస్తాం. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు వచ్చేవరకూ పోరాడతాం' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం నాడు అడుగడుగునా బీసీలను అణగదొక్కిందని, అయినా ఆ ప్రభుత్వ బెదిరింపులకు బీసీలు ఏమాత్రం బెదరలేదని ముఖ్యమంత్రి అన్నారు. ప్రొద్దుటూరులో చేనేత వర్గానికి చెందిన నందం సుబ్బయ్యను, పల్నాడులో తోట చంద్రయ్యను కిరాతకంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ దుర్మార్గాలకు భయపడని బీసీల కోసం నా చివరి శ్వాస వరకు పనిచేస్తా. రాష్ట్ర టీ-డీపీ అధ్యక్ష పదవి, స్పీకర్ పదవి సహా పలు కీలక శాఖల మంత్రి పదవులను బీసీలకే ఇచ్చాం.' అని సీఎం అన్నారు.


# రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యం

## - గవర్నర్ నజీబ్‌ను కలిసిన వైకాపా నేతలు

## - కడప జిల్లా ఘటనలు వివరించామన్న బొత్స

**విజయవాడ,ఆగస్ట్7( వెలుతురు):**

కడప జిల్లాలో రెండు జడ్పీటీ-సీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతోన్న వేళ.. దాడులు వ్యవహారం కాకరేపుతోంది.. అయితే, రాజ్ భవన్‌లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన వైసీపీ నేతల బృందం.. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వైసీపీ నేతలపై జరుగుతున్న దాడులపై గవర్నర్ కి ఫిర్యాదు చేశారు.. గవర్నర్ ను కలిసి ఫిర్యాదు చేసినవారిలో శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు- సత్యనారాయణ, వెలంపల్లి శ్రీనివాసరావు, ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, కల్పలతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఉన్నారు.. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతల వైఫల్యాలపై గవర్నర్ దృష్టికి తెచ్చాం.. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై జరిగిన దాడి ఘటనలను వివరించాం.. రమేష్ యాదవ్ పై విచక్షణా రహితంగా దాడి చేసి మట్టుపెట్టే ప్రయత్నం చేశారు.. గతంలో ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా జరిగాయా..? అని ప్రశ్నించారు.. అయితే, దాడులకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరాం అన్నారు.. గ్రామంలో పోలీసులు ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించటం వల్లే దాడి జరిగిందన్నారు.. కర్నూలు డీఐజీ ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడిన భాష చూస్తుంటే పోలీసులు ఎలా ఉన్నారో అర్థం అవుతుందన్న ఆయన.. రాష్ట్రంలో శాంతి భద్రతలపై దృష్టి పెట్టాలి.. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపించాలని కోరాం.. గవర్నర్ అన్ని



విషయాలు విని సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా జరిగిన పలు పరిణామాలు ఇప్పటికీ ఎన్నికల కమిషన్‌కి కూడా ఫిర్యాదు చేశాం.. రాష్ట్రంలో ఎక్కడా పోలీసుల పర్యవేక్షణ లేదు అన్నారు బొత్స.. డీఐజీ మాట్లాడిన మాటలకు నిజంగా పోలీస్ సంఘం రియాక్ట్ అవ్వాలి.. అధికారం ఎప్పుడు ఒకే రకంగా ఉండాలి.. పగలు, రాత్రి ఉన్నట్లే అధికారం కూడా మారుతూ ఉంటు-ంది.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై విచక్షణా రహితంగా దాడి చేయటం సమంజసమేనా..? అని ప్రశ్నించారు. ఇలా చేస్తే వైసీపీ చేతులు ముడుచుకుని కూర్చుంటుంది అనుకుంటు-న్నారా..? వాళ్లవైపు నుంచి ఎలాంటి రియాక్షన్ రాలేదంటే కూటమి వాళ్లు చేసినట్లు- ఒప్పుకున్నట్లే కదా..? అని నిలదీశారు.. జడ్పీటీ-సీ ఎన్నికలు బాయ్ కాట్ చేసే పనైతే నామినేషన్లు ఎందుకు వేస్తాం..? ఏం జరిగిందని అందరూ చూసారు.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి పనులు తగదు.. లాస్ట్ ఎన్నికల్లో ఈవీఎంలు మేనేజ్ చేసుకుని గెలిచారు కదా..? ఇప్పుడు ఎన్నికల్లో నిజాయితీగా గెలవాలని సవాల్ చేశారు శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ..

https://epaper.velthuru.com

# వెలుతురు

cinema

# సినీ కార్మికుల సమ్మె..

## చిన్ననిర్మాతల భేటీ

టాలీవుడ్ లో గత ఐదు రోజులుగా షూటింగ్స్ లేక మూగబోయింది. వేతనాల పెంపుపు పై కార్మిక సంఘాలకు, ఫిల్మ్ ఛాంబర్ కు మధ్య మొదలైన వివాదం బంద్ కు దారి తీసింది. ఈ విషయమై గురువారం పలువురు చిన్న సినిమా నిర్మాతలతో ఫిల్మ్ ఛాంబర్ సభ్యులు సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సీ. కళ్యాణ్ మాట్లాడుతూ చిన్న సినిమాల నిర్మాతలతో సమావేశం నిర్వహించాము. చిన్న నిర్మాతలు మార్కెటింగ్ లేక థియేటర్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. చిన్న సినిమాల వల్లే కార్మికుల మనుగడ ఉంది. ఇప్పటి వరకు తీసుకున్న జీతం కంటే 25శాతం జీతాలు తక్కువ తీసుకోవాలని నిర్మాతలు డిమాండ్ చేశారు. మేము ఒక్క పైసా పెంచమని నిర్మాతలు చెప్పారు. ఎవరితో అయినా సినిమాలు తీసుకుంటామని చెబుతున్నారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఏం నిర్మాణం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటామని చెప్పారు.రూ. 4 నుండి 5 కోట్లు- చిన్న సినిమాకు ఖర్చు అవుతుంది. చిన్న సినిమా నిర్మాతలు ఇప్పటి నుంచి ఎవరితో అయినా సినిమాలు చేసుకోవచ్చు. ప్రొడ్యూసర్స్ మీద దాడి చేస్తే తాట తీస్తాం.పెద్ద హీరోలకు నిర్మాతలు తమ బాధలు చెప్పుకున్నారు. కార్మికులు గొంతెమ్మ కోరికలు విడనాడాలి. రెండు రోజుల్లో సమ్మె ముగుస్తుందని భావిస్తున్నా...నిన్ననే దిల్ రాజుతో మాట్లాడను మళ్ళీ ఎప్పుడు కబురు పంపినా మాట్లాడడానికి మేము సిద్ధం అన్నారు. నిర్మాత చదలవాడ శ్రీనివాస్ మాట్లాడుతూ చాంబర్, కౌన్సిల్ మాత్రమే ఈ సమస్య పై మాట్లాడే అధికారం ఉంది.తొందరలోనే సమ్మె ముగుస్తుందని ఆశిస్తున్నాం. ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల కంటే తెలుగు రాష్ట్రాల్లో జీతాలు ఎక్కువగా ఇస్తున్నాం. చిన్న సినిమా బ్రతికితేనే సినిమా బ్రతుకుటుంది.98 శాతం ఫెల్యూర్ ఉంది. నిర్మాత చనిపోతూ కార్మికులను బ్రతికిస్తున్నాడు. అసలు ఇస్తున్న రెమ్యునరేషన్ ను 25 శాతం తగ్గించి ఇవ్వాలని





అనుకున్నాం. కానీ స్టార్ హీరోలతో తీయని సినిమా ఏదైనా చిన్న సినిమానే. నిర్మాతలు కోమాలో ఉన్నారు. ఆక్సిజన్ తీసేసి మమ్మల్ని చంపేయవద్దు. ఈ సమస్య ఛాంబర్ లోనే పరిష్కరించుకుంటాం. ఇతరుల ప్రమేయం అవసరం లేదు. అందరం ఒకే కుటుంబ సభ్యులమని అన్నారు.

# ప్రభాస్ స్పిరిట్ కోసం ఆఫర్

**- నటించాలనుకునే యువతకు ఛాన్స్**

అగ్ర కథానాయకుడు ప్రభాస్, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'స్పిరిట్' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం దాదాపు రూ. 300 కోట్ల బడ్జెట్‌తో రాబోతుండగా.. ఈ మూవీని టీ- సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం సెప్టెంబర్ చివరిలో షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను వెల్లడించింది చిత్రబృందం. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు ఆసక్తి ఉన్న వారిని డిజిటల్ ఆడిషన్స్‌కి పిలుస్తుంది చిత్రయూనిట్. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసింది భద్రకాళీ పిక్చర్స్. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు 13 నుంచి 17 ఏండ్ల వయసున్న పురుష నటులను ఆడిషన్స్‌లో పాల్గోనవచ్చని తెలిపింది. అయితే ఆడిషన్స్‌లో పాల్గోనేవారు పాత్ర కోసం తమ జుట్టు- కత్తిరించుకోవడానికి కూడా సిద్ధంగా ఉండాలని తెలిపింది. అలాగే ఒక హెడ్ షాట్ ఫోటోతో పాటు- పర్సనల్ షాట్ ఫోటో కూడా జత చేయాలని కోరారు. ఇక ఇంట్రడక్షన్ వీడియోలో మీ పేరు ఇతర వివరాలు వెల్లడించడంతోపాటు మీ చదువుకు సంబంధించిన వివరాలు కూడా వెల్లడించాలని కోరారు.




# శ్రీలీలతో నిర్మాతలకు భరోసా

**- హీరోయిన్‌గా, డ్యాన్సర్‌గా డ్యూయల్ రోల్**

శ్రీలీల ఉంటే ఇక ఆ సినిమాలో స్పెషల్ సాంగ్స్ కోసం మరో భామను వెతకాల్సిన పని లేదు. ఎందుకంటే హీరోయిన్ రోల్‌కే కాదు ఐటమ్ నెంబర్‌కు ఫర్ ఫెక్ట్ ఛాయిస్‌గా మారిపోయింది. డ్యూయెట్ సాంగైనా, ఊర మాస్ పాటైనా మేడమ్ రచ్చ రంబోలా చేయాల్సిందే. స్పెషల్ సాంగ్ కోసం స్టార్ హీరోయిన్లకు నిర్మాతలు కోట్లు వెచ్చించి తెచ్చుకునే ఛాన్స్ లేకుండా కిసిక్ బ్యూటీ డ్యూయల్ రోల్ పోషించేస్తోంది. ధమాకాలో పల్సర్ బైక్, జింతాకా అంటూ మాసీ స్టెప్పులు మొదలెట్టిన దగ్గర నుండి డ్యాన్సింగ్ క్వీన్‌గా ముద్రపడిపోయింది శ్రీలీల. ఫీమేల్ లీడ్‌గా నటిస్తే మాస్ సాంగ్ కంపల్సరీ. ఇక ఐటమ్ నంబర్ కోసం మరో భామకు తెచ్చుకోనక్కర్లేదు. ఏ టు- జెడ్ ఫెర్మామెన్స్ ఇచ్చేస్తుంది కిస్సిక్ బ్యూటీ-. యూట్యూబ్‌ను షేక్ చేయాలంటే మిస్ లీల ఉంటే చాలనేంతలా ప్రొడ్యూసర్ల మైండ్లలో ఫిక్స్ అయ్యేలా చేసింది. సినిమాపై హైప్ రావాలా, అ-టె-న్షన్ కావాలా వైరల్ వయ్యారీతో డ్యాన్స్ చేస్తే పోలా అని భావిస్తున్నారు. గుంటూరు కారంలో కుర్చీ మడత పెట్టినా, జూనియర్‌లో వైరల్ వయ్యారీగా మారినా తాను హీరోయిన్ కాని పుష్ప2లో కూడా కిస్సిక్ బ్యూటీ-గా ర్యాంపేజ్ గ్లామర్ షోతో మాస్ మహారాణిగా మారిపోయింది. ఇటు- హీరోయిన్‌గా, ఇటు- ఐటమ్ గర్ల్ గా మూవీకి వన్ ఉమెన్ షోగా మేకోవరైంది శ్రీలీల. అంటే నిర్మాతలకు డబుల్ బోనాంజాలా మారిన మేడమ్.. నెక్ట్స్ రవితేజ మూవీ మాస్ జాతరలోనూ అటు- క్లాసీ లుక్, ఇటు- మాసీ సాంగ్స్‌లో గత్తర లేపడానికి రెడీ అయ్యింది. మరోసారి ఈ జోడీ బాక్సాఫీస్ దగ్గర ధమాకా హిట్ నమోదు చేస్తుందా ఎ÷-లాపుల్లో ఉన్న రవితేజ, శ్రీలీలకు కంబ్యాక్ మూవీగా మారుతుందో లేదో చూడాలి.






# అర్జున్ చక్రవర్తి నుంచి మేఘం వర్షించదా పాట

టాలీవుడ్ యువ నటుడు విజయ రామరాజు టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం'అర్జున్ చక్రవర్తి'. ఇప్పటికే పలు అంతర్జాతీయ చలనచిత్ర వేదికలలో 46కి పైగా అవార్డులు గెలుచుకున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ 'మేఘం వర్షించదా' అనే పాటను విడుదల చేశారు. విఘ్నేష్ బాస్కరన్ ఈ అందమైన ప్రేమ గీతాన్ని కంపోజ్ చేయగా.. విక్రాంత్ రుద్ర రాసిన సాహిత్యం మనసును హత్తుకునేలా ఉంది. కపిల్ కపిలన్, మీరా ప్రకాష్, సుజిత్ శ్రీధర్ తమ మ్యాజికల్ వాయిస్‌తో ఆకట్టు-కున్నారు. ఈ పాటలో విజయరామరాజు, సిజా రోజ్ కెమిస్ట్రీ ఆకట్టు-కునేలా ఉంది. అద్భుతమైన స్పోర్ట్స్ డ్రామాతో పాటు- హార్ట్ టచింగ్ లవ్ స్టోరీతో 'అర్జున్ చక్రవర్తి' అలరించ బోతుందని ఈ పాట తెలియజేస్తుంది. విజయ రామరాజు, సిజా రోజ్, హర్ష్ రోషన్, అజయ్, అజయ్ ఘోష్, దయానంద్ రెడ్డి, దుర్గేష్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాకి శ్రీని గుబ్బల నిర్మాతగా, ఈడే కృష్ణ చైతన్య సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రానికి విఘ్నేష్ బాస్కరన్ సంగీతం అందించగా, జగదీష్ చీకాటి సినిమాటోగ్రఫీ, ప్రదీప్ నందన్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. ఈ సినిమాకు కృష్ణకాంత్ సాహిత్యం, రవీంద్ర పుల్లె సంభాషణలు రాశారు. పూజిత తాడికొండ కాస్ట్యూమ్ డిజైనర్‌గా, విష్ణు వర్ధన్ కలర్స్ ని అందించారు. పబ్లిసిటీ- డిజైన్ స్కేల్ టిల్ట్ స్టూడియోస్, విఎఫ్ఎక్స్ మ్యాడ్‌హౌస్ విఎఫ్ఎక్స్ చేయగా, తేజస్వి సజ్జా పిఆర్ఓ గా వ్యవహరించారు, హాష్‌ట్యాగ్ మీడియా మార్కెటింగ్ బాధ్యతలు చూసుకుంది.

# మణిరత్నం మరో లవ్‌స్టోరీ

## యువహీరో ధ్రువ్ విక్రమ్‌తో మూవీ

ప్రముఖ దర్శకుడు మణిరత్నం పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది హృదయాలను తాకే అందమైన ప్రేమ కథలు. అయితే ఇటీవల ఆయన దర్శకత్వంలో వచ్చిన 'థగ్‌లైఫ్' చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమా ఫలితంగా కొంత నిరాశకు లోనైన మణిరత్నం, తన ఫేవరెట్ జోనర్ అయిన లవ్ డ్రామా వైపు మళ్లీ రీటర్న్ అవ్వడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఆయన కొత్తగా తెరకెక్కించబోయే చిత్రంలో తమిళ యువ హీరో ధ్రువ్ విక్రమ్, కన్నడ బ్యూటీ- రుక్మిణి వసంత్ హీరో హీరోయిన్లుగా నటించనున్నారు. తొలిసారి స్క్రీన్ పై కలసి నటించనున్న ఈ జంట సినిమాకు హైలైట్‌గా నిలవనుందని భావిస్తున్నారు.ప్రేమ, కుటుంబ సంబంధాలు, వ్యక్తిగత సంఘర్షణలు అన్నీ కలగలిపిన ఒక భావోద్వేగ భరితమైన కథతో మణిరత్నం ఈ సినిమాను రూపొందించనున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. నవంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంగీతం అందించనున్న ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ మరో స్పెషల్ అట్రాక్షన్ కానుంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశముంది. మణిరత్నం గత సినిమాలకన్నా పూర్తి భిన్నంగా, కొత్త ఎనర్జీతో ఈ సినిమాను తెరకెక్కించనున్నారని తెలిసింది. కథలోని పాత్రలు, వారి మధ్య ఉన్న బంధాలు ప్రేక్షకులకు కొత్తగా అనిపించేలా మణిరత్నం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని ఫిలింనగర్ వర్గాలు చెబుతున్నాయి. సుదీర్ఘ విరామం తర్వాత మణిరత్నం మళ్లీ ఓ క్లాస్ లవ్ స్టోరీతో వెండితెరపై సందడి చేయబోతుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి.




# విడాకుల ర్యూమర్స్‌ను తోసిపుచ్చిన సంగీత

సీనియర్ నటి సంగీత, ఆమె భర్త, సింగర్ క్రిష్ విడాకులు తీసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో ఇటీవల వార్తలు వస్తున్న నేపథ్యంలో తాజాగా ఈ వార్తలపై నటి సంగీత స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపింది. ఈ సందర్భంగా తన భర్త క్రిష్‌తో కలిసి దిగిన ఒక ఫొటోను సోషల్ మీడియా వేదిక పంచుకుంది. గతంలో సంగీత తన ఇన్‌స్టాగ్రామ్ బయోలో సంగీత క్రిష్ అని ఉన్న పేరును సంగీతగా మార్చడంతో వీరిద్దరూ విడిపోతున్నట్లు- పుకార్లు మొదలయ్యాయి. అయితే ఈ పుకార్లకు చెక్ పెడుతూ మేము బాగానే ఉన్నట్లు- సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. సినిమాల విషయానికి వస్తే.. ఆచార్య, మసూద, వారసుడు తదితర చిత్రాలతో ఇటీ-వల ప్రేక్షకులను అలరించింది ఈ భామ.



# నకిలీ జీఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

**- మూడు రాష్ట్రాల్లో ఈడి సోదాలు**




**న్యూఢిల్లీ,ఆగస్ట్7( వెలుతురు):**
రూ.750 కోట్ల విలువైన 'నకిలీ' జీఎస్‌టి ఇన్వాయిస్‌ల జనరేషన్ కేసులో భాగంగా జార్ఖండ్, పశ్చిమబెంగాల్,మహారాష్ట్రల్లో గురువారం ఈడి సోదాలు నిర్వహించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద మూడు రాష్ట్రాల్లో సుమారు 12కి పైగా ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. జార్ఖండ్‌లో షెల్ సంస్థలు మరియు అనధికార ఆర్థిక మార్గాల్లో రూ.750 కోట్ల నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ జనరేషన్‌కు సంబంధించిన కేసు ఇది. ఈ కేసుకు సంబంధించిన కీలక సూత్రధారి శివకుమార్ దేవరాను ఈ ఏడాది మేలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనపై చార్జిషీట్ దాఖలు చేసినట్లు- ఆ వర్గాలు తెలిపాయి. మనీలాండరింగ్‌లో అనేక మంది వ్యక్తులు మరియు సంస్థల ప్రమేయం ఉన్నట్లు- సూచించే విశ్వసనీయ ఆధారాలతో ప్రస్తుతం సోదాలు చేపడుతున్నట్లు- ఆ వర్గాలు వెల్లడించాయి.

# వైసిపి నేతలపై పోలీస్ కేసు

**కడప,ఆగస్ట్7( వెలుతురు):**
వైసీపీ నేతలు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, సతీష్ రెడ్డిలపై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. అవినాష్ రెడ్డి, సతీష్ రెడ్డిలు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి అనుమతి లేకుండా అధిక సంఖ్యలో కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారని ఎంపీడీవోకు కొంతమంది ఫిర్యాదు చేశారు. పులివెందులలో నిన్న జరిగిన ఘర్షణకు సంబంధించి తెలుగుదేశం వైసీపీ శ్రేణులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదయ్యాయి. టీ-డీపీకి చెందిన నలుగురు నేతలతో పాటు- మరికొందరిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. వైసీపీకి చెందిన ఇద్దరు నేతలతో పాటు- మరికొందరిపై పులివెందుల పోలీసులు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు.

# రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అనూహ్య ఘటన

**- కాంగ్రెస్ నేతలపై వాటర్ బాటిల్ విసిరిన కోవా లక్ష్మి**



**ఆసిఫాబాద్,ఆగస్ట్7( వెలుతురు):**
బీఆర్ఎస్ పార్టీ, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి సహనం కోల్పోయారు.. రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలపై విరుచుకుపడ్డారు.. చేతికి ఏది దొరికితే వాటిని విసిరేశారు. టేబుల్ పై ఉన్న వాటర్ బాటిళ్లను కాంగ్రెస్ నేత శ్యామ్ నాయక్ పై విసిరేస్తూ రచ్చ చేశారు. కొమరంభీం జిల్లా జన్కపూర్ లో గురువారం ఉదయం.. రేషన్ కార్డు పంపిణీ ప్రోగ్రాం నిర్వహించారు అధికారులు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కోవా లక్ష్మి ప్రవర్తనతో అక్కడ ఉన్న అందరూ షాక్ అయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. కొమరంభీం జిల్లా జన్కపూర్ లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. ఎమ్మెల్యే కోవా లక్ష్మి సహనం కోల్పోయి కాంగ్రెస్ నేతలు, ప్రజల మీద విరుచుకు పడ్డారు. కాంగ్రెస్ నాయకుడు శ్యామ్ నాయక్ పై వాటర్ బాటిల్స్ విసురుతూ రెచ్చిపోయారు కోవా లక్ష్మి. చేతికి ఏది దొరికితే అది విసురుతూ దాడి చేశారు ఎమ్మెల్యే. రేషన్ కార్డుల పంపిణి సందర్భంగా ఎమ్మెల్యేకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య వివాదం నెలకొంది.రేషన్ కార్డుల పంపిణీ గవర్నమెంట్ ప్రోగ్రాం అని.. ఇక్కడ రాజకీయాలు మాట్లాడొద్దని అన్నందుకు కాంగ్రెస్ నాయకులు, అధికారులపై విరుచుకుపడ్డారు ఎమ్మెల్యే లక్ష్మి. రాజకీయాలు మాట్లాడద్దని వారిస్తున్నా వినకుండా ఎందుకు మాట్లాడొద్దంటూ తిరిగి కాంగ్రెస్ నాయకులపై దాడికి దిగారు కోవా లక్ష్మి. ఎమ్మెల్యే తీరు పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రజలు.

# రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లలో భద్రతా చర్యలు

**- బాలకార్మికులు లేకుండా పర్యవేక్షణ**

**- అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**



**ఏలూరు,ఆగస్ట్7( వెలుతురు):**
రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లలో ఎటువంటి బాల కార్మికులు పనిచేయకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో జిల్లాలోని ఆక్వాకల్చర్ యూనిట్స్ కి సంబంధించి జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ- సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రీ ప్రాసెసింగ్,ప్రాసెసింగ్ యూనిట్ లో కార్మిక శాఖ సంక్షేమానికి సంబంధించి, మత్స్యకార సంక్షేమ శాఖ, కాలుష్య నియంత్రణ శాఖ, పరిశ్రమ శాఖ, ఎంపెడ్ శాఖలకు సంబంధించిన చట్టాల అమలు ఏ విధముగా జరుగుచున్నాయో పరిశీలించవలసిందిగా సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ లో బాల కార్మికులు లేకుండా చూడాలని అదేవిధంగా మహిళా కార్మికుల పనికి సంబంధించి సంక్షేమ నిబంధనల అమలు చట్టప్రకారం జరగాలని ఆదేశించారు. అంతర్ రాష్ట్ర వలస కార్మికుల పిల్లలు బడి బయట ఉన్నట్లు- గుర్తించినట్లయితే వారిని పాఠశాలలో నమోదు చేయించి తగిన విద్యా వసతులు కల్పించాలని డిఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఆక్వా రైతులకు చేపల మరియు రొయ్యల సాగులో నిషేధిత యాంటీ- బయోటిక్స్ వాడకం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సును ఏర్పాటు- చేయాలని మత్స్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఉప కార్మిక కమిషనర్, కమిటీ- నోడల్ అధికారి పి. శ్రీనివాస్, సంయుక్త కార్మిక కమిషనర్ ఏ.రాణి జిల్లా మత్స్యశాఖ అధికారి బి.నరసయ్య జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు , కాలుష్య నియంత్రణ అధికారి వెంకటేశ్వరరావు మరియు కర్మాగారాలు, ఎంపెడ్ శాఖలకు సంబంధించి జిల్లా అధికారులు హాజరయ్యారు.

# చేనేతలకు పెద్దపీట వేసిన చంద్రబాబు

**- హామీ మేరకు మరమగ్గాలకు ఉచిత విద్యుత్**

**- మంగళగిరి సభలో మంత్రి సవిత**

**మంగళగిరి,ఆగస్ట్7( వెలుతురు):**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేతలకు పెద్దపీట వేయటంతో 2014-2019 కాలంలో చేనేతలకు స్వర్ణయుగంగా గడించిందని మంత్రి సవిత అన్నారు. నందమూరి తారక రామారావు నుంచే చేనేతలను తెలుగు దేశం పార్టీ అక్కున చేర్చుకుందన్నారు. కానీ 2019-2024 మధ్యలో గత ప్రభుత్వం చేనేతల సంక్షేమానని పట్టించుకోకుండా రోడ్డున పడవేయటంతో చాలా సమస్యలు ఎదుర్కొన్నారని, చాలా మంది ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు, యువ నేత నారా లోకేష్, పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఎర్పడిన వెంటనే చేనేతలను అక్కున చేర్చుకున్నారన్నారు. చేనేతల కుటుంబాలు ఎంతో కష్ట జీవులని, నూలు పోగులకు వస్త్రాలుగా తయారు చేసి మనుషుల మానాన్ని కాపాడుతున్నారన్నారని వారికి అవసరమైన అన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ నిరంతరం సూచనలు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు చేనేతలకు మగ్గాలు ఉన్న వారికి 200 యూనిట్లు-, మరమగ్గాలు ఉన్నవారికి 500 యూనిట్లు- ఉచిత విద్యుత్ ను అమలు చేయటం జరుగుతుందన్నారు. దీని వలన మగ్గాలు ఉన్న వారకి సంవత్సరానికి రూ.15,000 వరకు, మరమగ్గాలు ఉన్న వారికి రూ.30,000 వరకు ప్రభుత్వం అసరా అందింస్తుందన్నారు. చేనేత వస్త్రాలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాల కోసం ప్రతి నెల ఎగ్జిబిషన్లు, కార్పోరేట్ సంస్థలతో ఎంవోయులు ఏర్పాటు- చేస్తున్నామని, నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణ కార్యక్రమాలు, చేనేత క్లస్టర్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాల ద్వారాను చేనేత కుటుంబాలు లబ్ధి పొందుతున్నా యన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం రోజు కేవలం ఒక వృత్తి ని మాత్రమే కాదు- మన సంస్కృతిని, మన సంప్రదాయాన్ని,




గౌరవించుకుంటున్నామన్నారు. నూలు పోగు ద్వారా మనిషి ఆత్మ గౌరవాన్ని పెంచి, శతాబ్దాలుగా మనిషికి నాగరికత ను నేర్పిన మన నేతన్నలను గౌరవనిచ్చుకునే గొప్ప అవకాశం ఇది అన్నారు . 1905 లో స్వతంత్ర ఉద్యమం లో భాగంగా జరిగిన స్వదేశీ ఉద్యమం జ్ఞాపకార్థంగా మనం ఇవాళ జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటు-న్నామన్నారు. చేనేత వృత్తి మన పూర్వీకుల నుండి మనకు లభించిన గొప్ప వారసత్వ సంపద అని ముఖ్యంగా గుంటూరు జిల్లాలో మొత్తం 3200 చేనేత కార్మికులు ఉన్నారని, ఇందులో 2460 మంది మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నారన్నారు. మన మంగళగిరిలో తయారయ్యే చీరలు, జరీ చీరలు, బెడ్ షీట్ లు, ధోతిలు, లుంగీ లు వంటి ఎన్నో వస్త్రాలు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని, మంగళగిరి చీరలకు జీఐ ట్యాగ్ కూడా లభించిందని, ఇది మన నేతన్నలకు దేశం ఇచ్చిన గౌరవం అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం 2023 లో ఓన్ డిస్ట్రిక్ట్ ఒన్ ప్రోడక్ట్ కింద ప్రత్యేక పురస్కారం కూడా లభించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పీ4 - జీరో ప్రావర్టీ కార్యక్రమం లో భాగంగా మంగళగిరి నియోజకవర్గం లో దాదాపు 1330 చేనేత బంగారు కుటు-ంబాలు గా దత్తత తీసుకోవటం జరిగిందన్నారు. వారికి విద్య, ఆరోగ్యం, నైపుణ్యం, ఉపాధి అవకాశాలు అందించటానికి మార్గదర్శులు ముందుకొచ్చారని, ఈ కార్యక్రమం కేవలం పేదరిక నిర్మూలనకు మాత్రమే కాకుండా ప్రతి మనిషి, ముఖ్యంగా మన నేతన్నలు ఆత్మ గౌరవం తో, ఆత్మ నిర్భరతతో జీవించేందుకు ఉపయోగపడే కార్యక్రమం అన్నారు. మన ముఖ్యమంత్రి గారి నాయకత్వం లో అందరి సహకారంతో చేనేత పరిశ్రమను ఇంకా బలోపేతం చెయ్యాలని, ప్రతి నేతన్న కుటుంబం బంగారు కుటుంబంలా అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. జాతీయ చేనేత దినోత్సవానికి మంగళగిరికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రాష్ట్ర ఉన్నత విద్య, ఐటీ- మరియు ఆర్టీజీఎస్ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత, చేనేత మరియు జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, గుంటూరు రేంజీ డీఐజీ సర్వశ్రేష్టి త్రిపాఠి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, శాసనమండలి సభ్యులు పంచుమూర్తి అనురాధ, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, చేనేత మరియు జౌళి శాఖ సలహాదారు సుచిత్ర ఎల్లా ,రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం ఛైర్మన్ నందనం అబద్ధయ్య స్వాగతం పలికారు. వీవర్ శాల వద్ద ఏర్పాటు- చేసిన చేనేత స్టాల్స్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించి, వీవర్ శాలలో చేనేత కార్మికులతో ముఖాముఖి గా సమావేశం అయ్యారు.

# ప్రజలు ఛీత్కరించినా బుద్ధి మారదా

**- తిరుపతి వైకాపా నేతల తీరుపై లోకేశ్ ఆగ్రహం**

**అమరావతి,ఆగస్ట్7( వెలుతురు):**
తిరుపతిలో వైకాపా మాజీ ఎమ్మెల్యే, తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అనుచరుల తీరుపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ప్రజలు ఛీత్కరించినా వైకాపా నేతల బుద్ధిమారడం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు డాక్టర్ సుధాకర్ దగ్గర నుంచి డ్రైవర్ సుబ్రహ్మణ్యం డెడ్‌బాడీ డోర్ డెలివరీ వరకు దళితులపై దమనకాండ జరిపిన ఆ నేతలు.. ఇప్పుడూ అదే పంథా కొనసాగిస్తున్నారంటూ విరుచుకుపడ్డారు. తిరుపతిలో వైకాపా నేతలు ఓ యువకుడిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు- తెలిపారు. ఇలాంటి దాడులకు ఏపీలో చోటు-లేదన్నారు. రప్పా రప్పా అంటే ఏపీ పోలీసులు రప్ఫాడిస్తారని హెచ్చరిస్తూ 'ఎక్స్'లో యువకుడిపై వైకాపా నేతల విచక్షణా రహితంగా దాడి చేస్తున్న వీడియోను పోస్టు చేశారు. బుధవారం రాత్రి తిరుపతిలోని శ్రీనివాసం వసతిగృహం ఎదురుగా ఉన్న దుకాణం కాంట్రాక్ట్‌ను తనకు రాసివ్వాలంటూ వైకాపా సోషల్ మీడియా ఇన్‌ఛార్జి అనిల్ రెడ్డి దౌర్జన్యానికి



దిగారు. పవన్ అనే యువకుడిని కిడ్నాప్ చేసి ఎంఆర్‌పల్లిలోని తన ఇంట్లో బంధించి తీవ్రంగా హింసించారు. యువకుడిని చితకబాదుతుండగా అనిల్ రెడ్డి స్నేహితులు తీసిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరుల ఆగడాలపై హోం మంత్రి అనిత తీవ్రస్థాయిలో స్పందించారు. రౌడీ రాజకీయం చేస్తూ ఉంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, ఎంతటి వారైనా చట్టం ముందు సమానులేనన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం

**- వేలకోట్లు ఖర్చుచేస్తున్నాం**

**- చెక్కుల పంపిణీలో మంత్రి పార్థసారథి**

**నూజివీడు,ఆగస్ట్7( వెలుతురు):**
పేదల మెరుగైన వైద్యం కోసరం ప్రభుత్వం వేలకోట్లు కేటాయించిందని, అపత్కాలంలో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో పట్టణానికి చెందిన ఏడు కుటుంబాలకు గాను, రూ,6,08,832లక్షలు,నూజివీడు మండలంలో 9 మందికి గాను, రూ,3,87,505.లక్షల, ఆగిరిపల్లి మండలంలో 12 మంది బాధిత కుటు-ంబాలకు, రూ,8,00147.లక్షల, ముసునూరు మండలంలో 11 మంది బాధిత కుటుంబాలకు రూ,7,19,545.లక్షల. చాట్రాయి మండలంలో 4 కుటు-ంబాలకు, రూ,3,50,061.లక్షల, ఇతర ప్రాంత వాసుల 3 కుటు-ంబాలకు, రూ,1,58,134.లక్షల విలువైన చెక్కులను,బాధిత కుటు-ంబాలకు అందజేసిన మంత్రివర్యులు. పలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఇటీ-వల వైద్యం చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆర్జి పెట్టు-కున్న 49మంది కుటుంబాలకు సుమారు, రూ:31లక్షల చెక్కులను బాధిత కుటుంభాలకు అందించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు




వైద్యం చేయించుకొని బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకోగా నేడు బాధితులకు చెక్కులను అందజేశారు. గతంలో వైద్యం చేయించుకున్న వారు కూడా వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చెసుకోవలన్నారు. రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు,ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# నగరంలో మరోమారు భారీగా గంజాయి పట్టివేత



**హైదరాబాద్,ఆగస్ట్7( వెలుతురు):**
నగరంలో మరోమారు భారీగా గంజాయి పట్టుబడింది. ఇటీవల దాడులుచేయడంతో పాటు కూపీ లాగడంతో పాటు పలుచోట్ల నిఘా పెట్టారు. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు.. నగరంలోని చైతన్యపురిలో ఓ వ్యక్తి వద్ద గంజాయి లభించడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. వాటిని విక్రయిస్తున్న వ్యక్తులు చిక్కారు. వారి నుంచి 11.5కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చైతన్యపురిలో భూక్య శ్రీకాంత్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి అతడి నుంచి 340 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అది ఎక్కడ నుంచి వచ్చిందని అతడిని ప్రశ్నించినప్పుడు అబ్బాస్ అనే వ్యక్తి వద్ద నుంచి తీసుకొచ్చానని నిందితుడు చెప్పాడు. అతడు ఇచ్చిన సమాచారంతో అతడి ఇంటికి వెళ్తే 850 గ్రాముల గంజాయి లభించింది. పోలీసులు అతడిని కూడా అరెస్టు చేసి విచారించారు. రెండో నిందితుడిని ఆరా తీయగా.. నడిమింటి మమత అనే మహిళ ఇంట్లో 10.693 కిలోల గంజాయి పట్టు-బడింది. వీటి విలువ రూ.6లక్షలు ఉంటు-ందని పోలీసులు తెలిపారు. ఈ రెండు కేసుల్లో నలుగురిపై కేసు నమోదు చేశామని, ముగ్గురిని అరెస్టు చేయగా.. ఒకరు పరారీలో ఉన్నారని చెప్పారు.

# ఇన్‌స్టాలో భార్య ఫోటోలతో వేధింపులు

**- ఫిర్యాదుతో పోలీసుల దర్యాప్తు**

**హైదరాబాద్,ఆగస్ట్7( వెలుతురు):**
సికింద్రాబాద్ రాంగోపాల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ విషయం వెలుగు చూసింది. ఓ వ్యక్తి తన సొంత భార్య ఫోటోలను ఇన్‌స్టాలో పెట్టి వేధింపులకు దిగాడు. పెళ్లయిన మూడు నెలలకే భార్యపై అనుమానం పెంచుకున్న భర్త ఆమె ఫొటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టి వేధింపులకు పాల్పడ్డాడు. రాంగోపాల్‌పేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భీమ్ రాజ్, ఓ యువతి మూడు నెలల క్రితం ఆర్య సమాజ్‌లో వివాహం చేసుకున్నారు. మద్యానికి బానిసైన భీమ్‌రాజ్ కొన్ని రోజులుగా భార్యను వేధిస్తున్నాడు. ఆమెకు సంబంధించిన అసభ్యకరమైన ఫొటోలతో పాటు- దుర్భాషలాడుతూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టులు పెట్టాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన యువతి పుట్టింటికి వచ్చి ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు భర్త భీమ్‌రాజ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# ఆర్టీసీలో ఉద్యోగాల పేరుతో ఎర

**- బ్రోకర్లతో జాగ్రత్త అంటూ సజ్జన్నార్ హెచ్చరిక**

**హైదరాబాద్,ఆగస్ట్7( వెలుతురు):**
టీజీఎస్‌ఆర్టీసీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఉద్యోగార్థుల్ని కొందరు మోసం చేస్తున్నట్లుగా యాజమాన్యం దృష్టికి వచ్చిందని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఇలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఉద్యోగాలు పైరవీలతో రావని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి మేరకు తమ సంస్థలో 3038 పోస్టుల భర్తీకి సంబంధించిన కసరత్తు మొదలైనట్లు- ప్రకటించారు. ఈ పోస్టులకు ప్రభుత్వ నియామక బోర్డుల ద్వారా నోటిఫికేషన్ త్వరలోనే వెలువడ నుందన్నారు. ఈ నియామక పక్రియ మెరిట్ ఆధారంగా పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు. అడ్డదారుల్లో



ఎవరికీ కూడా ఉద్యోగాలు రావు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రలోభాలకు గురిచేసి డబ్బులు వసూలు చేసే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఉద్యోగార్థులకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఆర్టీసీలో ఉద్యోగాల పేరిట ఎవరైనా మిమ్మల్ని సంప్రదిస్తే వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సంస్థ సూచిస్తోందని పేర్కొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com